జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ మంగళవారం 3 ఫిబ్రవరి 2026 సంపుటి : 01 సంచిక : 11 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## హింసను ప్రేరేపించేందుకు
# వైఎస్సార్సీపీ కుట్ర

- వారి ట్రాప్‌లో పడొద్దు: చంద్రబాబు
- పార్టీ ముఖ్య నేతలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- అధికారం కోల్పోయామనే అసహనంతో వైఎస్సార్సీపీ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజం
- వైఎస్సార్సీపీ ట్రాప్‌లో పడకుండా జాగ్రత్త తీసుకోవాలని సీనియర్ నేతలకు సూచన
- హింసను ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు పన్నుతోంది
- అధికారం కోల్పోయామనే అసహనంతోనే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది
- అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారు




**అమరావతి**

రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు పన్నుతోందని, వారి ట్రాప్‌లో పడొద్దని సీఎం చంద్రబాబు తెలుగుదేశం పార్టీ శ్రేణులకు సూచించారు. మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో సోమవారం సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అంబటి రాంబాబు, జోగి రమేష్ బూతు మాటలపై టీడీపీ శ్రేణుల నిరసనలు ఉద్రిక్తతకు దారితీసిన నేపథ్యంలో తెలుగుదేశం సీనియర్ నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైఎస్సార్సీపీ కుట్రలు పన్నుతోందని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. అధికారం కోల్పోయామనే అసహనంతో ఆ పార్టీ నేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ, వారు చేసిన పాపాల నుంచి పక్కదారి పట్టించాలని చూస్తున్నారని సీఎం దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీ ట్రాప్‌లో మనవాళ్లు పడకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. కార్యకర్తలు - మిగతా 3లో



## తమ మాటల్ని వినలేదు.. తమను అవమానించారు

- ఢిల్లీలో మమత.. ఈసీపై తీవ్ర ఆరోపణలు
- 'సర్' పొంతన లేనిది. తప్పుల తడకగా ఉంది, అసంబద్ధమైనది
- ఈ ఎన్ఆర్సీ కారణంగా బీఎల్ఓలతో సహా 150 మందికి పైగా మరణించారు.
- పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ



## ఉపాధి హామీ చట్టంలో ఉపాధికి గ్యారంటీ

- కొత్త చట్టంలో అధికార కేంద్రీకరణకు గ్యారంటీ
- సరిగ్గా 20 ఏళ్ల క్రితం ఉపాధి హామీ పథకం అమల్లోకి
- ఆ పథకం వల్లే గ్రామీణుల వలసలు తగ్గుముఖం
- ఇప్పటివరకు 180 కోట్ల పనిదినాల కల్పన
- కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్



## జోగి తప్పులు చేస్తూ కులం కార్డు తీయడం
# హేయమైన చర్య

- మంత్రి అనగాని సత్యప్రసాద్
- అంబటి రాంబాబు, జోగి రమేశ్ ఉద్దేశపూర్వకంగా తప్పులు చేస్తూ కులం కార్డులు తీయడం హేయమైన చర్య
- బూతులు మాట్లాడే అలాంటి వారికి కులాలు వర్తించవు
- రాష్ట్రానికి మేలు చేసేలా కేంద్ర బడ్జెట్ ఉంది

**అమరావతి**

రాష్ట్రాన్ని పట్టి పీడించే వైరస్‌లా వైకాపా మారిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేశ్ ఉద్దేశపూర్వకంగా తప్పులు చేస్తూ కులం కార్డులు తీయడం హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బూతులు మాట్లాడే అలాంటి వారికి - మిగతా 3లో

## తెలుగు రాష్ట్రాలకు 'గేమ్ ఛేంజర్'గా హైస్పీడ్ రైళ్లు

- హైదరాబాద్ నుంచి 2గంటల్లోనే
- అసోం, ఈశాన్య రాష్ట్రాల్లో రూ. 72,468 కోట్లతో రైల్వే ప్రాజెక్టులు
- కొత్త రైల్వే ప్రాజెక్టులు, వంతెనల గురించి సర్వే జరుగుతోంది
- భూటాన్‌కు అనుసంధాన ప్రాజెక్టులు చేపడుతున్నాం
- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్



## వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారాన్ని
# తిప్పికొట్టాలి




- 'తప్పుడు ప్రచారాన్ని ఎందుకు తిప్పికొట్టడం లేదు'
- జనసేన నేతలపై పవన్ కల్యాణ్ ఆగ్రహం
- లడ్డు ప్రసాదంపై జనసేన నేతలు మాట్లాడటం లేదని పవన్ ఆగ్రహం
- వైఎస్సార్సీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎందుకు తిప్పికొట్టడం లేదన్న పవన్
- మహిళల విషయంలో పార్టీ శ్రేణులు జాగ్రత్తగా ఉండాలని సూచన

**అమరావతి**

జనసేన కార్యవర్గ సమావేశంలో పార్టీ నేతలపై అధినేత పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఇంత జరుగుతున్నా చాలామంది మాట్లాడటంలేదని మండిపడ్డారు. వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారాన్ని ఎందుకు తిప్పి కొట్టడం లేదని నేతలను ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ నేతల ట్రాప్‌లో పడొద్దని నేతలను పవన్ హెచ్చరించారు. మహిళల విషయాలలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఆడపిల్లలకు తమ చేయి తగిలినా రేప్ చేశారని ప్రచారం చేస్తారన్నారు. అన్నింటికీ తానే మాట్లాడితే ఇక ఎమ్మెల్యేలు, మంత్రులు, పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు ఎందుకని - మిగతా 3లో



## తమ టీవీకే పార్టీయే
# టాప్ ఇంజిన్

- ఒకటి డబ్బా ఇంజిన్.. ఇంకోటి రిపేర్ ఇంజిన్..
- బీజేపీ, డీఎంకేలపై విజయ్ ఫైర్
- "అప్పట్లో ప్రజల కన్నీళ్లు తుడిచేందుకే నటుడు ఎంజీఆర్..
- ఏఐఏడీఎంకేను స్థాపించారు. ఇప్పుడు మళ్లీ ప్రజలు కన్నీళ్లలో ఉన్నారు
- మేం కూడా ప్రజల కన్నీళ్లు తుడుస్తాం
- అన్నీ పొత్తులో ఉండే పార్టీలే


## జనం ముంగిట
# జల సిరి

- జల జీవన్ మిషన్ గడువు పెంపుతో రాష్ట్రానికి ఊరట
- 18 నెలలుగా జేజేఎం కార్యక్రమాన్ని గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్న కూటమి ప్రభుత్వం
- తాగునీరు అందించేలా రూ.84,500 కోట్లతో సమగ్ర నివేదిక
- తాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి మార్గం సుగమం



**అమరావతి**

జల జీవన్ మిషన్(జేజేఎం) కార్యక్రమం అమలు గడువు 2028 వరకు పొడిగించడంతో రాష్ట్రంలో వివిధ దశల్లో ఉన్న పెండింగ్ తాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి మార్గం సుగమం కానుంది. వీటికి కేంద్రం వాటా నిధులు రాబట్టే అవకాశం కూడా కలిగింది. నదులు, జలాశయాల నుంచి నీరు సేకరించి ప్రజలకు అందించేలా రూ.70 వేల కోట్ల అంచనాలతో ప్రతిపాదించిన పనులను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే కేంద్ర ఆమోదానికి పంపింది. ఈ ప్రయత్నాలు కూడా కొలిక్కి రానున్నాయి. వైఎస్సార్సీపీ ప్రభుత్వం జల జీవన్ మిషన్‌కు రాష్ట్ర వాటా నిధులు సమకూర్చకుండా ఈ కార్యక్రమాన్ని భ్రష్టుపట్టించింది. కేంద్రం అప్పట్లో రాష్ట్రంలో సుమారు రూ.27 వేల కోట్ల పనులకు అనుమతులిచ్చినా, - మిగతా 3లో



## జాతీయ భద్రతకు సంబంధించిన విషయం మాట్లాడుతుంటే అడ్డుకున్నారు

- అవి మాట్లాడితే అంతా తెలిసిపోయేదని తనను ఎందుకు మాట్లాడనివ్వట్లేదని కేంద్రాన్ని ప్రశ్నించిన రాహుల్
- భారత సరిహద్దుల్లోకి చైనా సైన్యం చొరబడిందనే మాట నేను చెప్పింది కాదు
- స్వయంగా ఆర్మీ మాజీ చీఫ్ నరవణే తన పుస్తకంలో రాశారని వెల్లడి
- ఈ పుస్తకం బయటకు వస్తే ప్రజలకు విషయం తెలుస్తుందని కేంద్రానికి భయం పట్టుకుందని వ్యాఖ్య
- దేశ భద్రతకు సంబంధించిన అంశాన్ని లోక్ సభలో లేవనెత్తేందుకు అనుమతించడం లేదని ఆరోపణ

# జనం ముంగిట జల సిరి

-మొదటిపేజీ తరువాయి

ఐదు సంవత్సరాల వ్యవధిలో గత ప్రభుత్వం కేవలం రూ.4 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేయగలిగింది. రాష్ట్ర వాటా నిధులివ్వని కారణంగా మిగిలిన పనులన్నీ అసంపూర్తిగా నిలిచిపోయాయి. రాష్ట్ర వాటా నిధులు సరిగా కేటాయించకపోగా, కేంద్ర నిధులనూ ఇతర అవసరాలకు వాడేసుకుంది. దీంతో రాష్ట్రంలో 64.78 లక్షలకు పైగా ఇళ్లకు కుళాయిల ద్వారా 2024 నాటికి తాగునీటి సౌకర్యం కల్పించాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యం నెరవేరలేదు. ఇచ్చిన కొద్దిపాటి కుళాయిల ద్వారా నీరు సరిగా సరఫరా చేయలేకపోయింది.

**ఫలితాలిచ్చిన సంప్రదింపులు**

గత 18 నెలలుగా జల జీవన్ మిషన్ కార్యక్రమాన్ని గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం యత్నిస్తోంది. ఇందుకోసం 40 వేల పాత పనులను రద్దు చేసి, కొత్త పనులు ప్రతిపాదించింది. 2024 మార్చి తరువాత పథకంలో కొత్త పనులకు, సవరించిన పనులకు కేంద్రం అనుమతులు నిలిపివేసింది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని ఒప్పించి, నిధులు మంజూరు చేయించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. బోర్ల నుంచి కాకుండా నేరుగా జలాశయాల నుంచి నీరు సేకరించి అన్ని సీజన్లలోనూ ప్రజలకు నిరంతరం తాగునీరు అందించేలా దాదాపు రూ.84,500 కోట్లతో సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)లు కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపింది. కేంద్ర జల్‌శక్తి మంత్రిని దిల్లీలో కలిసి పథకం పునర్వ్యవస్థీకరణ ప్రాధాన్యం వివరించారు. 2024-25వ సంవత్సరంతో ముగిసిన జేజేఎం(జల జీవన్ మిషన్) గడువు పెంచాలని కూడా కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈలోగా కేంద్రం మొదట అనుమతించిన సుమారు రూ.27 వేల కోట్ల ప్రాజెక్టులను పూర్తి చేయడానికి చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో జేజేఎం(జల జీవన్ మిషన్) గడువు 2028వ సంవత్సరం వరకు పొడిగిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి ఆదివారం (01-02-26) ప్రకటించడం రాష్ట్రానికి ఊరట కలిగించింది.



**పనుల పూర్తికి ప్రణాళికలు**

పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.23 వేల కోట్ల ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా కేంద్రం వాటా కింద రాష్ట్రానికి 50 శాతం వరకు నిధులు రానున్నాయి. రాష్ట్ర వాటా నిధుల కోసం జాతీయ ఆర్థిక, మౌలిక సదుపాయాల అభివృద్ధి బ్యాంకు నుంచి ప్రభుత్వం రూ.10 వేల కోట్ల వరకు రుణం తీసుకుంటోంది. దానికి మరో రూ.3 వేల కోట్లు కలిపి మొత్తం దాదాపు రూ.13 వేల కోట్లు తీసుకోవాలని ఇటీవల నిర్ణయించింది. 2028వ సంవత్సరంలోగా పెండింగ్ పనులు పూర్తి చేయించి గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి కనెక్షన్లు అందించనున్నారు.

**2028 నాటికి 95.53 లక్షల ఇళ్లకు రక్షిత నీరు**

రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకంలో ప్రతిపాదించిన పనులన్నీ పూర్తి చేస్తే 2028 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు మాత్రం శాశ్వత పరిష్కారం చూపొచ్చు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న దాదాపు 95.53 లక్షల ఇళ్లలో 70.44 లక్షల ఇళ్లకు నేరుగా కుళాయి కనెక్షన్లు ఉన్నాయి. వచ్చే రెండు సంవత్సరాల్లో మిగిలిన 20.09 లక్షల ఇళ్లకు కనెక్షన్లు ఇచ్చి మొత్తం 95.53 లక్షల కుళాయిల ద్వారా రోజూ నీరందించనున్నారు.

# క్లీన్ చిట్టా... పాప పరిహారం

తిరుమల : తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వ్యవహారం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మళ్లీ చిచ్చు రేపింది. సీబీఐ పర్యవేక్షణలోని సిట్ దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను ఇరు పక్షాలు తమకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేస్తుండటంతో, అసలు నిజం ఏంటనేది ఇప్పుడు సామాన్య భక్తులలో సరికొత్త చర్చకు దారితీస్తోంది. ముఖ్యంగా వైసీపీ చేస్తున్న క్లీన్ చిట్ ప్రచారానికి, సిట్ ఛార్జిషీట్‌లో ఉన్న కెమికల్ నెయ్యి వాస్తవాలకు మధ్య రాజకీయ ప్రచారం తెరలా మారిపోతోంది. సిట్ నివేదికలో నెయ్యిలో జంతువుల కొవ్వు లేదా చేప నూనె ఆనవాళ్లు ఉన్నట్లు నిర్ధారణ కాలేదని వైసీపీ గట్టిగా ప్రచారం చేస్తోంది. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసమే ఈ అపవాదు వేసిందని, ఇప్పుడు సిట్ నివేదికతో తాము సుద్ధపూసలమని నిరూపితమైందని ఆ పార్టీ నేతలు వాదిస్తున్నారు. ప్రజల మనోభావాలతో ఆడుకున్నందుకు కూటమి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కేవలం జంతు కొవ్వు అంశాన్ని మాత్రమే హైలైట్ చేస్తూ, ఇతర అంశాలను పక్కదారి పట్టించే వ్యూహాన్ని వైసీపీ అనుసరిస్తోంది.అయితే, సిట్ ఛార్జిషీట్ లోని లోతైన అంశాలను గమనిస్తే భయంకరమైన వాస్తవాలు బయటపడుతున్నాయి. సిట్ నివేదిక ప్రకారం.. సరఫరా అయిన నెయ్యిలో జంతు కొవ్వు లేకపోవచ్చు కానీ, అది అసలు నెయ్యే కాదు. అది కేవలం ప్రమాదకరమైన కెమికల్స్ , వెజిటబుల్ ఆయిల్స్ తో తయారైన మిశ్రమమని సిట్ తేల్చింది. అంటే, ఐదేళ్ల పాటు లక్షల లీటర్ల కెమికల్ నెయ్యి ని భక్తులకు ప్రసాదం రూపంలో పంచారనేది సిట్ ప్రధాన అభియోగం. జంతు కొవ్వు లేదని సంబరపడుతున్న వైసీపీ, ఈ కెమికల్ కల్తీ పై ఎందుకు మాట్లాడటం లేదని టీడీపీ ప్రశఅనిస్తోంది.వైసీపీ ఇంతలా ఎదురుదాడి చేస్తున్నా, కూటమి ప్రభుత్వం నుండి ఇంకా గట్టి కౌంటర్ మొదలవ్వలేదు. దీనికి ప్రధాన కారణం, సిట్ నివేదికపై కోర్టుల స్పందన కోసం ప్రభుత్వం వేచి చూస్తుండటమే కావచ్చు. సీబీఐ నేతృత్వంలోని సిట్ ఇచ్చిన ఈ ఛార్జిషీట్ కోర్టులో విచారణకు వచ్చినప్పుడు, వైసీపీ చేసిన తప్పులు నిబంధనల ఉల్లంఘన, అనర్హులైన వారికి టెండర్లు ఎలా నిరూపితమవుతాయనే దానిపై ప్రభుత్వం దృష్టి సారించింది. రాజకీయం కంటే న్యాయపరంగా వైసీపీని ఇరికించాలని కూటమి భావిస్తున్నట్లు కనిపిస్తోంది. త్వరలోనే ఈ సీబీఐ-సిట్ రిపోర్టుపై న్యాయస్థానాలు స్పందించనున్నాయి. కల్తీ నెయ్యి సరఫరా చేసిన బోలే బాబా డైరీ ,ఇతర సంస్థల వెనుక ఉన్న పెద్ద తలకాయల పాత్రపై కోర్టు ప్రశ్నలు కురిపించే అవకాశం ఉంది. జంతు కొవ్వు లేదన్న ఒక్క పాయింట్ మీద వైసీపీ గెలిచినట్లు కనిపిస్తున్నా, విషపూరితమైన కెమికల్ నెయ్యి సరఫరా జరిగిందని కోర్టు గనుక సీరియస్ అయితే, ఆ పార్టీకి అది కోలుకోలేని దెబ్బ అవుతుంది.సామాన్య భక్తుడికి కావల సింది జంతు కొవ్వు ఉందా లేక కెమికల్స్ ఉన్నాయా అన్నది కాదు.. తమ ఆరాధ్య దైవం ప్రసాదంలో కల్తీ జరిగిందా లేదా అన్నదే ముఖ్యం. సిట్ నివేదిక కల్తీ జరిగిందని స్పష్టంగా చెబుతోంది. ఒకవేళ కేవలం కెమికల్స్ మాత్రమే ఉన్నా, అది కూడా అపచారమే అన్నది భక్తుల విశ్వాసం. కాబట్టి వైసీపీ చేస్తున్న క్లీన్ చిట్ ప్రచారం కేవలం రాజకీయ రంగు పూయడమేనని, కోర్టుల తీర్పు తర్వాత అసలు దోషులు ఎవరో బహిర్గతమవుతాయని టీడీపీ నేతలు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.



**సిట్ రాడార్‌లో ముగ్గురు**

కల్తీ నెయ్యి కేసులో కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన అనంతరం ప్రభుత్వానికి సిట్ 14 పేజీల లేఖ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ లేఖలోని చివరి పేరాలో ఉన్న అంశాలు కీలకంగా మారాయి. తిరుమలలో నెయ్యి సరఫరాకు సంబంధించిన అప్పట్లో కీలక బాధ్యతల్లో ఉన్న ముగ్గురు ఉన్నతాధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిట్ స్పష్టంగా చెప్పినట్టు తెలుస్తోంది. ఇందులో అప్పటి , నేటి ఈవో అనిల్ సింఘాల్, అప్పటి అదనపు ఈవో ధర్మారెడ్డి, ఫైనాన్సియల్ అడ్వైజర్ అండ్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ బాలాజిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని చెప్పింది. ఈ సిఫార్సుల మేరకు ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌ను బదిలీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనికి సంబంధించిన ఉత్తర్వులు కొన్ని గంటల్లోనే వచ్చే అవకాశం ఉంది. సిట్ తన నివేదికలో అధికారుల తీరుపై తీవ్రమైన విమర్శలు గుప్పించిందని అంటున్నారు. శ్రీవారి ప్రసాదానికి వాడే నెయ్యి సరఫరాలో ఉండాల్సిన కఠినమైన నాణ్యతా ప్రమాణాలను బలహీన పరిచేలా ఈ అధికారులు వ్యవహరించారని సిట్ గుర్తించిందట. ముఖ్యంగా నెయ్యి సేకరణకు సంబంధించిన నిబంధనల తయారీలో కనీసం మనసు పెట్టలేదని ఆరోపించిందని సమాచారం. అత్యంత నిర్లక్ష్యంగా పని చేశారని నివేదికలో పేర్కొందని తెలుస్తోంది. ఈ పద్దతుల వల్ల నెయ్యి నాణ్యతలో పెద్ద ఎత్తున రాజీ జరిగిందనే ఆరోపణ చేరిందంటున్నారు. ఒకప్పుడు తిరుమల నెయ్యి టెండర్లు అంటే అత్యంత కఠినమైన నిబంధనలకు మారుపేరుగా ఉండేదని, కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిబంధనల స్వరూపం మారిపోయిందని నివేదికలో వెల్లడించినట్టు సమాచారం. యథేచ్ఛగా నిబంధనలు సడలించడంతో కల్తీకి ఆస్కారం ఏర్పడిందని అంటున్నారు. టెండర్లలో పాల్గొనే డెయిరీలు స్వయంగా పాలు సేకరించాల్సిన అవసరం లేదని రూల్ తీసుకొచ్చారు. వెన్న సేకరణ, నెయ్యి ఉత్పత్తి సామర్థ్యంతో సంబంధం లేకుండా టెండర్లు అనుతిచ్చారు. కనీసం మూడేళ్ల పాటు కార్యకలాపాలు నిర్వహించాలనే రూల్ పక్కన పెట్టారు. టెండర్ దక్కించుకోవడానికి ఉండాల్సిన కనీస టర్నోవర్ మొత్తాన్ని 250 కోట్ల నుంచి 150 కోట్లకు తగ్గించేశారు. ఇలాంటి సడలింపుల ద్వారానే నెయ్యి కల్తీకి ఆస్కారం ఏర్పడిందని సిట్ వెల్లడించినట్టు వార్తలు వస్తున్నాయి. ఓవైపు దీనిపై రాజకీయ దుమారం రేగుతున్న టైంలోనే సిట్ సిఫార్సుల మేరకు చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. సిట్ నివేదిక అందుకున్న సుప్రీంకోర్టు ఇంకా ఎలాంటి ఆదేశాలు ఇస్తుందో అన్న సస్పెన్స్ కూడా కొనసాగుతోంది.

# టీటీడీ ఈవో అనిల్ సింఘాల్ బదిలీ, నెక్స్ట్ ఏంటీ?

**తిరుమల :** తిరుమల లడ్డూ కల్తీ అంశలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఏపీ ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారి అనిల్ కుమార్ సింఘాల్‌ను బదిలీ చేసింది. ఆయన స్థానంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి కార్యాలయం ముఖ్య కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ముద్దాడ రవిచంద్రకు టీటీడీ ఈవోగా అదనపు బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీ అయిన అనిల్ కుమార్ సింఘాల్‌ను సాధారణ పరిపాలన శాఖలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఉత్తర్వులలో ఆదేశించారు.అనిల్ కుమార్ సింఘాల్ 1993 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అధికారి. గతంలోనూ ఆయన టీటీడీ ఈవోగా సుదీర్ఘ కాలం పనిచేశారు. 2017 మే 6 నుండి 2020 అక్టోబర్ 4 వరకు మొదటి విడతలో టీడీపీ, వైసీపీ హయాంలో టీటీడీ ఈవోగా బాధ్యతలు నిర్వహించారు. కేంద్ర సర్వీసులో ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఆయనను రెండోసారి టీటీడీ ఈవోగా నియమించడంతో గత ఏడాది సెప్టెంబర్‌లో అనిల్ సింఘాల్ మళ్లీ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో టీటీడీ పాలనలో కొత్త మార్పులు చోటుచేసుకోనున్నాయి. గతంలో ఆయన టీటీడీ ఈవోగా చేయడం, ఆ సమయంలో లడ్డూ కల్తీ ఆరోపణలతో అనిల్ సింఘాల్‌ను బదిలీ చేసి జీఏడీలో రిపోర్ట్ చేయాలని సూచించారు.తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యి కల్తీపై ప్రత్యేక విచారణ బృందం ఇటీవల తన తుది నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించింది. ఈ నివేదికతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి నిప్పు రాజుకుంది.సిట్ తన ఛార్జ్ షీట్‌లో తిరుమలకు నెయ్యి సరఫరాలో భారీ అవకతవకలు జరిగినట్లు పేర్కొంది. సుమారు 68 లక్షల కిలోల కల్తీ నెయ్యిని సరఫరా చేయడం ద్వారా రూ. 250 కోట్ల కుంభకోణం జరిగిందని వెల్లడించింది. ఉత్తరాఖండ్‌కు చెందిన భోలే బాబా డెయిరీతో పాటు ఇతర కంపెనీలు నకిలీ సీల్స్, తప్పుడు ల్యాబ్ రిపోర్టులతో టీటీడీని మోసం చేసినట్లు గుర్తించింది. అయితే, తాజా నివేదికలో జంతువుల కొవ్వు ఆనవాళ్లు లేవని పేర్కొంది. కానీ పామాయిల్, కెమికల్ ఎస్టర్స్ వంటి ఇతర పదార్థాలతో నెయ్యిని కల్తీ చేసినట్లు పేర్కొన్నట్లు వార్తలు రావడంతో చర్చ మొదలైంది.గత వైసీపీ ప్రభుత్వం కావాలనే నిబంధనలు సడలించి, తమకు అనుకూలమైన డెయిరీలకు కాంట్రాక్టులు ఇచ్చిందని టీడీపీ విమర్శిస్తోంది. నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందన్న ఎన్డీడీబీ నివేదికను గుర్తు చేస్తూ, సిట్ నివేదిక కల్తీని ధృవీకరించిందని, ఇది ముమ్మాటికీ భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు. సిట్ నివేదికలో జంతు కొవ్వు లేదని తేలడంతో వైసీపీ ఎదురుదాడి ప్రారంభించింది. సీఎం చంద్రబాబు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే దేవుడిని వాడుకున్నారని, అబద్ధపు ప్రచారంతో భక్తులను అయోమయానికి గురిచేశారని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మండిపడ్డారు. క్లీన్ చిట్ లభించిందని వైసీపీ నేతలు వాదిస్తుంటే, కల్తీ జరిగిందని సిట్ స్పష్టంగా చెప్పిందని టీడీపీ సహా కూటమి నేతలు కౌంటర్ ఇస్తున్నారు. ఈ పరస్పర ఆరోపణల నేపథ్యంలో, అసలు దోషులు ఎవరో తేల్చి కఠిన శిక్ష వేయాలని భక్తులు కోరుకుంటున్నారు.

## హింసను ప్రేరేపించేందుకు వైఎస్సార్సీపీ కుట్ర

-మొదటిపేజీ తరువాయి

సంయమనం పాటించేలా సీనియర్ మంత్రులు, నేతలు బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ ట్రాప్‌లో పడొద్దన్న సీఎం: రాష్ట్రానికి ఎక్కువగా పెట్టుబడులను సాధించి అభివృద్ధి చేయాలన్నదే మన ప్రధాన అజెండా అని సీఎం చంద్రబాబు మంత్రులకు తేల్చి చెప్పారు. దీనిని చెడగొట్టేందుకు వైఎస్సార్సీపీ శతవిధాలా యత్నిస్తోందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. తప్పు చేసిన ప్రతీ ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతామని సీఎం హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వైఎస్సార్సీపీ ట్రాప్‌లో పడొద్దని హితవు పలికారు. పార్టీ సిద్ధాంతాలు ప్రజల మేలు కోసమే అనేది క్యాడర్ కు స్పష్టం చేయాలని నేతలను ఆదేశించారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులతో పుట్టిన వైఎస్సార్సీపీ ట్రాప్‌లో పడితే వారికీ మనకూ తేడా ఉండదని సీఎం చంద్రబాబు వివరించారు. పార్టీ సీనియర్ నేతలు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్ తదితరులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మన పార్టీ సిద్ధాంతాలు ప్రజల మేలు కోసమే అనేది క్యాడర్‌కు స్పష్టం చేయాలని ఆదేశించారు

**చేసిన పాపాలు కప్పిపుచ్చుకునేందుకే**

తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైఎస్సార్సీపీ అడ్డంగా దొరికిపోయిందని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఆ పార్టీని ఛీదరించుకుంటున్నారని తెలియజేశారు. చేసిన పాపాలను దారి మళ్లించాలనేది వైఎస్సార్సీపీ కుట్ర అని, పెట్టుబడులు సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే మన ప్రధాన అజెండా అని గుర్తు చేశారు. కానీ అది వైఎస్సార్సీపీ నేతలకు నచ్చడం లేదని, అందుకే అడ్డుకునేందుకు నానావిధాలా కుట్రలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**అదే వైఎస్సార్సీపీ లక్ష్యం**

రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకే వైఎస్సార్సీపీ నేతలంతా బూతు పురాణం ఎత్తుకున్నారని కార్యకర్తల టెలీకాన్ఫరెన్స్‌లో నేతలు పల్లా శ్రీనివాసరావు, అచ్చెన్నాయుడులు స్పష్టం చేశారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైఎస్సార్సీపీ అడ్డంగా బుక్ అయిందని ఆక్షేపించారు. రాష్ట్ర ప్రజలంతా వైఎస్సార్సీపీని ఛీదరించుకుంటున్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. లడ్డూ కల్తీ వ్యవహారాన్ని డైవర్ట్ చేయడానికే వైఎస్సార్సీపీ నేతలు బూతులు మాట్లాడుతున్నారన్న నేతలు, వైఎస్సార్సీపీ ట్రాప్‌లో తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు పడకూడదని సూచించారు. గత 20 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని వివరించారు. అన్ని వర్గాల వారు కూటమి పాలనపై సంతోషంగా ఉన్నారని మంత్రులు తెలిపారు. పెట్టుబడుదారులు పెద్ద ఎత్తున రాష్ట్రానికి వస్తున్నారని వెల్లడించారు. వైఎస్సార్సీపీ నేతలు ఇక చేసేదేమీ లేక బూతులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కార్యకర్తలను కావాలనే రెచ్చగొట్టి లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టించాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అలజడులు చూసి ఏపీకి ఎవరూ రాకుండా చేయాలన్నది వైఎస్సార్సీపీ నేతల కుట్రని నేతలు దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీ కవ్వింపు చర్యల పట్ల అంతా అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పల్లా శ్రీనివాసరావు, అచ్చెన్నాయుడులు సూచించారు.

## వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి

-మొదటిపేజీ తరువాయి

ప్రశ్నించారు. నేతలను వారి కుటుంబ సభ్యులను ఇష్టం వచ్చినట్టు మాట్లాడతారని జాగ్రత్తగా ఉండాలని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. సిద్ధాంత, సబ్జెక్ట్ పరంగా మాట్లాడాలని సూచించారు. త్వరలో 32 మందితో క్రమశిక్షణ కమిటీ ఏర్పాటు చేస్తామన్న పవన్ జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీలో మార్పులు చేస్తామన్నారు. వ్యక్తిగత వ్యవహారాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, తమ వల్ల పార్టీకి నష్టం కలుగుతుందని పవన్ అన్నారు. శాంతి భద్రతల సమస్యలు రాకుండా చూడాలన్న అధినేత భౌతిక దాడులు జనసేన విధానం కాదన్నారు. విమర్శలకు విషయంతోనే సమాధానం చెబుదామన్న పవన్ మంగళగిరిలోని జఖ కన్వెన్షన్‌లో నిర్వహించిన కార్యవర్గ సమావేశాన్ని కొనసాగించాలని ,రాజ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌కు చెప్పి అక్కడినుంచి వెళ్లిపోయారు.

"వైఎస్సార్సీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎందుకు తిప్పికొట్టడం లేదు. మహిళల విషయంలో పార్టీ శ్రేణులు జాగ్రత్తగా ఉండాలి. మహిళలకు మీ చేయి తగిలినా రేప్ చేశారని వైసీపీ నేతలు ప్రచారం చేస్తారు. వైఎస్సార్సీపీ నేతల ట్రాప్‌లో చిక్కుకోవద్దు. అన్నింటికీ నేనే మాట్లాడితే ఎమ్మెల్యేలు, మంత్రులు ఉన్నది ఎందుకు? జనసేన నేతలు మాత్రం సిద్ధాంతపరంగా, సబ్జెక్ట్ పరంగా మాట్లాడాలి. త్వరలో 32 మందితో క్రమశిక్షణ కమిటీ ఏర్పాటు చేస్తాం."

వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి

శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీని ప్రజలకు వివరించి వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని జనసేన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానించినట్లు ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. చుక్క పాలు లేకుండా నెయ్యి సరఫరా చేసి భక్తుల మనోభావాలు దెబ్బతీసిన వైఎస్సార్సీపీ నేతలు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దీనిపై జనసేన నేతలు బాధ్యత తీసుకుని ఖండించాలన్నారు. జనసేన,రాజని పునర్ వ్యవస్థీకరించటం, 32 మందితో క్రమశిక్షణా కమిటి, సభ్యత్వ నమోదు కోసం ప్రత్యేక కమిటిని ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానించామన్నారు. కేంద్ర బడ్జెట్‌ను స్వాగతిస్తూ మరో తీర్మానం చేసినట్లు మనోహర్ చెప్పారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ విషయం సమావేశంలో చర్చకు వచ్చిందని త్రిసభ్య కమిటీ నివేదిక ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. వ్యక్తిగత విషయాలతో పార్టీకి చెడ్డపేరు తెచ్చేలా ఎవరూ ప్రవర్తించవద్దని పవన్ గట్టిగా ఆదేశించినట్లు మనోహర్ చెప్పారు. ఓటు రాజకీయాల కోసం ప్రజల్లో చీలిక తెచ్చేందుకు వైఎస్సార్సీపీ ప్రయత్నిస్తోందని, ఆ ఉచ్చులో పడొద్దని జనసేన నేతలకు స్పష్టం చేశారు.

## జోగి తప్పులు చేస్తూ కులం కార్డు తీయడం హేయమైన చర్య

-మొదటిపేజీ తరువాయి

కులాలు వర్తించవన్నారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనగాని మాట్లాడారు. తిరుమల లడ్డూలో కల్తీ జరగలేదంటూ సిట్ నివేదికలో ఎక్కడా పేర్కొనలేదని మంత్రి చెప్పారు. రాష్ట్రానికి మేలు చేసేలా కేంద్ర బడ్జెట్ ఉందని.. దాని నుంచి దష్టి మళ్లించేలా వైకాపా కుట్రలు ఉన్నాయని విమర్శించారు. ఏ పార్టీకి చెందిన వారైనా ఇళ్లపైకి వెళ్లి దాడులు చేయడం తగదన్నారు. అలాంటి సంస్కృతి తెదేపాది కాదని సీఎం చంద్రబాబు చెప్పారన్నారు. అభివద్ధిని అడ్డుకోవాలని ఎవరు చూసినా కూటమి ప్రభుత్వం ఊరుకోదని హెచ్చరించారు. వైకాపా నేతల భాషను ప్రజలు అసహ్యించుకుంటురన్నారని చెప్పారు.

## ఫిబ్రవరిలో గూగుల్ డేటా సెంటర్ శంకుస్థాపన

**విశాఖపట్టణం :** విశాఖలో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు శంకుస్థాపనకు ముహూర్తం ఫిక్స్ అయింది. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు రంగం సిద్ధమయింది. భీమిలి నియోజకవర్గం పరిధిలోని ఆనందపురం మండలం తర్లు వాడలో 308 ఎకరాల భూమిని సిద్ధం చేసి త్వరలో గూగుల్ సంస్థకు అప్పగించనున్నారు. దాదాపు రైతుల భూములకు పరిహారం చెల్లింపులు పూర్తయ్యాయి. సింహాచలం భూముల కేటాయింపునకు సంబంధించిన ఫైలు రాష్ట్ర ప్రభుత్వానికి చేరింది. బెంగళూరుకు చెందిన ఆర్ఎం జెడ్ కార్పొరేషన్ విశాఖలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. అయితే ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వంతో ఇదివరకే ఒప్పందం చేసుకుంది. అయితే తాజాగా ఆ సంస్థ శంకుస్థాపనకు సంబంధించి కీలక అప్డేట్ వచ్చింది. ఫిబ్రవరిలోనే గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు సంబంధించి శంకుస్థాపన ఉంటుందని విశాఖ జిల్లా కలెక్టర్ స్వయంగా ప్రకటించారు. ఈ మేరకు సంబంధిత సంస్థ సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు..ఆసియాలోని అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుంది. కొద్ది నెలల కిందట ఏపీ ప్రభుత్వంతో గూగుల్ ఒప్పందం చేసుకుంది. అప్పటినుంచి రంగంలోకి దిగింది ఏపీ ప్రభుత్వం. ముఖ్యంగా భూముల సేకరణకు సంబంధించి వేగవంతం చేసింది. ఆనందపురం మండలం తర్లువాడ పరిసరాల్లో 308 ఎకరాల భూమిని సిద్ధం చేసింది. త్వరలో ఏపీఐఐసీ ద్వారా గూగుల్ కు ఆ భూములను అప్పగించునుంది.

## పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును, నూర్జహాన్ కుఅందజేసిన మంత్రి



**లక్కిరెడ్డిపల్లి, ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి :** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు లాంటిదని రాష్ట్ర రవాణా యోజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు మంత్రి రాయచోటి టిడిపి క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లక్కిరెడ్డిపల్లి మండలం చింతకుంట పల్లి చెందిన నూర్జహాన్ కు చెక్కు అందజేయడం జరిగినది ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసా ఇస్తుందని పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వము ఎల్లప్పుడూ ప్రజల వెంట ఉంటుందని రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ముఖ్యమంత్రి మన నారా చంద్రబాబు నాయుడు సహాయ నిధి ద్వారా నేడు రాష్ట్రంలో ఎంతోమంది ప్రాణాలు నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కించుకున్నారు కుటుంబ పెద్ద అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబానికి అందుకుంటున్నారని అతి తక్కువ సమయముతోనే బాధ్యతలకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయడంతో మంత్రి సంతోషాన్ని వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో తెలుగు యువత పకీరయ్య, రిజ్వాన్, సయ్యిద్ ముక్తార్ అహ్మద్, బాలే పెదరెడ్డయ్య, పెండెం రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి అజరైన మాజి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**ప్రజా జ్యోతి కోవెలకుంట్ల జనవరి = 2 :** బనగానపల్లె నియోజకవర్గం....కొలిమిగుండ్ల మండలం నేల బెలుం గ్రామం లోని ఈశ్వర ఆలయం లో బందార్లపల్లి గ్రామానికి చెందిన రామకృష్ణ గారి కుమారుడు రవీంద్ర వివాహానికి మాజి ఎమ్మెల్యే కాటసాని రామి రెడ్డి హాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వదించారుఈకార్యక్రమంలో విరితో పాటుమహేశ్వరరెడ్డి,నాగ మల్లేశ్వరరెడ్డి,శివరామిరెడ్డి,గంగిరెడ్డి, రాజా తదితరులు పాల్గొన్నారు

## ఎటపాక మండల వైసీపీ సోషల్ మీడియా అధ్యక్షునిగా గొంగడి వెంకటరామిరెడ్డి



**ఎటపాక, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల బలోపేతంలో భాగంగా,ఎటపాక మండల సోషల్ మీడియా విభాగం అధ్యక్షులుగా గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఆయనకు అధికారిక నియామక పత్రం అందజేయడం జరిగింది. తన నియామకం పట్ల వెంకట రామిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పార్టీ పట్ల తనకున్న అంకితభావాన్ని గుర్తించి, ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా ఎమ్మెల్యే అనంత బాబు మరియు నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా రాబోయే రోజుల్లో సోషల్ మీడియా వేదికగా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్తానని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ,ఎటపాక మండలంలో వైఎస్ఆర్సిపిని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వెంకటరామిరెడ్డి వెల్లడించారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు బిసి రాజారెడ్డికి ఆహ్వానం

**ప్రజా జ్యోతి కోవెలకుంట్ల జనవరి = 2 .:** ఈనెల 14వ తేదీ నుంచి 18వ తేదీ వరకు యాగంటి క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు బిసి రాజారెడ్డి చేతుల మీదుగా గోడపత్రికను విడుదల చేయించిన ఆలయ చైర్మన్, ఈవోజిల్లాలో ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటిలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డిని ఆహ్వానించారు. ఈమేరకు ఆలయ చైర్మన్ మౌళీశ్వర్ రెడ్డి, ఈవో పాండురంగారెడ్డి లు బిసి రాజారెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి బ్రహ్మోత్సవాలు హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన గోడపత్రికలను బిసి రాజారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈనెల 14వ తేదీ నుండి 18వ తేదీ వరకు యాగంటి క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. 14వ తేదీ ధ్వజారోహణముతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని, 15వ తేదీ మహాశివరాత్రి, 16వ తేదీ నందికోల ఉత్సవం, 17వ తేదీ శ్రీ స్వామివారి రథోత్సవం, 18వ తేదీ శివదీక్ష విరమణ, పూర్ణాహుతి, నాగవల్లి, వసంతోత్సవం, తెప్పోత్సవం, ధ్వజ అవరోహణముతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని బిసి రాజారెడ్డి ఆలయ అధికారులకు సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తారని వారికి త్వరితగతిన స్వామి వార్ల దర్శనమయ్యేలా చూడాలని తెలిపారు.

# విజనరీ నేత సీఎం చంద్రబాబును రీజన్ లేని వ్యక్తులు అసభ్య పదజాలంతో దూషించడం సరికాదు

**ఫిబ్రవరి 02 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి పట్ల, భవిష్యత్తు పట్ల దూర దృష్టి గల విజనరీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను అసభ్య పదజాలంతో నోరు పారేసుకుని మాజీ మంత్రి అంబటి రాంబాబు దూషించడం సరికాదని టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న ఆయన సోమవారం తన స్వగృహంలో పాత్రికేయులతో మాట్లాడుతూ దేశంలోనే చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నేత అని రీజన్ లేని నేతలు విమర్శించడం చూస్తుంటే తిరుమలలో వైసీపీ చేసిన పాపాలపై, లోపాలపై ప్రజల్లో చర్చ జరగకుండా కల్తి నెయ్యి వివాదాన్ని పక్కదోవ పట్టించడానికి వైసిపి చేస్తున్న డ్రామాగా,కుట్రగా కనిపిస్తోందన్నారు. వైసిపి అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా వారు వ్యవహరిస్తున్న తీరు



రాజ్యాంగానికి విరుద్ధంగా కనిపిస్తుందన్నారు. అంబటి రాంబాబు సీనియర్ నాయకుడుగా లాయర్ గా పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. వైసిపి నాయకులు ఇంకా ఆటవిక రాజ్యాన్ని నమ్ముకొని అదే భ్రమల్లో విహరిస్తున్నారని, ఈ అనుచిత వ్యాఖ్యలను సభ్య సమాజం సహించబోదని దుయ్య పడ్డారు. వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పి అంబేద్కర్ సాక్షిగా ముక్కును నేలకేసి రాసి పశ్చాతాపం పొందాలన్నారు. వైసీపీ రోత మాటలతో విసుగు చెందిన ప్రజలు 2029 లో కూడా కోతలు, వాతలతో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని ఎద్దేవ చేశారు. రాజకీయాలు విలువలు పెంచే విధంగా ఉండాలని చట్టం తెలిసిన అంబటే అన్ పార్లమెంట్ లాంగ్వేజ్ వాడడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. వైసిపి అధినేత వై.యస్. జగన్ మోహన్ రెడ్డి తక్షణమే అంబటి రాంబాబును పార్టీ నుండి సస్పెండ్ చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు.

## రాజముద్ర తో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలం నడవపల్లి, కొప్పిగుంట పంచాయతీలకు సంబంధించిన రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నడవపల్లి పంచాయతీ ఆవరణలో తాసిల్దార్ రవికిరణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రైతులకు అందజేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ మాట్లాడుతూ పారదర్శకంగా రాజముద్ర మరియు క్యూఆర్ కోడ్ తో రూపొందించిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. అనంతరం మత్స్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను సరిదిద్దుతూ కేవలం రాజు ముద్ర తో మాత్రమే పాస్ పుస్తకాలు తయారు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నడవపల్లి సర్పంచ్ దొమ్మేటి పల్లవి, గెద్దనపల్లి సర్పంచ్ దంతులూరి కృష్ణంరాజు, నీటి సంఘం అధ్యక్షులు ఆకాశం శ్రీనివాస్, ఆక్వా బోర్డ్ డైరెక్టర్ విత్తనాల బుజ్జి, నడింపల్లి సుబ్బరాజు, పిఎస్ఎన్ రాజు, గ్రామ కమిటీ ప్రెసిడెంట్ గొవ్వాల సత్తిబాబు, సీతారాజువర్మ, గిడ్డి రాంమోహన్ రావు, రెవెన్యూ ఇతర కూటమి నాయకులు రెవెన్యూ అధికారులు సిబ్బంది పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయండి.

### సిఐటియు

**ప్రజా జ్వోతి కోవెలకుంట్ల జనవరి =2 :** కోవెలకుంట్ల పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ముందు సిఐటియు ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని నిరసన తెలిపి తాసిల్దార్ పవన్ కుమార్ రెడ్డి గారికి వినతి పత్రం అందచేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు సుధాకర్, ఏఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు కరీం బాషా మాట్లాడుతూ ఫిబ్రవరి 12 తేదీన దేశవ్యాప్తంగా 20 కోట్ల కార్మికులు తమ హక్కుల కోసం సమ్మె నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా ఉపాధి హామీ చట్టం పేరు మార్పు అదేవిధంగా చట్టాన్ని తొలగించి స్కీమ్ గా ఏర్పాటు చేయడం సరైంది కాదు అని వెంటనే దానికి విరమించుకుని పాత చట్టాన్ని అమలు చేయాలని, అలాగే కార్మికులకు నష్టం కలిగిస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దుచేసి పాత కార్మిక 29చట్టాలు యధావిధిగా అమలు చేయాలని వారు కోరారు. అలాగే స్కీం వర్కర్లకు, స్వచ్ఛ భారత్ కార్మికులకు ఉపాధికి సంబంధించి నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో తీవ్రమైన అన్యాయం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఈ బడ్జెట్లో కేటాయింపులు తక్కువ ఉన్నాయని వారు కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా ఖండించారు. కావున ఈనెల 12న దేశవ్యాప్తంగా



జరిగి సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు వెంకటలక్ష్మి ,సరస్వతి, రంగమ్మ, దేవి ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాములమ్మ, వెంకటరెడ్డి, దిబ్బరాజు, స్వచ్ఛభారత్ కార్మిక సంఘం కార్యదర్శి త్యాగరాజు, సిఐటియు నాయకులు కిరణ్, నరేష్ ,రాముడు, సుబ్బారెడ్డి, ఆర్టీసీ యూనియన్ నాయకుడు బాలయ్య మరియు కార్మికులు పాల్గొన్నారు.

## ఏపీ ఎమ్మార్పీఎస్ నేత టీఎం రమేష్ అత్య హమానుషం

### ఏపీ ఎమ్మార్పీఎస్ నేత టీఎం రమేష్ హత్య హమానుషమని నంద్యాల జిల్లా ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు కరీం భాష దేవరాజు సుధాకర్ కోయిల ప్రసాదు తదితరులు ఆవేదన



**ప్రజా జ్వోతి కోవెలకుట్ల జనవరి = 2 :** కోవెలకుంట్ల లోని అంబేద్కర్ విగ్రాహనికి ముందుగా పూలమాలలు వెశారు అనంతరంవారు మాట్లాడుతూ సమాజంలో దళితులను అమానుషగా చంపడం ప్రభుత్వాలకు పాలకులకు అలవాటు అయిపోయిందని ఇది ఎంతకాలం కొనసాగుతుందో అర్థం కావడం లేదని దళిత నాయకులు ఆవేదన వ్యక్తపరిచారు చనిపోయిన టిఎం రమేష్ కుటుంబానికి ఉద్యోగం ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి రెండు కోట్ల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని వారు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అధికారంలోకి వచ్చిన ప్రతి పార్టీ కూడా దళితులను హత్యలు చేసుకుంటూ పోతున్నాయని ఇది ఎంతకాలం ఈ అరాచకాలు కొనసాగుతాయో అర్థం కావడం లేదని వారు కూటమి ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడారు దళితుల హక్కులను కాలరాస్తూ దళితులను అణిచివేతకు గురి చేస్తున్నారని ప్రభుత్వాలు పాలకులు దళితుల యొక్క సంక్షేమాన్ని పట్టించుకోకుండా హత్య రాజకీయాలు చేయడం సరికాదని వారు కూటమి ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడారు ప్రభుత్వాలు పాలకులు దళితుల సంక్షేమం కోసం పనిచేయాలే కానీ అత్యలు చేయడం ఏమిటని దళితులు అందరూ కూడా ప్రజారాజ్యంలో ఉన్నారా లేదా అటవీక రాజ్యంలో ఉన్నారా అర్థం కావడం లేదని వారు అన్నారు,

## గ్రూప్--2లో విజయం సాధించిన కోవెలకుంట్ల యువకుడు నాగేంద్రబాబుకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గారి అభినందనలు..



**ప్రజా జ్యోతి కోవెలకుంట్ల జనవరి =2 :** కోవెలకుంట్ల పట్టణానికిచెందిన నాగేంద్ర బాబు గ్రూప్--2 పరీక్షల్లో ప్రతిభ కనబరిచి అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ూూూ)గా ఎంపికైన కోవెలకుంట్లకు చెందిన నాగేంద్రబాబును రాష్ట్ర రోడ్లు ఌ భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గారు అభినందించారు. నేడు బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో నాగేంద్రబాబు తన కుటుంబ సభ్యులతో కలిసి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ, కష్టపడి చదివితే యువత తమ లక్ష్యాలను ఖచ్చితంగా సాధించగలరని తెలిపారు. ఇటీవల విడుదలైన గ్రూప్--2 ఫలితాల్లో నాగేంద్రబాబు తన ప్రతిభతో ూూూ పోస్టుకు ఎంపిక కావడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో కోవెలకుంట్ల మండలంలోని విద్యార్థులు, యువత మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. సాధారణ గ్రామీణ నేపథ్యం నుంచే వచ్చిన నాగేంద్రబాబు కృషి, పట్టుదల ప్రశంసనీయమని, కుమారుడికి అండగా నిలిచిన తల్లి తండ్రూలను కుటుంబ సభ్యులను కూడా మంత్రి గారు అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా కష్టపడి పనిచేసి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి గారు ఆకాంక్షించారు...

# ప్రతిపక్షంలోనే కాదు ప్రజల్లో ఉండేందుకు కూడా వైసీపీ నాయకులు

కులాల మధ్య చిచ్చు పెట్టడమే వైసీపీ నాయకుల పనిగా పెట్టుకున్నారు.ఎమ్మెల్యే అమిలినేని.

కల్తీ నెయ్యి విషయాన్ని కప్పిపుచ్చుకునేందుకే రోజురోజుకు ఒక నాయకుడు నీచమైన మాటలు మాట్లాడుతున్నారు.

అనవసరపు మాటలు కాదు అభివృద్ధి భాటలో కలసి నడుద్దాం.

తాగు,సాగు నీటికి ఇబ్బంది లేకుండా చూస్తాం.

కళ్యాణదుర్గంలో చేస్తున్న అభివృద్ధి చూసి స్వచ్ఛందంగా పార్టీలోకి చేరుతున్నారు.

గత ఐదేళ్లు బయటకు రాని మహిళలు నేడు పట్టాభిరామ స్వామి ఉత్సవాల్లో స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

వ్యవసాయానికి ఏమి కావాలన్నా మన ప్రాంతానికి మంజూరు చేస్తామని మంత్రి అచ్చం నాయుడు చెప్పారు.



**కళ్యాణదుర్గం : ఫిబ్రవరి 2,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** నేడు కళ్యాణదుర్గం టీడీపీ పార్టీ కార్యాలయం ప్రజావేదిక నందు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రాష్ట్రంలో వైసీపీ నాయకులు కేవలం కులాల మధ్య చిచ్చు పెట్టి ప్రభుత్వం మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని,వైసీపీ హాయాంలో తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో భక్తులకు ప్రసాదంగా ఇచ్చే లడ్డు తయారీలో ఉపయోగినే ఆవునెయ్యి స్థానంలో కల్తీ చేశారని సీబీఐ,సిట్ చెప్పిన తరువాత దాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి,ఎన్నో దేశాల చేత ఒక గొప్ప నాయకుడిగా గుర్తింపు ఉన్న చంద్రబాబు నాయుడు గారిని వారి కుటుంబ సభ్యులను నీచమైన భాషలో మాట్లాడిన అంబటి రాంబాబు లాంటి వ్యక్తిని వెనకేసుకు రావడమే కాకుండా మొన్నటి వరకు జైల్లో ఉండి వచ్చిన జోగి రమేష్ చేత నిన్న తిరిగి అదే భాషలో మాట్లాడించడం చూస్తే జగన్ రెడ్డి తన చుట్టు ఇలాంటి కనీస మర్యాద,విలువలు తెలియని వారిని తన కోటరీలో పెట్టుకున్నాడని తెలుస్తోందన్నారు.మరియు ప్రజల్లో కులాల మధ్య చిచ్చుపెట్టి ప్రభుత్వంపై నిందలు వెయడమే వైసీపీ నాయకులు పనిగా పెట్టుకున్నారని,అలాంటి నాయకులనే జగన్ రెడ్డి తన కోటరీలో పెట్టుకుని ఇలాంటి నీచమైన సంస్కృతికి తెరలేపారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.ఇలాంటి వైసీపీ నాయకులకు ప్రతిపక్ష హోదా కాదు కనీసం ప్రజల్లో ఉండేందుకు కూడా అర్హులు కారన్నారు.రంగయ్య లాగ ఉన్నత చదువులు చదవలేదు కానీ కావాల్సింది ఉన్నత చదువు కాదని ఉన్నతమైన గుణం ఉండాలన్నారు.ప్రజాప్రతినిధులుగా ఉన్న ఎవరైనా చివరి దాకా ప్రజలకు మంచి చేసి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని అదే మనకు వచ్చే విలువని,ఇక మన కాలువ శ్రీనివాసులు గారు అదే వాల్మీకికి చెందిన ఆయన ఈ ప్రాంతానికి ప్రాజెక్ట్ ల కోసం,అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని,కానీ ఇక్కడ రంగయ్య అందుకు విరుద్ధంగా పనిచేస్తున్నారని ఏద్దేవా చేసారు.గడచిన ఐదేళ్లు ప్రజలు,మహిళలు బయటకు వచ్చేందుకు కూడా సాహసం చేయలేదని నేడు పట్టాభి రాముడి బ్రహ్మోత్సవాలకు మహిళలు స్వచ్ఛందంగా వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు.అంటే అర్థం చేసుకోవచ్చు కూటమి ప్రభుత్వంలో మహిళలకు ఎంత భద్రత ఉందో తెలుస్తుంది.కళ్యాణదుర్గం ప్రాంతంలో రైతులు కష్టపడి బంగారు పంటలు పండిస్తున్నారని,అలాంటి వారి కోసం అవసరమైన ప్రాసెసింగ్ యూనిట్లు,కోల్డ్ స్టోరేజీలతో పాటు వ్యవసాయ అనుబంధ పరికరాలు మన ప్రాంతానికి ఏమి కావాలన్నా ఇస్తామని మంత్రి అచ్చం నాయుడు చెప్పగా ముఖ్యమంత్రి గారు కూడా వెంటనే మంజూరు చేయమని చెప్పారన్నారు.ఈ ప్రాంత ప్రజలకు,రైతులకు తాగు,సాగు నీరు అందించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని శాసన సభ్యులు ఎమ్మెల్యే సురేంద్ర బాబు తెలిపారు.

# వీబీ జీ ఆర్ఎంఎం జీని వెంటనే రద్దు చేయాలి

## సిపిఎం జిల్లా నాయకులు సీసం సురేష్

**చింతూరు ఫిబ్రవరి 2 ప్రాజాజ్యోతి :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన బీవీ జీ ఆర్ఎంజీ రద్దు చేయాలని కోరుతూ చింతూరు మండలంలో గ్రామ సచివాలయాల వద్ద ఉపాధి హామీ కార్మికులు సిపిఎం చింతూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగినది. సోమవారం నాడు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చింతూరు మండల వ్యాప్తంగా చింతూరు, కల్లేరు, చదలవాడ, ఏడుగురాళ్లపల్లి చిడుమూరు సచివాలయాల పరిధిలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా నాయకులు సీసం సురేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పోడియం లక్ష్మణ్, మల్లం సుబ్బమ్మ, మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి లేక పేదలు శ్రమ దోపిడీకి గురై కనీసం జీవనోపాధికి దూరమై ఇబ్బందులు పడుతుంటే వామ పక్షా పార్టీల పట్టుదలతో ఆనాటి యూపీఏ 1 కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకువచ్చిందని పథకం ద్వారా కూలీలు పేదలు తమ శ్రమకు తగిన ఫలితాన్ని డిమాండ్ చేసి గౌరవమైన కుటుంబ జీవితాన్ని జీవిస్తున్నారని పట్టణాలకు వలసల బోయి శ్రమ దోపిడీ మరియు అస్పృశ్యత అనేక దోపిడీలకు వ్యతిరేకంగా పేద ప్రజలకు న్యాయం చేసే





ఉపాధి హామీ చట్టాన్ని మార్చి ఈనాడు కేంద్రం చట్టాన్ని నీరుగారుస్తూ రాష్ట్రాలపై భారాలు మోపుతుందని రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో వెనుకబడిన రాష్ట్రాలకు నిధులు కేటాయించకపోతే పేదలకు పని కల్పించే పరిస్థితి ఏర్పడుతుందని దీని ద్వారా పేదలు మళ్లీ వలస బాట పట్టి శ్రమదోపిడికి గురయ్యే రోజులు మొదలవుతాయని అన్నారు ఈనాడు కేంద్రంలోని బడ్జెట్ కూడా గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం మరియు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై వివక్షత కనిపిస్తుందని వ్యవసాయశీ ఆధారపడి జీవిస్తున్న పేదలకు సబ్సిడీలు లేకుండా రాయితీలను దూరం చేస్తూ దోపిడీకి అవకాశం కల్పించిందని తక్షణమే ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరపై స్పష్టత ప్రకటించాలని అలానే ఏజెన్సీ ప్రాంతంలోని అభివృద్ధికి నిధులు కేటాయించి వెనుకబడిన ప్రాంతాలకు అభివృద్ధి దిశగా ప్రణాళికల రూపొందించాలని అన్నారు ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన వీబీ జీ ఆర్ఎంజీ పథకాన్ని రద్దుచేసి ఉపాధి హామీ పథకం గా కొనసాగించాలని రాష్ట్ర వాటాలతో సంబంధం లేకుండా కేంద్ర ప్రభుత్వమే 90% ఉపాధి హామీ గ్రాండ్స్ ద్వారా మిషనరీ లేకుండా మ్యాన్ పవర్ కు మాత్రమే నిధులు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని 125 రోజులు ఉపాధి కల్పిస్తున్నామని చెప్పడం ఉపాధి హామీ నిధులను తగ్గిస్తే ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సవలం కన్నయ్య, మడకం చిన్నయ్య పట్రా రమేష్, ముర్రం పిడగయ్య కలుముల మల్లేష్ మరియు, సోడే రాగవయ్య రెడ్డి కమలమ్మ రాములమ్మ జోగమ్మ పోడియం జానీ, కారం మనోజ్, పాండు నాగార్జున తదితరులు పాల్గొన్నారు

# వీబీజి రాం జీ పథకాన్ని రద్దు చేయాలి

**డోన్ ప్రజా జ్యోతి :** విబి జి రాంజీ పథకాన్ని రద్దుచేసి 2006లో తీసుకువచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని సిపిఎం పార్టీ పట్టణ,మండల కార్యదర్శులు నక్కీ శ్రీకాంత్, రామాం జనేయులు, నాగమద్దయ్య డిమాండ్ చేశారు.సోమవారం మండలంలోని ధర్మవరం గ్రామ పంచాయతీ సచివాలయం నందు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీపీయం పార్టీ ఆధ్వర్యంలో సచివాలయం కార్యదర్శి అబ్దుల్ రహిమాన్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవసాయ కార్మిక కార్మిక వ్యతిరేక రైతాంగ వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నది నిరంతరం ధరలు పెరుగుతుంటే అరికట్టలేక ప్రభుత్వం ఉన్న హక్కులను హరించి వేస్తున్నది ఒకపక్క ధరల పెరుగుదల మరోపక్క ఉపాధి లేకపోవడం వలస గ్రామీణ పేదలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు ఇటువంటి పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పించడానికి ఆనాడు యూపీఏ 1 ప్రభుత్వం వామపక్ష పార్టీల మద్దతు తో





మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలైంది ఉపాధి పని వల్ల గ్రామీణ ప్రాంతాలలో పనులు కల్పించడంతో పేదలకు పస్తులు తప్పాయి,గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో 90% నిధులు కేంద్రం ఇస్తుంటే ,10% రాష్ట్రాలు భరించేవి.ఈనాడు ఎమ్ఎన్ఆర్ జి ఈ ఏ పథకాన్ని రద్దుచేసి మోడీ ప్రభుత్వం విబి జి రాంజీ పథకాన్ని కేంద్రం తీసుకు వచ్చింది ఈ పథకంలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు 40% నిధులు కేటాయించకపోతే ఉపాధి పనులు ఆగిపోతాయి మోడీ ప్రభుత్వం ఏదో విధంగా గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడానికి ఆలోచిస్తున్నది అందుచేతనే ఈ పథకాన్ని రద్దుచేసి జి.రాంజీ పథకాన్ని అమలు చేస్తున్నది జి రాంజీ పథకంలో వందరోజుల పనిని 125 రోజులకు పెంచిన ఆ మేరకు నిధులు పెంచడం లేదు కేంద్రం నిధులు తగ్గాయి కేంద్రం 90% నిధులు ఇచ్చినప్పుడే 100 రోజుల పని చేపట్టకుండా సంవత్సరంలో 40 లేదా 50 రోజులు పనులు కల్పించారు నిధులు తగ్గించిన మోడీ ప్రభుత్వం 125 రోజులు పని కల్పిస్తామని చెప్పడం అంటే పేదలను మోసం చేయడమే కావున జి రాంజీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధించాలని పని దినాలు వేతనాలు పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు ఈనెల 12న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని తగిన గుణపాఠం చెప్పాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు సుభద్రమ్మ, లక్ష్మీదేవి,రాజ్ కుమార్, నాగేశ్వరరావు,పుల్లన్న,దండు శివరాం పాల్గొన్నారు.

# మున్సిపల్ కాంట్రాక్టు/డైలీ వేజెస్ కార్మికులకు రెండు నెలల వేతనాలు చెల్లించండి

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్

## విధులు బహిష్కరించి మున్సిపల్ కార్మాలయం వద్ద నిరసన

**మదనపల్లె ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి :** మదనపల్లె మున్సిపాలిటీలో పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు/డైలీ వేజెస్ కార్మికులకు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మస్తాన్, దేవా, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల కోరారు. సోమవారం పారిశుద్య కార్మికులు ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లి పట్టణ ప్రజల మలమూత్రాలు శుభ్రం చేస్తూ పట్టల ప్రజల ఆరోగ్యాల పరిరక్షణ కోసం నిరంతరం పనిచేస్తున్న పారిశుధ్య డైలీ వేజెస్ కార్మికులకు రెండు నెలల వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించకపోవడం దుర్మార్గం అన్నారు.జిల్లా కలెక్టర్, కమీషనర్ స్పందించి పారిశుధ్య కార్మికులకు రావాల్సిన రెండు నెలల వేతనాలు చెల్లించాలని కోరారు.





# చర్చి కమిటీ హాల్ ను ప్రారంభించిన కాటసాని రామిరెడ్డి



**ప్రజా జ్యోతి కోవెలకుంట్ల జనవరి =2 :** అవుకు పట్టణంలోని చర్చి సంఘ పెద్దలు సంఘంస్తులు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారిని పూలమాలలతో ఆహ్వానించి ఘనంగా శావ్వలతో పూలమాలలతోసత్కరిం చారు అవుకు పట్టణం లోని ఎస్సీ కాలనీ లో స్వర్గీయ కాటసాని నాగార్జున రెడ్డి గారి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన సి ఎస్ ఐ చర్చి కమిటీ హాల్ ను ప్రారంభించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు,అవుకు మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ఈకర్యక్రమంలోదుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కునుకుంట్ల రామన్న, వాయినంద గౌడ్, మహేష్ ,సుబ్బయ్య తదితరులు.పాల్గోన్నారు

# జాతీయ అథ్లెటిక్స్‌లో ఎటపాక ఉపాధ్యాయినుల ప్రభంజనం

## 7వ జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో పతకాల పంట

## రాజస్థాన్ అజ్మీర్ వేదికగా అద్భుత ప్రతిభ ప్రదర్శన

## గ్రామీణ ఉపాధ్యాయినుల విజయం ఎటపాకకు గర్వకారణం

















**ఎటపాక, ఫిబ్రవరి 02 ( ప్రజాజ్యోతి ):** రాజస్థాన్ రాష్ట్రం అజ్మీర్‌లో గత నెల 30 నుంచి ఈ నెల 2వ తేదీ వరకు ఘనంగా నిర్వ హించిన 7వ జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్--2026 పోటీ ల్లో ఎటపాక మండలానికి చెందిన ఉపాధ్యాయినులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాల పంట పండిం చారు. పలు విభాగాల్లో పో టీ పడి జాతీయ స్థాయిలో తమ సత్తాను చాటారు.ఈ పోటీల్లో పి. పూజిత 4ఇ400 మీటర్ల రిలే పరు గు పందెంలో వెండి పత కం, ట్రిపుల్ జంప్‌లో కాంస్య పతకం సాధిం చారు.కె. కృష్ణవేణి 400 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం, 4ఇ400 మీటర్ల రిలేలో వెండి పతకం కైవసం చేసుకున్నారు.కె. విజయ కుమారి జావెలిన్ త్రో విభాగంలో కాంస్య పతకం సాధించి మండలానికి గౌరవాన్ని తెచ్చారు.సుదూర ప్రాంతమైన రాజస్థాన్‌కు వెళ్లి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించడం ఎంతో ఆనందంగా ఉందని విజేతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఉపాధ్యాయినులుగా ఉంటూ క్రీడల్లో రాణించడం గర్వకారణమని వారు పేర్కొన్నారు.ఈ విజయంతో ఎటపాక మండల వ్యాప్తంగా ఉపాధ్యాయ లోకం,గ్రామస్తులు విజేతలపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

# టిడిపి కార్యాలయంలో ప్రజాదర్బార్

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారితో కలిసి పాల్గొన్న టీడీపీ యువ నాయకుడు కసినేని మహేంద్ర నాయుడు



**రాయచోటి ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి :** రాయచోటి మండలలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా మరియు క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల క్లస్టర్ కో కన్వీనర్ కసినేని మహేంద్ర నాయుడు, రాయచోటి నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి, రాయచోటి మండల ఐటిడిపి అధ్యక్షుడు రామ్మోహన్, రామచంద్ర, అనంపల్లి రాంప్రసాద్ రెడ్డి, బోనమల ఖాదర్ వలి, టీడీపీ రాయచోటి మండల అధ్యక్షుడు సుధాకర్ ,కసినేని వీరమల్లు నాయుడు, తెలుగు యువత కసినేని శ్రీ హరి నాయుడు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ భూమి మీ హక్కు పట్టాదారు పాసుబుక్కుల పంపిణీ కార్యక్రమం

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ మండలం ఎస్ లింగందిన్నె గ్రామం లో మీ భూమి మీ హక్కు పట్టాదారు పాస్ బుక్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూమా అఖిలప్రియ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పబ్లిసిటీ పిచ్చితో జగన్మోహన్ రెడ్డి పాసుబుక్కుల మీద సర్వే రాళ్లపై ఎక్కడపడితే అక్కడ ఆయన బొమ్మ వేపించుకొని ప్రజల సొమ్మును వృధా చేయడం జరిగిందని చంద్రబాబు నాయుడు అలా కాదని పట్టా పాస్ బుక్కు మీద రాజముద్ర వేపించి ఇవ్వడం జరిగిందని భూమా అఖిలప్రియ తెలిపారు.గత ప్రభుత్వంలో ఆళ్లగడ్డ లో ప్రభుత్వ భూములు కనబడితే చాలు కబ్జాలు చేసి రాపించుకోవడం జరిగింది, మా ప్రభుత్వం అలా కాదు ఆర్ కృష్ణాపురం గ్రామంలో 400 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని



తెలుసుకొని అది ప్రజల కోసం అని చెప్పి ఇండస్ట్రీలు కట్టించడానికి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు ఇప్పించడానికి వాడడం జరుగుతుందనిగత ప్రభుత్వంలో సర్పంచ్ నిధులను కొట్టేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి కీ దక్కింది అని, మా ప్రభుత్వము అలా కాదని సర్పంచులు ఏ పార్టీ వారైనా సరే ప్రజలకు ఉపయోగపడేలాగా నిధులు అందిస్తున్నామని, సీసీ రోడ్లు డ్రైనేజీలు స్తంభాలు ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వంలో ఎవరికీ జీతాలు సమయానికి అందేవి కాదని మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒకటో తారీకునే ప్రతి ఒక్క గవర్నమెంట్ ఎంప్లాయ్ కి జీతాలు అందుతున్నాయని, ఒకటో తారీఖున పింఛను ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు,ప్రభుత్వ అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మెడిసిటీ డాక్టర్లతో మాట్లాడిన బుగ్గన అర్జున్ అమర్నాథ్ రెడ్డి



**డోన్ ప్రజా జ్యోతి :** మన యువనేత బుగ్గన అర్జున్ అమర్నాథ్ రెడ్డి డోన్ కొండపేట మసీదులో దాదాపు 35 సంవత్సరాలు సేవలందించిన షేక్ మీరావలి కి పెరలాసిస్ వచ్చి నడవలేని స్థితిలో ఉన్న విషయం తెలిసిన వెంటనే హైదరాబాద్ లోని జీడిమెట్లలో అతని నివాసానికి వెళ్ళి పరామర్శించారు.మందులకు ఆర్థిక సహాయాన్ని అందించి అలాగే వీలైనంత త్వరగా మెడిసిటీ డాక్టర్లతో మాట్లాడి ఆపరేషన్ కోసం ఏర్పాట్లు చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది.వారికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.వారితో పాటు డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ పాల్గొన్నారు.

## అమ్మవారి గుడి ఆక్రమణ కు ప్రయత్నం ఎమ్మార్వో గారికి అర్జీ



**ఫిబ్రవరి 02 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప జిల్లా నందలూరు మండలం నాగిరెడ్డి పల్లె మేజర్ గ్రామపంచాయతి పరిధిలోని గంగమిట్ట గ్రామంలో వెలసిన మారేమ్మ దేవత ఆలయ స్థలం గత 40 సంవత్సరాల నుండి అమ్మవారి జాతర జరుగు ప్రదేశం,ఈ ప్రదేశంను గతంలో ఆక్రమించి గోడ నిర్మించారు గ్రామ ప్రజల పోరాటంతో అప్పుడు అధికారులు తొలగించారు ఇప్పుడు మళ్ళి ఆ ఆలయ స్థలాన్ని మళ్ళీ అక్రమించుటకు ప్రయత్నిస్తున్నారు.కాబట్టి ఈ విషయంపై దేవలయ స్థలాన్ని అక్రమిస్తున్న సదరు వ్యక్తిపై చర్యలు తీసుకొని సదరు అక్రమంగా చెయించుకున్న డాక్యుమెంట్ రద్దు చెయ్యమని జనసేన పార్టీ నాయకుడు కొట్టే శ్రీహరి, బిజెపిమండల అధ్యక్షుడు అదినారయణ నాగిరెడ్డిపల్లె గ్రామలు నందలూరు మండల ఎమ్మార్వో అమరేశ్వరి గారికి అర్జి అందజేయడం జరిగింది.

## ఆర్డీవో బి.పావని సహకారంతో సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు ఇన్వర్టర్ల అందజేత



**ఆత్మకూరు పిబ్రవరి 02,ప్రజా జ్యోతి:** ఆత్మకూరు పట్టణంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్స్ అయిన కళాశాల బాలుర, ప్రీ మెట్రిక్ బాలురా మరియు ప్రీమెట్రిక్ బాలికల హాస్టల్లకు మొత్తం మూడు హాస్టల్స్ లకు సోమవారం నూతన ఇన్వర్టర్లను అందించడం జరిగింది. చేజర్ల మండలానికి చెందిన దాత సహకారంతో నేడు ఆత్మకూరు ఆర్డీవో బి పావని హాస్టల్లో జరిగిన ఒక కార్యక్రమం ద్వారా వీటిని అందించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రస్తుతం వసతి గృహాలలో విద్యుత్ సమస్యతో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వాటిని నివారించే క్రమంలో ా4 పథకం ద్వారా చేజర్ల మండలం పుల్లనీళ్లపల్లి గ్రామానికి చెందిన నర్సింహారావు సహకారంతో ఈ ఇన్వర్టర్లు అందించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ బ్రహ్మానందచారి మరియు మూడు హాస్టల్ కు సంబంధించిన వసతి గృహ సంక్షేమ అధికారులు పద్మనాభరెడ్డి, స్పందన, ఖాదరూన్నిసా మరియు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మేడం గారిని ఘనంగా స్వాగతించి సత్కరించారు.తమకు సహకారం అందించిన ఆర్డిఓ గారికి హాస్టల్స్ విద్యార్థులు మరియు సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు.

## శివోహం అన్న ప్రసాద సేవలో భాగస్వామ్యం కావడం ఆనందకరం

– శివోహం కమిటీ ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ రెడ్డి



**ఫిబ్రవరి 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** శివోహం అన్న ప్రసాద సేవలో భాగస్వామ్యం కావడం ఆనందకరమని శివోహం కమిటీ ఉపాధ్యక్షుడు మురుకూటి సూర్య నారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఛైర్మన్ శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి స్థానిక ఆగస్త్యేశ్వర స్వామి దేవస్థానం ఆవరణంలో నిర్వహించే అన్నప్రసాద సేవలో భాగంగా పట్టణానికి చెందిన మురుకూటి సూర్యనారాయణ రెడ్డి సేవా ట్రస్ట్ అధ్యక్షుడు, శివోహం కమిటీ ఉపాధ్యక్షుడు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, కుటుంబ సభ్యుల సహకారంతో దాదాపు 600 మందికి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా శివోహం అన్న ప్రసాద సేవా సంఘం ఛైర్మన్ రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సోమవారం ఆగస్త్యేశ్వరుని కృపతో అన్నప్రసాద సేవ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివోహం ప్రతినిధులు లింగారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, విష్ణు నారాయణ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబటిని తక్షణమే కఠినంగా శిక్షించాలి

మన్నే సుబ్బారెడ్డి

జగన్ తన పార్టీ నేతలకు నేర్పుతున్న సంస్కృతి ఇదేనా?



**డోన్ ప్రజా జ్యోతి :** మానవత్వం ఉన్న ఏ వ్యక్తి కూడా అంబటి రాంబాబులా మాట్లాడలేరని, ఆయన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి మండిపడ్డారు. ఆయన వాడుతున్న భాష అత్యంత అసభ్యకరంగా ఉందని , ప్రజాస్వామ్య విలువలు తెలియని అంబటి రాంబాబు వంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండటానికి ఏమాత్రం అనర్హులని, ఇలాంటి వారిని సమాజం ఛీత్కరించుకుంటోందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటిని తక్షణమే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నోరు అదుపులో లేని నేతలకు చట్టం తన ప్రతాపం చూపాలని కోరారు. తప్పు చేసిన వారిని మందలించాల్సింది పోయి, అంబటిని పరామర్శించడానికి వెళ్లడం జగన్ మోహన్ రెడ్డి నైజానికి నిదర్శనమని ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి ఎద్దేవా చేశారు. జగన్ తన పార్టీ నేతలకు నేర్పుతున్న సంస్కృతి ఇదేనా? అని ప్రశ్నించారు.ప్రజాస్వామ్యంలో ఇలాంటి అరాచక నేతలను ఎవరూ సహించరని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని ఆయన స్పష్టం చేశారు. అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని. గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు వైకాపా పార్టీకి కేవలం 11 సీట్లకు పరిమితం చేసిన ఇంకా సిగ్గు రాలేదని, ఇలాంటి వారిని ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి అని అయన అన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే క్రమశిక్షణ ఎంతో ముఖ్యం

ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలి

రాయచోటి స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు రాష్ట్రంలోనే మంచి గుర్తింపు

రాష్ట్ర రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




**రాయచోటి ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి :** విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలిగి ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అర్చన కళాశాలలో ఏర్పా టుచేసిన స్కౌట్స్, అండ్ గైడ్స్ విద్యార్థుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజర య్యారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాయచోటి స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు క్రమశిక్షణలో మంచి ప్రతిభ కనబరచడంతో ఈ ప్రాంత స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు ఉందన్నారు. క్రమశిక్షణ గల విద్యార్థులు ఏ రంగంలోనైనా రాణిస్తారని ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకుంటారని వారి ఆశలు నెరవేర్చేందుకు ప్రతి విద్యార్థి బాగా చదివి మంచి ఉద్యోగం సాధించాలన్నారు.నేటి బాలలే రేపటి పౌరులు విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే మంచి మంచి సేవా కార్యక్రమాలు ఇప్పటినుంచే ప్రారంభించాలన్నారు. ముఖ్యంగా రక్తదానం చేయడం ఎంతో గొప్ప విషయమని రక్తదానాన్ని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో అర్చన విద్యాసంస్థల అధినేత మదన్మోహన్ రెడ్డి,స్కౌట్స్ గౌడ్స్ అండ్ గైడ్స్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## గొమ్ము కోయగూడెంలో ఉత్సాహంగా ప్రారంభమైన మెగా వాలీబాల్ టోర్నమెంట్

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని యువతకు పిలుపు

జనసేన మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్



**ఎటపాక, ఫిబ్రవరి 02 ( ప్రజాజ్యోతి ) :** ఎటపాక మండలం గొమ్ము కోయగూడెం గ్రామంలో మెగా వాలీబాల్ టోర్నమెంట్ సోమవారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమైంది.ఈ క్రీడా సంబరానికి మండల వ్యాప్తంగా ఉన్న వివిధ గ్రామాల నుండి యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా జనసేన పార్టీ ఎటపాక మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ హాజరై, క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువతకు క్రీడల అవశ్యకతపై కీలక సందేశాన్ని ఇచ్చారు.ఇటువంటి గ్రామీణ క్రీడలు యువతలో ఫిజికల్ ఫిట్నెస్ పెంచడానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.ప్రస్తుత కాలంలో యువత సెల్‌ఫోన్‌లకు,మద్యం మరియు ఇతర మాదకద్రవ్యాలకు బానిసలవుతున్నారని,క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటే అటువంటి చెడు మార్గాల వైపు వెళ్లకుండా ఉండొచ్చని హితవు పలికారు.ముఖ్యంగా గంజాయి వంటి మహమ్మారికి యువత బలికాకూడదని, అప్రమత్తంగా ఉంటూ తమ భవిష్యత్తును కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు గుత్తా వెంకటేశ్వరరావు,పిసా కమిటీ చైర్మన్ పొలమంచి సన్యాసిరావు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు.ఈ మెగా టోర్నమెంట్‌ను పెనుబల్లి సత్యనారాయణ,పెనుబల్లి సిద్ధార్థ, పెనుబల్లి కళ్యాణ్, సౌందర్, నవీన్, పోడియం చిన్నబాబు, పండా విష్ణు, పండా బన్నీ, పొలమంచి వీరయ్య తదితరులు సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

## వైసీపీ ట్రాప్‌లో టీడీపీ నేతలు పడొద్దు

రాజంపేట పార్లమెంటరీ టిడిపి కార్యక నిర్వాహ కార్యదర్శి వెంకటరమణ



**రామాపురం ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి :** ఏపీలో ప్రస్తుత జరుగుతున్న పరిణామాలతో వైసిపి ట్రాప్ లోపడవద్దని రాజంపేట పార్లమెంటరీ కార్యనిర్వహక కార్యదర్శి వెంకటరమణ టిడిపి శ్రేణులకు సూచించారు సోమవారం మంత్రులు, సీనియర్ నేతలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన టిడిపి శ్రేణులకు సూచన లిస్టు అధికారం కోల్పోయామనే అసహనం వైసీపీ నేతల్లో కనిపిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో హింసను ప్రేరేపించేందుకే వైసీపీ నేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.కార్యకర్తలు సంయమనం పాటించేలా మంత్రులు, సీనియర్ నేతలు బాధ్యత వహించాలని సూచించారు. వైసీపీ ట్రాప్‌లో టీడీపీ నేతలు పడకుండా జాగ్రత్త పడాలన్నారు. ఏపీ అభివృద్ధి వైసీపీకి నచ్చట్లేదని సీఎం చంద్రబాబు సూచించారని వ్యాఖ్యానించారు. దీనిని తూచాతప్పకుండా ప్రతి టిడిపి నాయకులు కార్యకర్తలు మంత్రులు ఎమ్మెల్యేలు పాటించాలని వెంకటరమణ సూచించారు.

## ఏపీ ఎమ్మార్పీఎస్ నేత టీఎం రమేష్ హత్య హమానుషమని నంద్యాల జిల్లా ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు కరీం భాష దేవరాజు సుధాకర్ కోయిల ప్రసాదు తదితరులు ఆవేదన

**ప్రజా జ్యోతి కోవెలకుంట్ల జనవరి = 2 :** కోవెలకుంట్ల లోని అంబేద్కర్ విగ్రాహనికి ముందుగా పూలమాలలు వెశారు అనంతరంవారు మాట్లాడుతూ సమాజంలో దళితులను అమానుషగా చంపడం ప్రభుత్వాలకు పాలకులకు అలవాటు అయిపోయిందని ఇది ఎంతకాలం కొనసాగుతుందో అర్థం కావడం లేదని దళిత నాయకులు ఆవేదన వ్యక్తపరిచారు చనిపోయిన టిఎం రమేష్ కుటుంబానికి ఉద్యోగం ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి రెండు కోట్ల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని వారు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అధికారంలోకి వచ్చిన ప్రతి పార్టీ కూడా దళితులను హత్యలు చేసుకుంటూ పోతున్నాయని ఇది



ఎంతకాలం ఈ అరాచకాలు కొనసాగుతాయో అర్థం కావడం లేదని వారు కూటమి ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడారు దళితుల హక్కులను కాలరాస్తూ దళితులను అణిచివేతకు గురి చేస్తున్నారని ప్రభుత్వాలు పాలకులు దళితుల యొక్క సంక్షేమాన్ని పట్టించుకోకుండా హత్య రాజకీయాలు చేయడం సరికాదని వారు కూటమి ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడారు ప్రభుత్వాలు పాలకులు దళితుల సంక్షేమం కోసం పనిచేయాలే కానీ అత్యలు చేయడం ఏమిటని దళితులు అందరూ కూడా ప్రజారాజ్యంలో ఉన్నారా లేదా అటవీక రాజ్యంలో ఉన్నారా అర్థం కావడం లేదని వారు అన్నారు,

# రాష్ట్రాన్ని జంగిల్ రాజ్ రాష్ట్రంగా మార్చిన కూటమి

- యథేచ్ఛగా కొనసాగుతున్న రెడ్ బుక్ రాజ్యాంగం
- కూటమి దుర్మార్గ పాలన పరాకాష్టకు చేరింది
- ప్రజాస్వామ్యంలో హింసకు ఎటువంటి తావు లేదు
- సిట్ లడ్డూ విషయంలో ఎటువంటి కల్తీ లేదని చెప్పిన తప్పుడు ప్రచారం చేస్తున్న కూటమి నేతలు
- డైవర్షన్ పాలిటిక్స్ కు కేరాఫ్ గా నిలుస్తున్న చంద్రబాబు
- జంగిల్ రాజ్ ఆటవిక పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి
- రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే
- కూటమి ప్రభుత్వం పై ధ్వజమెత్తిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం



**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్:** కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక జంగిల్ రాష్ట్రంగా మార్చారని ,అరాచకాలు దౌర్జన్యాలతో ఆటవిక పాలన సాగిస్తున్నారని మాజీ స్పీకర్ , వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం అన్నారు. అంబటి రాంబాబు ,జోగి రమేష్ ఇళ్లపై జరిగిన దాడులను ఖండిస్తూ శ్రీకాకుళం పట్టణంలో ఓ ప్రవేట్ హోటల్లో సోమవారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మాజీ మంత్రులకు రక్షణ కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని, పోలీసుల వ్యవహార శైలి దారుణంగా ఉందన్నారు . సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్ కల్తీ లేదని స్పష్టం చేసిన కూటమి ప్రభుత్వంలో మార్పు లేదన్నారు. కోట్లాదిమంది ఆరాధ్యదైవం వెంకటేశ్వర స్వామి తో రాజకీయం చేస్తూ, భక్తుల మనోభావాలను కించపరుస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వానికి బాధ్యత లేదా? అంటూ ప్రశ్నించారు. జంతువుల కొవ్వు కల్తీ అంటూ అప్పుడు ప్రచారం చేయడం అన్యాయంగా చెప్పారు. ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు నిలబెట్టుకోలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. గీతం యూనివర్సిటీకి అక్రమంగా భూములు కట్టబెట్టారని ఆరోపించారు. గత ప్రభుత్వం అక్రమనలు తొలగిస్తే, ప్రస్తుతం సక్రమం అంటూ క్రమబద్ధీకరించడం ఎంతవరకు న్యాయమన్నారు. ఎంపీ భరత్ ప్రజలకు సమాధానం చెప్పాలని హితవు పలికారు. ఆంధ్ర యూనివర్సిటీ విద్యను నీరుగారిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ స్వార్థ ప్రయోజనాలు కోసం ప్రభుత్వ విద్యాలయాలు నాశనం చేయటం న్యాయం కాదని పేర్కొన్నారు. అధికారం శాశ్వతం కాదని, తప్పుకు శిక్ష ఉంటుందని తెలిపారు. కార్పొరేట్ లకు భూములు కట్టబెడుతున్నారని విమర్శించారు. జంగిల్ రాజ్ ఆటవిక పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందన్నారు . ప్రభుత్వ నిర్ణయాలు ప్రజలకు ఉపయోగపడాలన్నారు.రూ. 3,30 లక్షల కోట్లు అమరావతి కోసం అప్పు తెచ్చారని,ఖర్చులు మాత్రం పారదర్శకంగా జరగటం లేదన్నారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది అంటూ విమర్శించారు. పవన్ కళ్యాణ్ చంద్రబాబుకు, భజన చేస్తున్నారని చెప్పారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ అన్యాయంగా అన్నారు. పేద ప్రజల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మార్చుతున్నారని తెలిపారు. పీజు రియంబర్స్మెంట్, నిరుద్యోగ భృతి వంటి వాటికి మంగళం పాడుతున్నారని అన్నారు. ప్రజల గుణపాఠం చెప్పే రోజు దగ్గరగా ఉందని తెలిపారు.. రాష్ట్రాన్ని కాపాడే బాధ్యత వైసిపి తీసుకుంటుందని, గవర్నర్ జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్ ),వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ,యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లల రామకృష్ణారావు , సంకిలి ఎగ్జిక్యూటివ్ మెంబర్ హిందూ కృష్ణమూర్తి నాయుడు , రాష్ట్ర కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ , శ్రీకాకుళం జెడ్పీటీసీ ఎచ్చెర్ల శ్రీధర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి సనపల నారాయణ రావు ,బూర్జ ఎంపీపీ నాగేశ్వర రావు , ఆమదాలవలస మార్క్ ఫెడ్ మాజీ చైర్మెన్ ,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాంబాబు ,ఇంటిలెక్చువల్ ఫోరం స్టేట్ కార్యదర్శి సీపాన వెంకట రావు , ద్వారాలు అజిత్ కుమార్ , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లంశెట్టి ఉమామహేశ్వర రావు , ఎన్ని ధనుంజయ రావు , రాణా ప్రతాప్ తదితర వైసీపీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంబదూరు లో మెకానిక్ లు యూనియన్ ఏర్పాటు

మెకానిక్ యూనియన్ అధ్యక్షుడిగా టీ నజీర్, ఉపాధ్యక్షుడిగా రఫీ, ఎన్నిక..



**కంబదూరు జనవరి 2(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, :** కంబదూరు మండల కేంద్రంలోని ఉన్న టీ ఎన్ ట్రాక్టర్ మెకానిక్ గ్యారేజ్ నందు మెకానిక్ లు యూనియన్ ఏర్పాటు చేశారు. టూ వీలర్ మెకానిక్, ఆటో , కార్ , వెల్డింగ్ వర్క్, మోటార్ రివైండింగ్ , ఎలక్ట్రిషన్, పంచర్ షాప్ మెకానిక్, తదితర మెకానిక్ లు అందరూ కలిసి యూనియన్ ఏర్పాటు చేసి యూనియన్ అధ్యక్షుడిగా టీ నజీర్, ఉపాధ్యక్షుడిగా రఫీ, సలహాదారులు దామోదర్, రియాజ్, వలి, ట్రెజరర్ గా గోవింద, రిజ్వాన్, నెంబర్లుగా ఫారుక్, బాగేపల్లి విజయ్, బాబావాలి, శంషుల, సాలెహ, రోషన్ వల్లి, ఇషాక్, తదితరులను ఎన్నుకోవడం జరిగింది.

## పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణ తరగతులు.




**ఆత్మకూరు ఫిబ్రవరి 02,ప్రజా జ్యోతి:** నెల్లూరు జిల్లా ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయంలో డివిజన్ స్థాయి లోని గ్రేడ్ ఫోర్,గ్రేడ్ ఫైవ్ కార్యదర్శులకు ఆరు రోజులపాటు నిర్వహించే ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నేడు ప్రారంభించారు.ప్రభుత్వ విధివిధానాలపై, పంచాయతీ రాజ్ చట్టాలపై తాజా నైపుణ్యాన్ని తెలుసుకునేందుకు ప్రత్యేక అవగాహన కొరకు రూపొందించిన రిఫ్రెషర్ ట్రైనింగ్ రెసిడెన్షియల్ శిక్షణ లో భాగంగా ఆరు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎంపీడీవో రఫీఖాన్,ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి అన్ని మండలాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. మొదట మహాత్మా గాంధీ మరియు అంబేద్కర్ చిత్రపటాలకు ప్రత్యేక నివాళులు సమర్పించి అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## రెడ్ బుక్ ను బ్లడ్ బుక్ గా మారుస్తున్న కూటమి నేతలు - రాచమల్లు



**ఫిబ్రవరి 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సోమవారం దొరసానిపల్లె లోని ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ లోకేష్ రెడ్ బుక్ ద్వారా కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తొలి రోజుల్లో వైసీపీ వారిపై అక్రమ కేసులు మాత్రమే బనాయించేవారని, కానీ ప్రస్తుతం 20 నెలల కూటమి పాలన ముగిసే నాటికి రెడ్ బుక్ కాస్త బ్లడ్ బుక్ గా మారి వైసీపీ వారి ఇళ్లపై దాడులు చేసి, వారిని, వారి కుటుంబ సభ్యులను భయాందోళనలకు గురి చేసేలా, రక్తపాతానికి దారితీసేలా మారిందని విమర్శించారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు తిరుమల లడ్డూ విషయంలో తమ నాయకుడిని అవమాన పరుస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ తొలగించాలని చెప్పినా తొలగించకపోగా టిడిపి వారు అతని కారు పై దాడులు చేయడం వలనే అతను దూషణకు దిగారని, కానీ గతంలో తమ ప్రభుత్వం అధికారంలో వున్న సమయంలో కూటమి నాయకులు తమ వైసీపీ వారిని ఇంతకన్నా హేళనగా మాట్లాడారని వివరించారు. కానీ తమ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అటువంటి వారిపై నాడు చర్యలు తీసుకోకపోవడం వలనే నేడు ఈ దుస్థితి ఏర్పడిందని స్పష్టం చేసారు. టిడిపి ఎమ్మెల్యే జూనియర్ ఎన్టీఆర్ తల్లిని దూషించినా కేసు నమోదు చేయలేదని, కోడూరు ఎమ్మెల్యే విషయంలో కేసు ఎందుకు నమోదు చేయలేదన్నారు. పోలీసులు అధికార పార్టీ వారికి వత్తాసు పలకడం సరికాదన్నారు. ప్రజలువాస్తవాలు గ్రహించాలని సూచించారు. రాష్ట్రం లో అభివృద్ధి జరగడం కన్నా శాంతియుత వాతావరణం ఏర్పాటు చేయడం ముఖ్యమన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదల సాయం

రాష్ట్ర మంత్రి నిమ్మల

కూటమీ ప్రభుత్వం మానవత్వంతో పని చేస్తుంది

రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి పరుగులు పెడుతోంది

59 మందికి 24.65 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి రామానాయుడు



**పోడూరు,(ప్రజాజ్యోతి), ఫిబ్రవరి– 2 :** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు సాయమని, రాష్ట్రంలో పేదలు, మధ్య తరగతి వర్గాల పట్ల కూటమి ప్రభుత్వం మానవత్వంతో పని చేస్తుందని, అందుకు నిదర్శనం వారం వారం క్రమం తప్పకుండా లక్షలాది రూపాయలు అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి సాయమేనని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లులోని ఆయన క్యాంపు కార్యాలయం వద్ద పాలకొల్లు నియోజకవర్గం లో 59 మందికి వైద్య సాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 24.65 లక్షల చెక్కులను, సీఎం చంద్రబాబు ఫోటోను కూటమి నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద వర్గాల వైద్య ఖర్చులను భరించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధిని పునరుద్ధరించి పెద్ద ఎత్తున సాయం అందిస్తూ ఆదుకుంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో మేలు పొందిన ప్రతి ఒక్కరు మరో 10 మందికి మంచిని చెప్పాలని కోరారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూపాయి కూడా సాయం అందలేదన్నారు. ఒక్క పాలకొల్లు నియోజకవర్గంలోనే 20 నెలల కూటమి ప్రభుత్వంలో పది కోట్లు కు పైగా సాయం అందించినట్లు మంత్రి రామానాయుడు చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయని అటువంటి మంచి కూటమి ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో గోశాల ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

– గో సంరక్షణ సమితి, భాజపా డిమాండ్



**ఫిబ్రవరి 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరులో గోశాల ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ప్రొద్దుటూరు గో సంరక్షణ సమితి అధ్యక్షుడు శివ నాగిరెడ్డి, బిజేపి ప్రొద్దుటూరు అర్బన్ 1 పట్టణాధ్యక్షులు నరేంద్ర రావ్ కోరారు. సోమవారం వారు ఈ విషయమై తహసీల్దార్ గంగయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పట్టణంలో చాలా ఆవులు రోడ్ల పైన తిరుగుతున్నాయని, వాటికి సరైన ఆహార వ్యవస్థ లేక, సరైన వైద్యం అందక అదేవిధంగా కాలువల్లో పడుతూ ట్రాఫిక్ సమస్యను ఇబ్బంది పెడుతూ చాలాచోట్ల ఆవులు చనిపోతున్న పట్టించుకునే నాధుడు లేరని వివరించారు. గోవులు ప్రొద్దుటూరులో విచ్చలవిడిగా వీధుల గుండా తిరుగుతూ ప్రజలను కూడా ఇబ్బంది పెడుతున్నాయని చాలా కంప్లైంట్స్ మున్సిపాలిటీకి మరియు పోలీస్ స్టేషన్ వారికి రావడం జరిగిందని తెలిపారు. దానికి ఒక పరిష్కార విధంగా అడుగులు వేస్తూ తమకు గోశాలకు తగిన స్థలం ఏర్పాటు చేస్తే పొద్దుటూరులో ఉన్న ఆవులను అన్ని ఆ గోశాలకు చేర్చి అక్కడ కొంతమందిని గో సంరక్షకులను మరియు గో అభిమానులను ఏర్పాటు చేసి వాటిని జాగ్రత్తగా చూసుకుంటామని వివరించారు. పొద్దుటూరు గో సంరక్షణ అధ్యక్షుడు శివ నాగిరెడ్డి గో సేవకులు గో అభిమానులు అందరి సహకారంతో గోశాల నడుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గో సేవకులు, బిజేపి నాయకులు పాల్గొన్నారు.

## ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేస్తే తాటతీస్తామంటున్న మైదుకూరు అర్బన్ పోలీసులు!

అత్యాధునిక డ్రోన్ కెమరాతో పెట్రోలింగ్!



**ఫిబ్రవరి 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు మైదుకూరు అర్బన్ సీఐ కె.రమణా రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది ఈవ్ టీజింగ్ పై కఠిన చర్యలకు ఉపక్రమించారు. ఇటీవలి కాలంలో ఈవ్ టీజింగ్, పెద్దపెద్ద శబ్దాలు వచ్చే బైక్స్ తో విద్యార్థినులను వేధిస్తున్నట్లు అందుతున్న ఫిర్యాదుల నేపథ్యంలో స్కూళ్లు, కాలేజీల ప్రారంభ ముగింపు సమయాల్లో విద్యార్థులకు అండగా తామున్నామంటూ విద్యాసంస్థల వద్ద అత్యాధునిక డ్రోన్ కెమరా తో పోలీస్ గస్తీని ముమ్మరం చేశారు. ఈవ్ టీజింగ్ కు అవకాశం ఉండే ఏరియాలలో డ్రోన్ కెమరాతో పెట్రోలింగ్ మరియు పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశామని ఆకతాయిలు పట్టుపడితే కేసు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని సి.ఐ కె.రమణా రెడ్డి హెచ్చరించారు. తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేసి సిబ్బంది ఆకతాయిలను పట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మీరు మీ పిల్లల ప్రవర్తనను గమనించాలని పోలీసులకు పట్టుబడితే మాత్రం కేసులు తప్పవని హెచ్చరించారు. మైదుకూరు పట్టణం లో మహిళల, పిల్లల భద్రత కార్యక్రమంలో భాగంగా అన్ని పాఠశాలలు, కళాశాలల దగ్గర విజిబుల్ పోలీసింగ్ చేస్తూ ఈవ్ టీజింగ్ పై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. పోలీసులు తమ రక్షణకు అండగా ఉంటూ ఈ విధమైన ఏర్పాటు చేయడం పట్ల పట్టణ ప్రజలు, విద్యార్థినులు, మహిళలు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఊతమిచ్చే బడ్జెట్

– మురళి



**ఫిబ్రవరి 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కేంద్ర ప్రభుత్వం ఆదివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడేలా ఉందని జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి తో పాటు రాష్ట్ర తీర ప్రాంతాల అభివృద్ధి చెందే దానికి దోహదపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకు, వ్యవసాయానికి పెద్ద పీట వేయడం జరిగిందని ప్రస్తుత తరుణంలో రక్షణ శాఖకు ఎంతో ప్రాధాన్యత ఇవ్వడం విషయమని, దేశ అభివృద్ధికి ఎంతో ఉపయోగకరమైన ట్రాన్స్పోర్ట్ రంగాన్ని కూడా నిధులు కేటాయించడం హర్షణీయమని వివరించారు. పేద వర్గాల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వైద్య రంగాన్ని కూడా అత్యధికంగా కేటాయించడం ఈ ఎన్డీఏ ప్రభుత్వం పేదల పట్ల ఏ విధంగా కృషి చేస్తుందో తెలుస్తోందన్నారు. ప్రతిపక్ష పార్టీలు అడ్డగోలుగా మాట్లాడకుండా బడ్జెట్ ను పూర్తిగా తెలుసుకోవాలని హితవు పలికారు.

## గిరిజన మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ చేసినమండల ఎం.పీ.పీ మెతుల. జెడ్పిటిసి గంగరాజు.



**అనంతగిరి మండలం. ఫిబ్రవరి 2. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. :** మండల కేంద్రమైన అనంతగిరి జి.సి.సి గ్యాస్ గోడౌన్ కార్యాలయం వద్ద సోమవారం నాడు కాశీపట్నం బ్రాంచ్ జీ.సీ.సీ మేనేజర్ ఎల్. దామోదరం ఆధ్వర్యంలో ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న అనంతగిరి మండల పరిషత్ అధ్యక్షురాలు తడ భారికి మెతుల. అనంతగిరి మండల జడ్పిటిసి సభ్యుడు దిసరిగంగ రాజు ప్రధానమంత్రి ఉజ్వల్ యోజననపథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 150.గ్యాస్ కనెక్షన్లను గిరిజన మహిళలకు పంపిణీ చేశారు. గ్యాస్ కనెక్షన్ లేని గిరిజన మహిళలకు. కొత్తగా పెళ్లయిన కుటుంబంకు ఈ పథకం వర్తిస్తుంది. గ్యాస్ కనెక్షన్లు పొందాలనే కొత్తవారు తప్పనిసరిగా రేషన్ కార్డు కలిగి ఉండి దరఖాస్తులు చేసుకుంటే కొత్త కనెక్షన్ మంజూరు అవుతాయని కాశీపట్నం జిసిసి మేనేజర్ ఎల్.దామోదరం తెలిపారు . ఈ సందర్భంగా ఎం.పీ.పీ జడ్పి.టి.సి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మంజూరుస్తున్న పథకాలను గిరిజన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జి.సి.సి సిబ్బంది అనంతగిరి గ్యాస్ గోడౌన్ సేల్స్ మెన్ బలరాం. అనంతగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షులు మురళి. తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు వి.శంకర్రావు గిరిజన మహిళలు పాల్గొన్నారు.

# ఎస్కేపి డిగ్రీ కళాశాలలో టైలరింగ్ కోర్సులు ప్రారంభం



**గుంతకల్లు ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్.కే.పీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆటోనమస్) లో ఫిబ్రవరి రెండో తేదీ నుంచి 15 రోజుల వ్యవధి గల ఎంబ్రాయిడరీ మరియు టైలరింగ్ కోర్సు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. లక్ష్మయ్య అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ఎంబ్రాయిడరీ మరియు టైలరింగ్ 15 రోజుల శిక్షణ కోర్సు ద్వారా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, స్వయం ఉపాధి దిశగా ముందుకు వెళ్లేందుకు ఇది ఎంతో దోహదపడుతుందని తెలిపారు. అనంతరం పీఎం ఉషా కోఆర్డినేటర్ మరియు వైస్ ప్రిన్సిపాల్ ఏ. రవి శంకర్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు ఈ తరహా నైపుణ్యాభివృద్ధి కోర్సులను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కోర్సుకు కోర్సు కోఆర్డినేటర్ బి. వాణి మాట్లాడుతూ ఈ ఎంబ్రాయిడరీ మరియు టైలరింగ్ కోర్సు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, వృత్తి నైపుణ్యాలను మెరుగు పరుస్తుందని అన్నారు. విద్యార్థులు ఈ 15 రోజుల శిక్షణను నిబద్ధతతో పూర్తిచేసి, భవిష్యత్తులో స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఆకాంక్ష వ్యక్తం చేశారు. చరిత్ర విభాగాధిపతి డా. కె. గోపీ నాయక్ కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కోర్సు ప్రాధాన్యతను వివరించారు. టైలరింగ్ మెంటర్ వహీదా మాట్లాడుతూ 15 రోజుల పాటు విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణతో పాటు అవసరమైన నైపుణ్యాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఏపీ ఎస్పీడీసీఎల్ సీఎండీ ని కలసిన బిసి విద్యుత్ ఉద్యోగుల సంఘం



**ఫిబ్రవరి 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** తిరుపతి ఎస్పీడీసీఎల్ సీఎండీ లోతేటి శివశంకర్ ని గౌరవ పూర్వకంగా కలిసి బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున యూనియన్ డైరీ క్యాలెండర్ ను బహూకరించి, బీసీ విద్యుత్ ఉద్యోగుల సమస్యల గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్పీడీసీఎల్ బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం డిస్కం అధ్యక్షులు పివి మురళీమోహన్, ప్రధాన కార్యదర్శి చలపతి తదితర యూనియన్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# అంబేద్కర్ మార్గంలో యువత

## నూతన సంఘం ఏర్పాటు చేస్తున్నాం : ప్రచండ రాజు

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** అంబేద్కర్ యువజన సమాఖ్య నూతన సంఘాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ప్రచండ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలు, భావజాలాన్ని నిజమైన అర్థంతో తెలియజేసి, వారిని ఆ దిశగా చైతన్యపరచడమే ఈ సంఘం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.



బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం అంబేద్కర్ యువజన సమాఖ్య నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. యువతలో సామాజిక బాధ్యత, చైతన్యం పెంపొందించే విధంగా కార్యక్రమాలు చేపడతామని, విద్య, ఉపాధి, హక్కుల పరిరక్షణ అంశాలపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంత యువతను ఏకతాటిపైకి తెచ్చి, సమాజాభివృద్ధిలో భాగస్వాముల్ని చేయడమే తమ ధ్యేయమని, త్వరలో సంఘం ఏర్పాటు కార్యక్రమానికి సంబంధించి పూర్తి వివరాలను ప్రకటిస్తామని ప్రచండ రాజు తెలిపారు.

# ధర్మవరం గ్రామంలో మురళిరాజు పర్యటన




**తేది:02-02-2026కాకినాడ జిల్లాప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి విలేకర్: బి ఎస్ వి ప్రసాద్ :** బెతెస్థ యెరూషలేము దేవాలయం దైవసన్నిధి వారు నూతన చర్చ్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మురళిరాజుప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామం లో రెవ.అంబటి ఎలీషా (భీమరాజు) ,శ్రీమతి విశ్వసమ్మ (పాప) బెతెస్థ యెరూషలేము దేవాలయం దైవసన్నిధి వారు నూతన చర్చ్ మురళిరాజు గారి చేతులు మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరిగింది లిప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఉ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామరాజు , ధర్మవరం గ్రామ సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయి,కోలా తాతబాబు ,జువ్వల దొరబాబు యెరూషలేము దేవాలయం దైవసన్నిధి స్వస్థతశాల బిషన్. పి. జ్ఞానరాజు , క్రీస్తు దేవాలయం పాస్టర్ జోసెఫ్ ,యాళ్ల ఏసు ,జువ్వల ముసలయ్య ,అంబటి గణేష్, యెరూషలేము దేవాలయం కమిటీ సభ్యులు యూత్,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహాలు చేస్తే జైలుకే

## చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్



**కనిగిరి ఫిబ్రవరి 2 ప్రజాజ్యోతి :** బాల్య వివాహాల పట్ల అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం కనిగిరి పట్టణంలోని చింతలపాలెం హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మండల న్యాయ సేవాధికార సంస్థ,సమగ్ర శిక్షా అభియాన్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి వివరించారు.ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ బాల్యవివాహాలు నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కట్టుబడి పని చేయాలని అన్నారు. బాల్య వివాహాలు చేస్తే జైలుకే అని అన్నారు. బాల్య వివాహాల వల్ల బాలికల విద్య రక్షణ, ఆరోగ్యంతో పాటు వారి అభివృద్ధికి ఆటంకంగా కలుగుతుందని తెలిపారు. విద్యార్థి దశలో తాము కన్న కలలను సాకారం చేసుకునే అవకాశం కూడా వారికి దూరమవుతుందని తెలిపారు.ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే సంబంధిత గ్రామపంచాయతీలో గానీ, ఇతర ప్రభుత్వ అధికారులకు గానీ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్లు 1098, 100, 181, 112, 15100 కు గాని తెలియజేయాలని సూచించారు. బాల్య వివాహ నిషేధ చట్టం 2006 పై అవగాహన కలిగించి బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను తల్లిదండ్రులకు సైతం వివరించాలని పారా లీగల్ వాలెంటీర్, గుడ్ హెల్ప్ రమేష్ బాబు కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామ శర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలతో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ

## మాజీ మంత్రులు జోగి రమేష్, అంబటి రాంబాబు మీద జరిగిన దాడి కి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిఐ రమణారెడ్డికి ఫిర్యాదు.




**ఫిబ్రవరి 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** రాష్ట్రంలో అరాచక పాలన, రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని రాష్ట్రం బీహార్ ను మించిపోయినట్లుందని మైదుకూరు మాజీ ఎమ్మెల్యే కూటమి ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలను విసిరారు. తిరుమలలో లడ్డు ప్రసాదంలో పంది కొవ్వు, జంతువు కొవ్వు ఉందని చంద్రబాబు ఆరోపించారు.డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే ఈ ఆరోపణలు చేశారు. పరమ పవిత్రమైన దేవాలయం తిరుమల అక్కడికి వెళ్లిన ప్రతి ఒక్కరూ అడిగేది లడ్డు ప్రసాదం. నేను కూడా స్వామిని కోరుకున్నాను లడ్డు ప్రసాదం పై చేసిన వ్యక్తులపై శిక్షించాలని కోరాను. సిబిఐ అన్ని విచారణలు చేసి రిపోర్టు సమర్పించింది.. దీనితో సీఎం చంద్రబాబు కంగు తిన్నారు. తప్పుడు ప్లెక్సీలు వేపించారు వాటి వద్దకు వెళ్లిన అంబటి రాంబాబు ఇంటిని ఆస్తులను ధ్వంసం చేశారు. మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటిపై పెట్రోల్ బాంబులు వేసి హత్యాయత్నం చేశారు. ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేదా పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. ప్రజలను రక్షించాల్సిన రక్షకబటులు రక్షణకు తూట్లు పొడుస్తున్నారు. ఇలాంటివి రాయలసీమలో జరిగితే హత్యల వరకు పోతాయి. వైఎస్ఆర్, జగన్ లు ఎన్నికల వరకే పార్టీలు తర్వాత ప్రజాసంక్షేమం మాత్రమే చూశారు.వైసిపి నాయ కులు పై దాడులు జరిగితే పోలీసు వ్యవస్థ ఏం చేస్తోంది. పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోతే మీరు కూడా సామాన్యుల్లాగా తయారవుతారు. రాజకీయ నాయకులు వారి స్వార్థం కోసం ఎన్ని అయినా చెబుతారు.నిరపరాదులపై కేసు లు పెట్టి అన్యాయంగా అక్రమంగా శిక్షిస్తే ప్రజలు క్షమించరు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున మైదుకూరు నియోజకవర్గ వై. యస్.ఆర్.సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంఈఓ ను సన్మానిస్తున్న పిఆర్టియు నాయకులు




**చాగలమర్రి ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి న్యూస్ :** చాగలమర్రి నూతన మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు తీసుకున్నటువంటి శేష శయన రెడ్డి చాగలమర్రి పిఆర్టియు సభ్యులు సోమవారం సన్మానించడం జరిగింది. పిఆర్టియు రాష్ట్ర కౌన్సిలర్ బి రవీంద్రారెడ్డి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి బి మౌలాలి జి ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో సంఘ సీనియర్ నాయకులు డి నారాయణ మూర్తి రవి ప్రకాశ్ రెడ్డి హరిహరనాథరెడ్డి రవిశంకర్ రెడ్డి సుబ్రహ్మణ్యము దాదా పీర్ మురళీమోహన్ రెడ్డి షాకీర్ విజయభాస్కర్ రెడ్డి జిల్లా నాయకులు ఎస్ఎం భాష సహదేవ రెడ్డి దస్తగిరి రామకృష్ణ మహబూబ్ బాషా నరసింహారెడ్డి శివరామకృష్ణ మహేంద్ర మండల నాయకులు జైలాబుద్ధిన్,అహ్మద్ షరీఫ్, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ వారు నిర్వహించిన పోటీలలో మినర్వా విద్యార్థులు సత్తా చాటారు





**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్.. వీరబాబు :** సైన్స్ ఒలింపియర్ ఫౌండేషన్ వారు నిర్వహించిన ఇంగ్లీష్, మాథ్స్, జీకే, పరీక్షల నందు మినర్వా విద్యార్థులు జోనల్ లెవెల్ లో 6 గురు విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించడం జరిగినది. మినర్వా చైర్మన్ శ్రీ ముత్యాల మురళీకృష్ణ, డైరెక్టర్ ఆర్.బి చౌదరి ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ నందు గోల్డ్ మెడల్స్ ఫర్ డిస్టెన్షన్ సాధించిన ఐదో తరగతి చెందిన కావ్య శ్రీ, ఆరాధ్య, ాఖుఒజ్ఖు సూర్య , మరియు గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఐదో తరగతి శివ దీపిక, మరియు షహత్ లకు బహూకరించడం జరిగింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను యాజమాన్యం అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీహరి, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మణ్, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమాచారం ఇవ్వకుండా ఎత్తిపోతల పథకాన్ని ఆధీనం చేసుకోవడం సరికాదు కైగాల రాంబాబు

## . స్కీమ్ అభివృద్ధి కొరకు ఎంతగానో శ్రమించాను



**తాళ్లపూడి,ఫిబ్రవరి 2,ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం ఎత్తి పోతల పథకం విషయంలో నెలకొన్న పరిస్థితులపై కైగాల రాంబాబు మాట్లాడుతూ 41 వ జీవో రద్దు చేయాలని గతంలో కోర్టులో పిటీషన్ దాఖలు చేయడం జరిగిందని. ప్రస్తుతం ఎమ్మెల్యే మాట ప్రకారం జీవో 41 ప్రకారమే ఈఈ పర్యవేక్షణలో స్కీమును నడిపిస్తామన్న కారణంగా కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ ను వెనక్కి తీసుకోవడం జరిగిందని కైగాల రాంబాబు తెలిపారు. గత 27 సంవత్సరాల నుండి ఆయుకట్టు రైతుల పంట పొలాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నీరు అందించానని.ఎత్తిపోతల పథకం అభివృద్ధి కొరకు ఎంత శ్రమించానో గ్రామ రైతులను అడిగి తెలుసుకోవచ్చని అన్నారు. గత నెల 30 వ తేది రాత్రి సుమారు 7 గంటలకు కొంతమంది రైతులను పిలిచి సంప్రదింపులు చేసి నాకు ఎటువంటి నోటీసు జారీ చేయకుండా ఎత్తిపోతల పథకం ఆధీనం చేసుకుంటున్నామని అనడం సరికాదని అన్నారు

# సీఎం చంద్రబాబుకు అంబటి రాంబాబు భేషరతుగా క్షమాపణ చెప్పాలి:

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

### అంబటి రాంబాబు గంట అరగంట సంబరాల పనులుమాని అభివృద్ధి మీద దృష్టి పెట్టి ఉంటే బాగుపడేవాడివి




**గుంతకల్లు ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి అంబటి రాంబా బు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఎమ్మెల్యే గుమ్మనూరు సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో నిర్వ హించిన విలేకరుల సమావేశం నిర్వహించి డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ అంబటి రాంబాబు గంట అరగంట పనులు మాని అభివృద్ధి మీద దృష్టి పెట్టి ఉంటే బాగుపడేవా డివి అని వయసు పెరిగింది కానీ బుద్ధి మారలేదు అని జయరాం తెలిపారు. రేపటి రోజున ఎవరి మెప్పు పొందడా నికి ఇలాంటి వ్యాఖ్యలు చేసా రో తెలియదు గాని ఇప్పుడు అయితే మీకు జింతా జింతా చేస్తారని ఎమ్మెల్యే తెలిపారు. నిన్నటి రోజున వైస్సార్సీపీ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు మరియు మాజీ ఎమ్మెల్యేలు వెంకట్రామిరెడ్డి, జిల్లా అధ్యక్షు డు అనంత వెంకట్రామిరెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దా రెడ్డి మాట్లాడుతూ గుమ్మనూ రు జయరాం ఐదు పార్టీల మద్దతుతో గెలిచారని వెంకట రామిరెడ్డి కేవలం ఒక పార్టీ మద్దతుతో ఓడిపోయారని ఎద్దేవ చేశారు.ఇప్పుడు మీకు బహిరంగంగా సవాలు విసురు తున్న మీరు ఐదు సంవత్సరా లలో 365 రోజులు పనిచేశారు నేను కేవలం సంవత్సరానికి ఆరు రోజులు చొప్పున పని చేసిన కేవలం 30 రోజుల్లో గుంతకల్లు నియోజకవర్గంలో మీసం తిప్పి గెలిచాను అన్న విషయం గుర్తుపెట్టుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశా రు. మీరందరూ ముకుమ్మడిగా వచ్చిన స్థానిక సంస్థల ఎన్నిక లలో కచ్చితంగా కూటమి ప్రభుత్వంలో బలపరిచిన అభ్యర్థులు విజయం సాధిస్తా రని అప్పుడు మా దమ్ము ఏంటో చూపిస్తామని ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండలం టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మరియు మున్సిపల్ కౌన్సిల్ నెంబర్ డాక్టర్ బి.ఎస్ కృష్ణారెడ్డి, టిడిపి అనంతపురం జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు, టిడిపి పట్టణ అధ్యక్షులు ముక్కన్నగారి గుణశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు బండారు రామన్న చౌదరి, టిడిపి నాయకులు ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, తలారి మస్తానప్ప, చికెన్ జగన్నాథ్, గుజిరి మొహమ్మద్ ఖాజా, షేక్ ఫజులు, అంజి, యుగంధర్, హనుమంతు, బిజెపి నాయకులు కొలిమి రామాంజనేయులు, నాగస ముద్రం శ్రీదేవి మరియు గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబుకు మాజీ మంత్రి ముద్రగడ లేఖ

--ప్రధానమంత్రిని మన రాష్ట్రానికి ఎమర్జెన్సీ పెట్టమని అడగండి.
--ప్రతిపక్షాన్ని మీ పదవి కాలం పూర్తయ్యే వరకు జైల్లో పెట్టడానికి ఉపయోగపడుతుంది.
--కాపు కులం మీ మీద ఎంతో కోపంగా ఉన్నా,పవన్ కళ్యాణ్ మీద ప్రేమతో మీకు మద్దతు ఇవ్వడం జరిగింది.
--మీ పాలనలో కాపు కులాన్నే ఎందుకు టార్గెట్ చేస్తున్నారు.
--కాపు కులాన్ని ఈ రాష్ట్రం నుండి వేరే రాష్ట్రానికి కట్టు బట్టలతో పంపించే కార్యక్రమం చేయండి.
--లేఖలో ముద్రగడ ఘాటు వ్యాఖ్యలు



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ఈ మధ్య గాడి తప్పిన మీ రాక్షస పాలనలో దహనకాండ చూస్తుంటే చాలా దుర్మార్గంగా కనిపిస్తుంది.ప్రధానమంత్రిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎమర్జెన్సీ పెట్టమని అడగండి.దీంతో మీ పదవీకాలం పూర్తయ్యే వరకు ప్రతిపక్షాన్ని జైల్లో పెట్టడానికి ఉపయోగపడుతుందని నా బలమైన అభిప్రాయం అని మాజీ మంత్రి,రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, మంత్రి లోకేష్ కు సోమవారం ఘాటుగా లేఖ రాశారు.మాజీ మంత్రులు విడదల రజిని, అంబటి రాంబాబు,జోగి రమేష్ లను ఘోరాతి ఘోరంగా అవమానించడం ఎంతవరకు న్యాయమని,దేశంలో ఏ రాష్ట్రంలో అయినా మీలాంటి పరిపాలన ఉందా అని చంద్రబాబును ముద్రగడ ప్రశ్నించారు.తిరుపతి లడ్డులో నెయ్యిలో కల్తీ జరగలేదని సిబిఐ రిపోర్టు ఇవ్వడంతో మీరు చెప్పింది అబద్ధమని తేలిపోవడం వల్ల ఒక అబద్ధాన్ని కప్పిపుచ్చుకోవడానికి మీరు పడుతున్న పాట్లు అంతా ఇంతా కాదన్నారు.సిబిఐ రిపోర్టు వచ్చిన తర్వాత అయినా సరే మీరు చెప్పింది పొరపాటు అయిందని మీరు చెప్పిఉంటే చాలా బాగుండేదని,మీ గౌరవం ఎంతో పెరిగేదని చంద్రబాబును ఉద్దేశించి అన్నారు.తమరి పరిపాలనలో ఎంతసేపు కాపు కులాన్నే ఎందుకు టార్గెట్ చేస్తున్నారని చంద్రబాబును ప్రశ్నించారు.గతంలో నా కుటుంబాన్ని,ఈరోజు అంబటి రాంబాబు కుటుంబాన్ని అవమానాలకు గురిచేసారు. చేస్తున్నారు.ఇది ఎంతవరకు సబబు అని ముద్రగడ చంద్రబాబును ప్రశ్నించారు. గతంలో ఈ మీకు అధికారం రావడం కోసం ఈ కాపు కులానికి బీసీ రిజర్వేషన్లు ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కాపు కులాన్ని మోసం చేసిన ఘనత మీది కాదా అన్నారు.కాపు కులం మీ మీద ఎంతో కోపంగా ఉన్నప్పటికీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మీద ఉన్న ప్రేమతో మీకు మద్దతు ఇవ్వడం జరిగిందని నా అభిప్రాయమన్నారు.పవన్ కళ్యాణ్ మద్దత్తు ఇవ్వడం వల్లే మీరు జైలులో ఉన్నప్పుడు డీలా పడిపోయిన మీ కార్యకర్తలు రోడ్డుమీదకు వచ్చిన సంగతీ,ఈరోజు మీరు అధికారంలోకి వచ్చిన సంగతి నిజం కాదా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడునుముద్రగడ ప్రశ్నించారు.అయినప్పటికీ ఈ కులం మీద మీరు ఎప్పుడూ రగిలిపోతూనే ఉన్నారు. దయచేసి కాపు కులాన్ని ఈ రాష్ట్రం నుండి వేరే రాష్ట్రానికి కట్టుబట్టలతో పంపించే కార్యక్రమం చేయండని లేఖలో పేర్కొన్నారు.

# మే 1 నుండి కొంతేరులో యూత్ క్లబ్ నాటక పరిషత్ ఆధ్వర్యంలో నాటిక పోటీలు.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఫిబ్రవరి 2.** పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని యలమంచిలి మండలం కొంతేరులో యూత్ క్లబ్ నాటక పరిషత్ 44వ వార్షికోత్సవం పురస్కరించుకుని మే నెల 1వ తేదీ నుండి 3వ తేదీ వరకూ మూడు రోజులపాటు అఖిల భారత స్థాయి నాటిక పోటీలు నిర్వహించనున్నట్టు కొంతేరు యూత్ క్లబ్ నాటక పరిషత్ అధ్యక్షులు అంబటి మురళీకృష్ణ కార్యదర్శి గంటా ముత్యాలరావు (నాయుడు) తెలిపారు. కొంతేరులో స్వర్గీయ పులపర్తి వీరాస్వామి యూత్ క్లబ్ కళామందిరం నందు సోమవారం జరిగిన యూత్ క్లబ్ నాటక పరిషత్ కార్యవర్గ సమావేశంలో అఖిల భారత స్థాయి లో నిర్వహించే నాటిక పోటీలకు సంబంధించిన వివరాలను వారు తెలిపారు యూత్ క్లబ్ నాటక పరి షత్ ఆధ్వర్యంలో జరిగే ఈ నాటిక




పోటీలలో ప్రద ర్శనకు ఎంపిక కాబడి ప్ర దర్శించే ప్రతి నాటికకు 17 వేల116 రూపాయలు నగ దు పారితోషికము మెమెం టో అందచెయ్యటం జరు గుతుందన్నారు. ప్రద ర్శిం చిం చబడిన నాటి కలలో ఉత్తమ ప్రదర్శనకు రూ 15,116 లు ద్వితీయ ఉత్త మ ప్రదర్శనకు 14,116లు ఉత్తమ తృతీయ ప్రదర్శ నకు రూ. 13,116లు నగదు బహుమతి మెమెంటోలు ఇవ్వనున్నట్టు వారు తెలిపారు. వీటితో పాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన న టులకు నగదు బహుమతి, మెమోంటో అందచేస్తామని తెలి పారు. 1971 సంవత్సరం నుండి ప్రతీ ఏటా కొంతేరులో నా టిక పోటీలు నిర్వహించటం జరుగు తున్నదని ఈ ఏడాది ని ర్వహిస్తున్న 44వ వార్షికోత్సవ నాటిక పోటీలను కళా కా రు లు, కళాభిమానులు కొంతేరు పరిసర గ్రామాల ప్రజలు తి లకించి విజయవంతం చెయ్యాలని వారు కోరారు. గౌరవ అధ్యక్షులు పులపర్తి రాజగోపాలరావు ఉపా ధ్యక్షులు బోణం రవిబాబు జక్కంశెట్టి సుబ్రహ్మణ్యం కోశా ధికారి అంబటి నవీన్ చంద్ సమన్వయకర్తలు సహాయ కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో గ్రామాలకు మహర్దశ టిడిపి సీనియర్ నాయకులు కైగాల శ్రీనివాస్



**తాళ్లపూడి, ఫిబ్రవరి 2, ప్రజాజ్యోతి న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి పదంలో నడుస్తున్నాయని వేగేశ్వరపురం టిడిపి సీనియర్ నాయకులు కైగాల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరవు యన్ ఆర్ జి యస్ నిధుల ద్వారా గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేశారని అన్నారు. గతంలో 31 లక్షలతో సిమెంట్ రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు.వేగేశ్వరపురం గ్రామంలో 90 శాతం సిమెంట్ రోడ్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.మిగిలిన 10 శాతం రోడ్లకు అవసరమైన 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని అన్నారు. అదే విధంగా గ్రామంలో డ్రైనేజీలను కూడా త్వరలో నిర్మించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఇందుగుల రామకృష్ణ, వేగేశ్వరపురం గ్రామ టిడిపి అధ్యక్షుడు అంబటి కృష్ణ,వేగేశ్వరపురం జనసేన గ్రామ కమిటీ అధ్యక్షుడు దేవన సత్తిబాబు,కాంట్రాక్టర్ కొమ్ముల పల్లి వెంకట మూర్తి,ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకట్, వీఆర్వో నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## చీకటిలో S.T కాలని వీధి దీపాలు వెలిగేదెప్పుడు?



**పోరుమామిళ్ల, అర్బన్ జనవరి 02(ప్రజా జ్యోతి ప్రతినిధి) :** పోరుమామిళ్ల మండల పరిధిలోని రంగసముద్రం పంచాయతీ ఎా.ఎ కాలని ప్రాంత ప్రజలు గత కొన్ని రోజులుగా అంధకారంలో మగ్గుతున్నారు. ఇక్కడి వీధి దీపాలు పూర్తిగా పనిచేయకపోవడంతో స్థానికులు రాత్రి వేళల్లో బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు.ప్రజల ఇబ్బందులు వీధి దీపాలు లేకపోవడంతో చీకటిని ఆసరాగా చేసుకుని అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉందని మహిళలు, వృద్ధులు ఆందోళన చెందుతున్నారు.ప్రమాదాల భయం రోడ్లు సరిగ్గా కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు అడుగు బయట పెట్టాలంటే భయపడుతున్నారు.పాముల భయం ఈ ప్రాంతంలో పొదలు ఎక్కువగా ఉండటంతో, చీకటి కారణంగా పాములు, తేళ్లు వంటి విషకీటకాల భయం పొంచి ఉందని స్థానికులు వాపోతున్నారు.అధికారుల నిర్లక్ష్యం పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని ఎా.ఎ కాలని నివాసితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి, యుద్ధ ప్రాతిపదికన వీధి దీపాలకు మరమ్మతులు చేయించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యం వీడి తమ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపిన పోలీస్,రెవెన్యూ శాఖ

చింతలగూడెం శివారులో రాంపు రహదారికి దిగ్బంధనం
లారీలు,ట్రాక్టర్లకు అడ్డుగా జేసీబీలతో భారీ గోతుల తవ్వకం
నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాల సీజ్,క్రిమినల్ కేసులు తప్పవు
ఎటపాక ఎస్సై అప్పలరాజు హెచ్చరిక



**ఎటపాక, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలంలో యథేచ్ఛగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు పోలీస్ మరియు రెవెన్యూ శాఖలు నడుం బిగించాయి.సోమవారం ఎటపాక ఎస్సై జి.అప్పలరాజు ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బందితో కలిసి సంయుక్తంగా మెరుపు దాడులు నిర్వహించారు.చింతలగూడెం గ్రామ శివారులోని ఇసుక రాంపూకు వెళ్లే రహదారిని అధికారులు పూర్తిగా దిగ్బంధించారు.అక్రమంగా ఇసుకను తరలించే లారీలు, ట్రాక్టర్లు రాకుండా ఉండేందుకు రహదారికి అడ్డంగా జెసిబిలతో పెద్ద పెద్ద గోతులను తవ్వించారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తే వాహనాలను సీజ్ చేయడమే కాకుండా,సంబంధిత వ్యక్తులపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ,"ప్రభుత్వ సంపదను కొల్లగొడితే సహించేది లేదు అని.నిరంతరం నిఘా ఉంచుతాం."అని ఎస్సై హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎటపాక రెవెన్యూ ఇన్స్పెక్టర్ సందీప్, విఆర్వో రామ్మూర్తి, వీఆర్ఏ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.అధికారుల ఈ చర్యతో ఇసుక మాఫియా గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

## నాగులకుంట్ల రైతు సేవా కేంద్రం వద్ద యూరియా కోసం రైతుల పడిగాపులు

పట్టించుకోని అధికారులు!



**పోరుమామిళ్ల, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** వైఎస్ఆర్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలం నాగులకుంట్ల గ్రామ రైతు సేవా కేంద్రం (=దీఖ) వద్ద యూరియా కొరత తీవ్ర రూపం దాల్చింది. సాగు పనులు ముమ్మరంగా సాగుతున్న తరుణంలో, యూరియా కోసం రైతులు తెల్లవారుజాము నుండే కేంద్రం వద్ద క్యూ కడుతున్నారు. గంటల తరబడి వేచి చూసినా ఆశించిన స్థాయిలో ఎరువులు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు బస్తాలతో ఏం సరిపోతుంది? ప్రస్తుతం అందుబాటులో ఉన్న నిల్వలను దృష్టిలో ఉంచుకుని, అధికారులు ఒక్కో రైతుకు కేవలం రెండు బస్తాల యూరియా మాత్రమే పంపిణీ చేస్తున్నారు. "ఎకరాల కొద్దీ సాగు చేస్తున్న మాకు ఈ రెండు బస్తాలు ఏ మూలకు సరిపోతాయి?" అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఎరువుల కోసం పనులన్నీ వదులుకుని వస్తే, అరకొర బస్తాలతో చేతులు దులుపుకోవడం ఏంటని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజవర్గం ప్రజా జ్యోతి విలేకర్,,: బి ఎస్ వి ప్రసాద్శంఖవరం మండలం :** పెద్దమల్లాపూరం గ్రామానికి చెందిన సోమరాజు ఇటీవల స్వర్గస్తులైనారు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియ జేసిన శంకవరం మండలం ఎంపీపీ అయినటువంటి పర్వతబిగుర్రాజు (రాజబాబు) మరి తనయుడు పర్వత మీకు కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఈగల అప్పారావు ,సర్పంచ్ చెంచుబాబు ,మాజీ ఎంపీటీసీ నాగేశ్వరావు ,ఎంపీటీసీ గుట్టుత్తి నాగేశ్వరావు ,హరి ,నాయకులు పాల్గొన్నారు.

## అధికారుల పర్యవేక్షణలో వేగేశ్వరపురం ఎత్తిపోతల పథకం



**తాళ్లపూడి, ఫిబ్రవరి 2,ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం ఎత్తిపోతల పథకం విషయంలో 2020 స్పెషల్ ఆఫీసర్ గా డి. దుర్గా గురవయ్య ను అప్పటి ప్రభుత్వం నియమించింది. కాని అప్పటి అధ్యక్షులు కైగాల రాంబాబు 41 జీవోను తిరస్కరిస్తూ కోర్టులో స్టే తెచ్చుకున్నారని దానికి కారణంగా ఇప్పటివరకు ఆయన కొనసాగారని ఈ ఈ గురవయ్య తెలిపారు. ఇక్కడ మేనేజ్మెంట్ లో అవక తవకలు జరిగినట్లు ఆయకట్టు రైతులు అధికారులకి మరియు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో అవకతవకలపై ఎంక్వయిరీ చేసి రైతుల ఫిర్యాదు మేరకు కైగాల రాంబాబుకు నోటీసులు జారీ చేసినా ఆయన నోటీసును తిరస్కరించిన కారణంగా ఏపీఎస్ఐడిసి ఎండి ఆదేశాలు మరియు ఎమ్మెల్యే సూచనలు మేరకు స్పెషల్ అధికారిగా చార్జ్ తీసుకోవడం జరిగిందని ఈ ఈ గురవయ్య తెలిపారు. ఆయకట్టు రైతులకు నీటి సరఫరా విషయంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా లస్కరు లేదా ఏ ఈ లకు తెలియపరచవచ్చునని అన్నారు. పాత కమిటీ రద్దుచేసి నూతన కమిటీని నియమించే వరకు అధికారుల పర్యవేక్షణలో వేగేశ్వరపురం పంపింగ్ స్కీం నడుస్తుందని అన్నారు

## తహసిల్దార్ ను సన్మానిస్తున్న పిఆర్టియు నాయకులు



**చాగలమర్రి ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి న్యూస్ :** చాగలమర్రి తహసిల్దార్ విజయ్ కుమార్ రిపబ్లిక్ డే నాడు ఉత్తమ తహసిల్దార్ గా అవార్డు అందుకోవడంతో చాగలమర్రి పిఆర్టియు సభ్యులు సోమవారం సన్మానించడం జరిగింది. పిఆర్టియు రాష్ట్ర కౌన్సిలర్ బి రవీంద్రారెడ్డి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి బి మౌలాలి జి ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో సంఘ సీనియర్ నాయకులు డి నారాయణ మూర్తి రవి ప్రకాశ్ రెడ్డి హరిహరనాథరెడ్డి రవిశంకర్ రెడ్డి సుబ్రహ్మణ్యము దాదా పీర్ మురళీమోహన్ రెడ్డి షాకీర్ విజయభాస్కర్ రెడ్డి జిల్లా నాయకులు ఎస్ఎం భాష సహదేవ రెడ్డి దస్తగిరి రామకృష్ణ మహబూబ్ బాషా నరసింహారెడ్డి శివరామకృష్ణ మహేంద్ర మండల నాయకులు జైలాబుద్ధిన్,అహ్మద్ షరీఫ్, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు పట్టణ సచివాలయాలలో అర్జీలు అందించిన సిపిఎం పార్టీ



**ఆత్మకూరు ఫిబ్రవరి 02,ప్రజా జ్యోతి:** ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని అలాగే కార్మికులకు ఇబ్బందిగా ఉండే లేబర్ కోడ్స్ రద్దు పరచాలని కోరుతూ ఆత్మకూర్ పట్నంలోని సచివాలయాలలో వినతి పత్రాలు సమర్పించిన ఆత్మకూరు సిపిఎం పార్టీ నేతలు.సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొపోప్పులు డేవిడ్ రాజు ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు సచివాలయాల కార్యదర్శులకు వినతిపత్రం అందించారు.. పట్టణంలోని ఎంపీడీవో ఆఫీస్ వద్ద ఉన్న సచివాలయము, ఏ సి ఎస్ ఆర్ కాలనీ సచివాలయాలలో అర్జీలు అందించారు.39 లేబర్ కోడ్స్ లను కొనసాగించాలని, అలాగే నూతనంగా తెచ్చిన రాంజీ ఉపాధి హామీ పథకాన్ని రద్దుపరిచి పాత విధానాన్ని కొనసాగించాలని వీరు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డేవిడ్ రాజు తోపాటు ఐద్వా మహిళా నాయకురాలు గుల్జార్ బేగం, పార్టీ నేతలు నరసింహులు, రమణయ్య, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.కోట ఆర్టీసీ డిపో బస్ డ్రైవర్లు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు.

ఎస్ కోట డిపో ఆర్టీసీ మేనేజర్ సుదర్శన్ రావు హెచ్చరిక.



**అనంతగిరి మండలం. ఫిబ్రవరి 2. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.:** అల్లూరి సీతా రామరాజు జిల్లా. అనంతగిరి మండల పరిధి చిలకల గేడ్డ. కాశీపట్నం.దమ్ముకు బొర్రా జంక్ష న్. అనంతగిరి. వంటి ప్రధాన రహదారి బస్ స్టాప్లవద్ద విజయనగరంజిల్లా. ఎస్ కోట మం డలం ఎస్ కోట ఏపీ.ఎస్. ఆర్టీసీడిపో ఆర్టీసీ బస్సుల కొందరు డ్రైవర్లు బస్సులు నిలుపుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రెండు రోజుల క్రితం వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రయాణికులు స్థానిక ప్రజలు ఉద్యోగులు ఎస్.కోట డిపో మేనేజర్కు ఫిర్యాదు చేయడంతో. స్పందించిన మేనేజర్ సుదర్శన్ రావు. సోమవారం నాడు మండల కేంద్రమైన అనంతగిరి విచ్చేసి అనంతగిరి బస్టాప్ వద్ద బహిరంగ విచారణ చేపట్టారు. విచారణ విష యం తెలుసుకున్న స్థానిక ప్రజానీకం. ప్రయాణికులు.వివిధ వర్గాలకు చెందిన ఉద్యోగులు మేనేజర్ ను కలిసి వాస్తవాలు వెల్లడించినట్లు అధికారి పత్రిక విలేఖలు తెలిపారు.విధి నిర్వహణలో బస్ డ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చ రించారు.ప్రతి బస్ డ్రైవర్ నిబంధనలను పాటించాలని ప్రయాణికులకు ఎటువంటి ఆటం కం కలగకుండా వ్యవహరించాలని ఆయన కోరారు.


## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రోన్ పైలెట్ ట్రైనింగ్, భూసార పరీక్ష పై శిక్షణ"కార్యక్రమం






**చింతూరు ఫిబ్రవరి 2 ప్రజాజ్యోతి :** పీఎం – ఉష ఆర్థిక సహకారంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాజమండ్రి ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ సంయుక్తంగా సోమవారం డ్రోన్ పైలెట్ ట్రైనింగ్, భూసార పరీక్ష పై శిక్షణా కార్యక్రమం ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం తెలియజేశారు. ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భూమి ఎప్పటికీ అంతుచిక్కని ఒక గోళం, అందులో ఎన్ని విచిత్రాలు దాగి ఉన్నాయో ఎవరికి అంత పూర్తిగా తెలియదు. పంటలు పండించే వారికి భూసారం గురించి మాత్రం అవగాహన ఉంటుంది. ఏ నెలలో ఏ పంట పండుతుంది, ఎప్పుడు ఏ పంట వేయలో వారికి స్పష్టమైన అవగాహన ఉంటుంది. దీనికి తోడు భూసార పరీక్షలు పూర్తిగా అందుబాటులోకి వచ్చిన తరువాత నేలలో సారం ఎంత ఉందో ఏ పంట వేస్తే మంచి దిగుబడులు వస్తాయో తెలుసుకోవడానికి ఈ భూసార పరీక్షలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ నుండి విచ్చేసిన సీఈవో కె.మల్లికార్జున రావు, జోనల్ మేజర్ కె.అనిల్ కుమార్, మేనేజర్ ఎస్.అన్వేష్, ట్రైనర్స్ వినీల, దుర్గాప్రసాద్ లు మాట్లాడుతూ డ్రోన్ సాంకేతికత పై అవగాహన కలిగి ఉండి ఈ సర్టిఫికెట్ తో భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని, ఇటీవల కాలంలో రైతులు పొలంలో పురుగు మందులు ఎక్కువగా వినియోగిస్తున్నారు, దీనివలన పంట నష్టపోయే అవకాశముందన్నారు.భూసార పరీక్షలు చేయుట వలన ఖచ్చితమైన దిగుబడి ఫలితాలు అందిపుచ్చుకోవచ్చునన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎమ్. శేఖర్ మాట్లాడుతూ ఐదు రోజుల డ్రోన్ భూసార పరీక్షల శిక్షణ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డా. కె. శకుంతల, జి. సాయికుమార్, ఆర్. మౌనిక, ఎన్. ఆనంద్, కె. కీర్తి, లక్ష్మి ప్రశన్న, తదితర అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తెదేపా నాయకులు,కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి



**ఫిబ్రవరి 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** స్థానిక కొర్రపాడు రోడ్డులోని ఎస్ కే ఎస్ సి డిగ్రీ కళాశాల నందు ప్రొద్దుటూరు మున్సిపాలిటీలోని ప్రతి వార్డు లోని నాయకులతో,కార్యకర్తలతో సమావేశమైన తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ ఇప్పటినుండి ప్రతి ఒక్క కార్యకర్త స్థానిక సంస్థలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులు,సంక్షేమం ప్రతి వార్డులోని ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని తెలియజేశారు.ప్రతి వార్డులోని సమస్యలను ప్రజల దగ్గరికి వెళ్లి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్,రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ హుస్సేన్,కడప జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వై.యస్ జబీబుల్లా,మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్,మున్సిపల్ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,నాయకులు,కార్యకర్తలు,నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 ఉద్యోగం సాధించిన పాఠశాల పూర్వపు విద్యార్థినికి ఘన సన్మానం.




**రుద్రవరం ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి న్యూస్ :** గ్రూప్ 2 పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఏ ఎస్ ఓ గా ఉద్యోగం సాధించిన పూర్వపు విద్యార్థి విజయలక్ష్మి కి ఘన సన్మానం జరిగింది. సోమవారం మండలం లోని ఎల్లా వత్తుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో హెడ్మాస్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ పూర్వపు విద్యార్థి విజయలక్ష్మి ఎల్లా వత్తుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు చదివి గ్రూప్ 2 పరీక్ష ఫలితాలలో ఉత్తీర్ణత సాధించి ఫారెస్ట్ (ఏఎస్ఓ) అసిస్టెంట్ సెక్షన్ అధికారిగా అర్హత సాధించి నందుకు సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక ఉపసంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్, రేంజ్ ఆఫీసర్ ఉదయదీప్, సెక్షన్ ఆఫీసర్ కిషోర్, సర్పంచ్ చంద్రమోహన్, బీట్ ఆఫీసర్ రామారావు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పునరుద్ధరించాలని సదస్సు



**అనంతసాగరం ఫిబ్రవరి 02,ప్రజా జ్యోతి:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విబి జీ రాశీ జీ స్కీం రద్దు చేయాలని పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పునరుద్ధరించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం మరియు సీఐటీయూ ఆధ్వర్యంలో సదస్సు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగల పుల్లయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు, పేద రైతులకు ఇతర వృత్తిదారులకు పని కల్పించి ఆకలి చావుల నివారణకు గ్రామాల్లో వలసలు తగ్గించడానికి 2005 సంవత్సరంలో సిపిఎం పార్టీ మరియు వామపక్షా పార్టీలు మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ చట్టం చేయాలని యూపీఏ ప్రభుత్వం మీద ఒత్తిడి చేసి పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం తీసుకుని వచ్చిందన్నారు. ఇప్పుడు ఆ చట్టం రద్దు చేసి దాని స్థానంలో మోడీ ప్రభుత్వం కొత్తగా "విబి జీ రామ్ జీ" స్కీం తీసుకొని వచ్చిందని అన్నారు.కొత్త వచ్చిన స్కీం ఉపాధి హక్కును దెబ్బతీసే విధంగా ఉన్నదని అన్నారు.పాత ఉపాధి హామీ చట్టంలో కేంద్ర ప్రభుత్వం 90% నిధులు ఇస్తే, రాష్ట్రాలు 10% నిధులు భరాయించేవి కానీ ఈ కొత్త స్కీం లో 60 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు 40శాతం రాష్ట్రాల నిధులు కేటాయించాలని చెప్పడం జరిగిందనీ అన్నారు. అంటే ఇప్పటికే అప్పుల్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకానికి నిధులు కేటాయించలేవు అంతేకాదు ఏదైనా రాష్ట్రాలునిధులు లేక పెట్టక పోతే కేంద్రం ప్రభుత్వం నిధులు ఇవ్వదు. ఆ విధంగా ఈ పథకాన్ని క్రమేపి ఎత్తివేసే దురుద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తెచ్చిందన్నారు. వందరోజుల పనికి బదులు 125 రోజులు పెంచామని ప్రచారం చేస్తున్నారు తప్ప సంవత్సరంలో 60 రోజులు పనుల నిలుపుదల చేయాలని ఈ స్కీమ్ లో ఉందని ఇది ప్రజలకు చెప్పడం లేదన్నారు. 2005 మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టంలో అడిగిన వారందరికీ పనులు కల్పించాలని ఉన్నది, కానీ ఈ కొత్త చట్టంలో పని హక్కు లేదు .కేంద్ర ప్రభుత్వం కేటాయించే నిధుల కంటే ఎక్కువ ఖర్చు అయితే ఆ భారాన్ని రాష్ట్రాలే భరించాలి అందువల్ల ఆర్థిక భారంతో అప్పుల్లో ఉన్న రాష్ట్రాలు ఈ పథకాన్ని అమలు చేయలేవు,ఇటువంటి దుర్మార్గ పథకాన్ని రాష్ట్రం లో ఉండే అధికార పక్షం అయిన తెలుగుదేశం, జనసేన, ప్రధాన ప్రతిపక్ష వైసిపి పార్టీలు కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా ఆమోదించడం సిగ్గుచేటు అన్నారు. ప్రజలకు ద్రోహం చేసే ఈ పథకాన్ని రద్దుచేసి పాత ఉపాధి హామీ గ్రామీణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ అన్వర్ బాషా,సీఐటీయూ మండల అధ్యక్షుడు మీరా మొహిద్దిన్, జక్రయ్య,సీఐటీయూ నాయకులు సునీత,నాగమణి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కార్యదర్శులు రమణయ్య, నాగులూరు వెంకటేష్ మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 7న ఎమ్మిగనూరు కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాక

ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు

రాజ ముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహణ

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ,



**ఎమ్మిగనూరు ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి) :–** ఫిబ్రవరి 7వ తేదీన ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు.సోమవారం కలుగొట్ల గ్రామంలో కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్గారు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి, ఆదోని సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, అలాగే సంబంధిత శాఖల అధికారులతో కలిసి సీఎం పర్యటనకు సంబంధించిన హెలిప్యాడ్, ప్రజా వేదిక, రైతులతో ముఖాముఖి కార్యక్రమాల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ... ఫిబ్రవరి 7వ తేదీన కలుగొట్ల గ్రామంలో నిర్వహించనున్న పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా వేదిక కార్యక్రమం, రైతుల పొలాల పరిశీలన, తదితర కార్యక్రమాలు జరగనున్నాయని, కార్యక్రమాలన్నీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, డిఎంహెచ్వో భాస్కర్, ఆర్ అండ్ బి ఎస్. ఇ. మహేశ్వర్ రెడ్డి, డి పి ఓ భాస్కర్, డిఎస్ఓ రాజా రఘువీర్, ఏ డీ సర్వే మణికన్నన్, జేడీ అగ్రికల్చర్ వరలక్ష్మి, తహసీల్దార్ శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు కు రెగ్యులర్ తహసిల్దార్ నియమించాలి

అవినీతి,అక్రమాలకు,దోపిడికి కేరాఫ్ అడ్రస్ తాహసిల్దార్ కార్యాలయం

కబ్జాల నుండి పేదల స్థలాలను కాపాడాలనీ ధర్నా:సిపిఐ




**ఎమ్మిగనూరుఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి):** ఎమ్మిగనూరు కు రెగ్యులర్ తహసిల్దార్ లేక ఆ కార్యాలయం అవినీతి, దోపిడీ,అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న తెలిపారు.సోమవారం రోజున సిపిఐ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరుకు రెగ్యులర్ తాహసిల్దార్ ను నియమించాలని, పట్టణంలో పేదల స్థలాలలు కబ్జాకు గురి కాకుండా కాపాడాలంటూ ఎంపీడీవో కార్యాలయం నుండి సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టి అనంతరం సోమప్ప సర్కిల్లో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కార్యదర్శి జి. రంగన్న,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమయుల్లా,సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణ మరియు మండలానికి సంబంధించి రెగ్యులర్ తహసిల్దార్ లేక ఇన్చార్జి తహసిల్దార్ ను నియమించి పరిపాలన కొనసాగించడం చాలా దురదృష్టకరమని, ఇన్చార్జి ఉండడం పెద్దగా ఒరిగేది ఏం లేదని,ప్రజలు వారి అవసరాలకు నిమిత్తం కార్యాలయానికి వస్తే కనీసం సంతకాలు చేయడానికి కూడా అధికారులు స్పందించడం లేదని వారు తెలిపారు అవినీతి రాజమేలుతున్న తాహసిల్దార్ కార్యాలయం పట్టణంలో గతంలో ఇచ్చిన ప్రభుత్వ స్థలాలను కొందరు అమ్ముకుంటున్నారనీ,పట్టా మార్పునకు రూ.20 వేల నుంచి రూ.50వేల వరకు తీసుకుంటున్నారనీ ,ఇటీవల పట్టా మార్పునకు ఓ నిరుపేద వెళ్తే రూ.20వేలు డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వకపోవడంతో నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారు.చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకొని విలువైన ఇంటి స్థలాలు, భూము భూముల వివరాలు తప్పుగా నమోదు చేయడం, మార్చడం వంటి ప్రక్రియ గుట్టుగా సాగుతోంది. వీటిని సరి చేయా లంటే విలువను బట్టి వేల నుంచి లక్షల వరకు వసూలు చేయడం జరుగుతుందని రైతులు వారు ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది భూ మార్పుల వల్ల పట్టణంలో ఖాళీ స్థలాలు ఉన్నా.. ముఖ్యంగా మధ్యతరగతి, నిరుపే దలు ఆందోళనకు గురవుతున్నారు.గ్రామాల్లో వీఆ ర్వోలు అందుబాటులో ఉండరు. సమావేశాలని, శిక్షణ అని మండల కార్యాలయంలోనే అధికంగా ఉంటారు. పనుల నిమిత్తం వచ్చే వారికి బిజీగా ఉన్నామని పని చేయకుండా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారు. కార్యాలయం పని సమయం ముగిసిన తర్వాతనే చేయి తడిపిన వారికి పనులు చేస్తారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.దొర్లిన తప్పులను సరి చేసేందుకు సర్వేయర్లు భూమి విస్తీర్ణం, విలువను బట్టి రూ.10వేల నుంచి రూ.30వేల వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెలువడుతు న్నాయి. వీఆర్వోలు కొందరు రాజకీయంగా పైరవీలు చేస్తూ ప్రతి పనికి రైతులు, లబ్దిదారుల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. దాదాపు రెండు సంవత్స రాల క్రితం ఏసీబీ దాడుల్లో కార్యాలయంలో నగదు తీసు కుంటూ ఇద్దరు సిబ్బంది పట్టుబడినా అవినీతి తగ్గడం లేదన్న వారు ఆవేదన వ్యక్తం చేశారు.పట్టణంలో పేదల స్థలాలు కబ్జాల నుండి కాపాడాలని గతంలో ఎప్పుడు లేకుండా కూటమి ప్రభుత్వంలో కబ్జాలు అధికమయ్యాయని కాబట్టి తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి కబ్జాదారుల కొరలు పీకాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాజీవ్, సిపిఐ నాయకులు దాదావలి, మల్లికార్జున గౌడ్,బిజి విరుపాక్షి, బీపీ వెంకటేష్, మాలిక్,కాజా,తిమ్మ గురుడు, విజయేంద్ర, హనుమంతు,ఇస్మాయిల్,నరసింహులు, వెంకటేష్, ఆంజనేయ, నరసప్,రఫీక్,నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎంజిఎన్ఆర్ఇజిఎ పరిరక్షణ యాత్రను ప్రారంభించిన ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల

కార్యక్రమంలో పాల్గొన్న ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్




**ఫిబ్రవరి 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** 2006 ఫిబ్రవరి 2న ఇదే గ్రామ వేదికగా ప్రారంభమైన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఏపీ సీసీ చీఫ్ వైయస్ షర్మిల గుర్తు చేశారు. ఆనాడు ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని పరిశీలించిన అనంతరం ఉపాధి హామీ శ్రామికులతో ఆమె ముఖాముఖి నిర్వహించారు. వైఎస్ షర్మిల మాట్లాడుతూ, వైఎస్ రాజశేఖర రెడ్డి నిజమైన ప్రజానాయకుడని, కేవలం ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ప్రజలకు అవసరమైన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, రుణమాఫీ, ఉచిత కరెంటు వంటి కీలక సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. అనంతపురం అప్పట్లో కరువు జిల్లాగా ఉండటంతో దేశంలో తొలిసారి ఇక్కడే ఎంజిఎన్ఆర్ఇజిఎ పథకాన్ని ప్రారంభించడం వైఎస్ఆర్ దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఉపాధి హామీ పథకం గ్రామాల్లో పండుగలా సాగిందని, చేసిన పనికి వేతనాలు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన ఘనత వైఎస్ఆర్కే దక్కుతుందని చెప్పారు. ఇతర రాష్ట్రాలు, విదేశాలు కూడా ఈ పథకాన్ని ఆదర్శంగా తీసుకున్నాయని, అనేక విశ్వవిద్యాలయాలు మన్రేగా పై అధ్యయనాలు చేశాయని గుర్తు చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచిందని వైఎస్ షర్మిల విమర్శించారు. గతంలో 100 రోజులు పక్కాగా పని ఉండేదని, ఇప్పుడు 50 రోజులు కూడా ఇవ్వడం గగనంగా మారిందన్నారు. ఏటా లక్షలాది కార్డులు రద్దు చేస్తూ శ్రామికులను ఉపాధి నుంచి దూరం చేస్తున్నారని ఆరోపిం చారు. గ్రామ్ జీ చట్టం పేరుతో రాష్ట్రాలపై 40 శాతం నిధుల భారం మోపుతూ కేంద్రం కుట్ర చేస్తోందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం ఇప్పటికే భారీ అప్పుల్లో ఉండగా మరో భారం మోపడం అన్యాయమని, ఈ పథకానికి మద్దతు ఇవ్వడం దుర్మార్గమని చంద్రబాబును విమర్శించారు. పథకాన్ని పునరుద్ధరించేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రజలంతా పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిస్తూ, ఈ లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని వైఎస్ షర్మిల తెలిపారు.

# చిత్తడి నేలల పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం





**రుద్రవరం ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి న్యూస్ :** చిత్తడి నేలల పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిచినట్టు రేంజ్ ఆఫీసర్ ముర్తుజావలి తెలిపారు. సోమవారం డిడి పిటి,అనురాగ్ మీనా నంద్యాల వారి ఉత్తర్వుల మేరకు ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని పురస్కరించుకొని లితడి భూములు మరియు సాంప్రదాయ జ్ఞానం: సాంస్కృతిక వారసత్వాన్ని జరుపుకోవడం" అనే ఇతివృత్తంతో అవగాహన కార్యక్రమం జరుపుకున్నారు. సబ్ డి ఎఫ్ శ్రీనివాస్ రెడ్డి జెడ్.పి.హెచ్ స్కూల్ హెడ్ మాస్టర్ వారి సమక్షంలో అహోబిలం జెడ్.పి.హెచ్ స్కూల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఇందులో భాగముగా రేంజిఆఫీసర్ ముర్తుజావలి మాట్లాడుతూ విద్యార్థులకి రామ్సర్ కన్వెన్షన్ మరియు చిత్తడి నేలల పరిరక్షణ గురించి వాటి ఆవశ్యకత, ప్రాముఖ్యత మరియు చిత్తడి నేలల ప్రభావం గురించి వివరించడం జరిగింది మరియు అటవీ పర్యావరణ వ్యవస్థలో నీటి సేకరణ నిర్మాణాల గురించి కూడా వివరించడం జరిగింది పర్యావరణ వ్యవస్థలో చిత్తడి నేలలు కిడ్నీ లుగా ను, అటవీ ఆవరణ వ్యవస్థ ఊపిరితిత్తులు గాని వ్యవహరించి జీవకోటికి ఎంతో మేలుకలిగిస్తాయని పేర్కొన్నారు. . తరువాత నూతల సెక్షన్ లోని నూతల నార్త్ బీట్ లోని గండ్లేరు రిజర్వాయర్ లో విద్యార్థులకు విద్యా టూర్ నిర్వహించి నల్లమల ప్రాంతంలోని వృక్షజాలం మరియు జంతుజాలం ??మరియు అటవీ అగ్నిప్రమాదాల నిర్వహణ, వేసవి కాలంలో అగ్ని ప్రమాదాల నివారణ కార్యకలాపాల గురించి వివరించారు. ఇందులో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి సెక్షన్ ఆఫీసర్లు మక్తర్ బాషా, రామకృష్ణ, రాణమ్మ, బీట్ ఆఫీసర్లు నాగ హుస్సేన్, సురేంద్ర గౌడ్, నరసింహ రెడ్డి, జేమ్స్ పాల్ మరియు రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాంబాబు దిష్టిబొమ్మ దహనం -- గుడిబండలో నిరసన

## వైసీపీ భవిష్యత్తు నామరూపాలు లేకుండా పోతుంది -- టీడీపీ హెచ్చరిక




**మడకశిర, (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 2: మడకశిర ఇన్చార్జ్**

గుడిబండ మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసనగా ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రాన్ని ప్రపంచం వైపు చూసేలా సీఎం చంద్రబాబు పాలన సాగుతోందని, ప్రధాని మోదీ సహా అంతర్జాతీయ నాయకులు ఆయనను ఆదర్శంగా చూస్తున్నారని పేర్కొన్నారు. ఈ తరుణంలో అంబటి రాంబాబు అసభ్య పదజాలంతో రాజకీయాలను కలుషితం చేస్తూ, ఒక ఆంబోతులా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. "ఈ పద్ధతి మార్చుకోకపోతే అంబటి రాంబాబును రాజకీయాల నుంచి బహిష్కరించాలి.రాజకీయాలు వదిలి ఇంట్లో మసాజ్‌లు చేయించుకోవడం ఆయనకు ఉత్తమం" అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రజలు గత ఎన్నికల్లో వైసీపీని 11 సీట్లకు పరిమితం చేసినా, నాయకుల ప్రవర్తనలో మార్పు రాలేదని, ఇదే కొనసాగితే భవిష్యత్తులో పార్టీ నామరూపాలు లేకుండా పోతుందని హెచ్చరించారు.అదేవిధంగా, గుడిబండ వైసీపీ నాయకులు అభివృద్ధి జరగలేదని చేస్తున్న ఆరోపణలను ఖండిస్తూ, మడకశిర నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతోందని తెలుగుదేశం నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గుడిబండ మండల అధ్యక్షులు లక్ష్మీ నరసప్ప, సింగల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప, జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షులు దుర్గేష్, లాయర్ శివకుమార్, క్లస్టర్ ఇంచార్జ్ చిత్ర శేఖర్, బుదిపల్లి జయ రామప్ప, మాజీ ఎంపీటీసీలు భోజరాజు, ప్రకాష్, వెంకటేష్, రాజన్న, మాజీ సర్పంచ్ నారాయణప్ప, బాదేపల్లప్ప, కరికర స్వామి, జనసేన మండల అధ్యక్షులు మంజునాథ్, నాగరాజ్, జయన్న, జగదీష్, జంబులబండ బంగి భగవాన్, వరప్రసాద్, జానీ, గంగాధర్, జయన్న, శ్రీరామప్ప, రామంజి, నాగరాజ్, ఫీల్డ్ అసిస్టెంట్లు, గుడిబండ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంజన్నను దర్శించుకున్న మాజీ ఎంపి.తలారి రంగయ్య.

## అపిలేపల్లి శ్రీ బొబ్బుల కుంట ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రతేక పూజలు.



**కళ్యాణదుర్గం డివిజన్ ఇంఛార్జి: ఫిబ్రవరి 2,(ప్రజా జ్యోతి). :** నేడు కుందుర్పి మండలం అపిలేపల్లి గ్రామంలో ప్రతి ఏటా మాఘా మాసంలో శ్రీశ్రీశ్రీ బొబ్బిలకుంట ఆంజనేయస్వామి రథోత్సవం ఆనవాయితీగా భక్తిశ్రద్ధలతో,జాతర మహోత్సవాలు అట్టహాసంగా జరుగుతాయి.ఈ క్రమంలో భాగంగా జాతర మహోత్సవానికి,అనంతపురం మాజీ పార్లమెంట్ సభ్యులు,కళ్యాణదుర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త,డాక్టర్ తలారి రంగయ్య ముఖ్య అతిథులుగా విచ్చేసి,స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది.ఆలయానికి విచ్చేసిన రంగయ్యకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు.అనంతరం సాంప్రదాయబద్ధంగా ఆలయ పూజారుల సమక్షంలో ప్రతేక పూజలు నిర్వహించారు.అనంతరం పార్టీ నాయకులు,జానంపల్లి ఆంజనేయులు,వారి ఆహ్వానం మేరకు,వారి ఇంటికి వెళ్లి భోజనం చేసి అనంతరం కుందుర్పి మండలంలోని,పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలతో రంగయ్య మాట్లాడుతూ,స్వామివారి కృపతో అందరూ సుఖసంతోషాలతో,సిరి సంపదలతో ఎదగాలని అదే విధంగా నియోజకవర్గ ప్రజలందరికీ స్వామివారి దీవెనలతో మంచి వర్షాలు కురిసి,రైతులందరూ మంచి వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని కోరారు.మరియు గ్రామాలలో పార్టీని సంస్థగతంగా,వార్డ్ స్థాయి నుండి ,బలోపేతానికి ప్రతి నాయకుడు,ప్రతీ కార్యకర్త,సమిష్టిగా పనిచేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,ఆసినా అత్తావుల్లా,పట్టణ కన్వీనర్,సుదీర్,మండల కన్వీనర్,గోళ్ళ సూర్య నారాయణ,మాజీ మార్కెట్ యార్డ్,చేర్మెన్ దొడగట్ట నారాయణ,బ్రహ్మసముద్రం మండల కన్వీనర్,పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, కుందిర్పి మండల ఎంపీపీ,కమల నాగరాజు,వైస్ ఎంపీపీ,భీమ్ రెడ్డి,మాజీ వాల్మీకి స్టేట్ డైరెక్టర్,పాలక్షి,మండల ఉపాధ్యక్షలు,మఠం భీమప్ప,బొమ్మాలింగ, జెసిఎస్.మండల కన్వీనర్. రాము,కో–ఆఫ్ షన్ సభ్యులు,ముజి ఉల్లా,సర్పం చులు,గంగాధర, బొమ్మయ్య, వెంకటేష్, ఎంపీటీసీ సభ్యులు,బసవరాజు,వివిధ విభాగల అధ్యక్షులు,శ్రీ నివాసులు ,బాబు, నాగలక్ష్మి,మర్రిస్వామి పార్టీ నాయకులు,సోమశేఖర్,రైతు విభాగం,అధ్యక్షులు మంజు నాథ్ ,గ్రామ కమిటీ కన్వీనర్,రవి,పార్టీ సీనియర్ నాయుకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రాపాక గ్రామంలో సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**పొందూరు మండలం రాపాక గ్రామంలో ముళ్ళు అప్పల సూరమ్మ కుటుంబం అనారోగ్యం తో బాధపడుతుండటంతో టిడిపి తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు ఈ సమస్యను ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కు మంజూరు అయ్యేలా చొరవ చేపట్టారు. ఈ మేరకు నియోజకవర్గం ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ సతీమణి,పొందూరు మండల మాజీ ఎంపీపీ కూన ప్రమీల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 41000 సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలకు కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా నిలుస్తుందన్నారు. కష్ట సమయంలో ఆపదలో ఉన్నవారికి అర్ధిక చేయూతను ఇచ్చేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్,పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు వండాన మురళీ, కూటమి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు .

# శివ పార్వతుల పల్లకి సేవలో మార్మోగిన శివనామ స్మరణ.



**చాగలమర్రి ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి న్యూస్ :** చాగలమర్రి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శివ స్వాముల ఆధ్వర్యములో శివ పార్వతుల పల్లకి ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆలయ అధ్యక్షుడు వీరంరెడ్డి విజయభాస్కర్ రెడ్డి నేతృత్వంలో ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది.ఆలయ పూజారి నాగభూషణం అర్చకత్వంలో శివునికి నమ్మకం చమక రుద్రాలతో పంచహారతలు నిర్వహించి శివ పార్వతుల విశేష పూజలు నిర్వహించారు. ప్రతి సోమవారం సాయంత్రం 7 గంటలకు పల్లకి ఉత్సవం నిర్వహిస్తున్నామని శివ స్వాములు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ వీరంరెడ్డి విజయభాస్కర్ రెడ్డి , వీరంరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి , వందవాసి శివ సుబ్బ చక్రధర్ , యశ్వంత్ , శివ స్వాములు వల్లంకొండు సాయి సుదర్శన్ రావు , పసుల ప్రసాద్ , గొంగడి రమేష్ , దుర్గం ఎల్లారెడ్డి , దుర్గం రమణా రెడ్డి , అంగడి విశ్వనాథ్ , మొండెం రమేష్ , చాణిక్య , రమణ కుమార్ , భజన బృందం మొండెం రాంబాబు , మొండెం రాజా ,రాంమోహన్ , నరసింహా రెడ్డి , భక్తులు , మహిళలు , తదితరులు పాల్గొన్నారు.

# పూర్వకాలం నుంచి నేటి వరకు పగటి వేషాలు వేస్తూ అలరిస్తున్న కళాకారులు..




**చాగలమర్రి ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి న్యూస్:** చాగలమర్రి గ్రామంలో పూర్వీకుల నుంచి నేటి వరకు ప్రతి వీధుల్లో పగటి వేషాలు వేస్తున్నారు.శ్రీ కృష్ణ దేవరాయల కాలం నాటి నుంచి పగటి వేషాలు వేస్తున్నారని తెలిపారు.మైదుకూరు వాస్తవ్యులు కొండపల్లి వెంకటరమణయ్య బృందం కళాకారులమణి మాకు చాగలమర్రిలో సొంత స్థలం కల్పించాలని ప్రభుత్వాని కోరుతున్నారు.అదే విధంగా ఇప్పట్లో మర్చిపోతున్న కళాకారులను ఇలా పగటి వేషధారణ వేస్తూ మేమున్నామని గర్వంగా చెప్తూ వేషాలు వేస్తున్నామన్నారు.అదే విధంగా ప్రతి పల్లెల్లో పగటి వేషాలు అర్ధనారీశ్వర్లుగా , శ్రీ కృష్ణుడి వేషం , నారద వేషం , బీముడు ఆంజనేయ స్వామి వేషాలతో పాటు సూర్పనక్క వేషాలు వేసి ప్రతి వీధి తిరుగుతామని తెలిపారు. ఒక్కొక్కరు తమకు తోచినంత ఆర్థిక సహాయం చేస్తే మేము ప్రతి రోజు వేసుకునే వేషాల రంగులకు మీరు ఇచ్చిన డబ్బును వాటి కోసం ఉపయోగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సునీల్ , హుస్సేన్ , కుమార్ , ఉమా శంకర్ , శివ కుమార్ పాల్గొన్నారు.

# బెతెస్ధ యెరూషలేము దేవాలయం దైవసన్నిధి వారు నూతన చర్చ్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మురళిరాజు




**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామం లో రెవ.అంబటి ఎలీషా (భీమరాజు) ,శ్రీమతి విశ్వసమ్మ (పాప) బెతెస్ధ యెరూషలేము దేవాలయం దైవసన్నిధి వారు నూతన చర్చ్ మురళిరాజు చేతులు మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరిగింది ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఀ నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఀ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామరాజు , ధర్మవరం సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయి,కోలా తాతబాబు ,జువ్వల దొరబాబు ,యెరూషలేము దేవాలయం దైవసన్నిధి స్వస్థతశాల బిషన్. పి. జ్ఞానరాజు , క్రీస్తు దేవాలయం పాస్టర్ జోసెఫ్ ,యాళ్ల ఏసు ,జువ్వల ముసలయ్య ,అంబటి గణేష్ గారు, యెరూషలేము దేవాలయం కమిటీ సభ్యులు యూత్,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 12 దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె కరపత్రాలు విడుదల చేసిన సిఐటియు నాయకులు



**గుంతకల్లు ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసి, పాత 29 చట్టాలను కొనసాగించాల అన్ని సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు, బి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణం లోని మస్తాన్ పేటలో సిఐటియు నాయకులు నిర్వహించిన సమావేశంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన లేబర్ చట్టాలను వ్యతిరేకిస్తూ ఈనెల 12 దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు, భవనిర్మాణ కార్మికులు సమ్మె కరపత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు, బి.శ్రీనివాసులు మాట్లాడుతూ అరచేతిలో బెల్లం పెట్టి మోచేతిని నాకమ న్నట్టు ఉంది మోడీ తెచ్చిన లేబర్ కోడ్స్. అసలే అక్కరగా అమలౌతున్న కార్మిక చట్టా లను తుంగలో తొక్కి కార్మికు లకు ఏమాత్రం ప్రయోజనకరం గా లేని లేబర్ కోడ్లను తెచ్చి కార్మికుల జీవితాలను కేంద్రం లోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం" చిన్నాభిన్నం చేస్తున్నాయి. కార్మిక కోడ్లను రద్దు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షే మ పథకాలను అమలు చేయా లని డిమాండ్తో 2026 ఫిబ్రవరి 12 వ తేదీన ఒకరోజు దేశవ్యా ప్త సమ్మె చేయాలని, కేంద్ర కార్మిక సంఘాలు, అఖిల భారత రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు నిర్ణయించాయి. ఫిబ్రవరి 12 వ తేదీన జరుగుతున్న దేశవ్యాప్త సమ్మె లో భవననిర్మాణ రంగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఎపి బిల్డింగ్ మరియు ఇతర కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జాకీర్, ఎస్ కే యం భాషా, చిన్న, లోకేష్, బుజి,రాము,తదితరులు పాల?న్నారు.

# ఎమ్మెల్యే కూన రవికుమార్ చొరవతో నెరవేరిన యాభై ఏండ్ల కల

- చినుకు పడితే చాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తోలాపి గ్రామస్తులు
- ఎమ్మెల్యే చొరవతో ప్రజల సమస్యకు పరిష్కారం
- రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పి. ఎ.సి.ఎస్ మాజీ అద్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ , ఆమదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే కూన రవికుమార్ చొరవతో పొందూరు మండలం తోలాపి గ్రామస్తుల యాభై ఏండ్ల కల నెరవేరింది.చినుకు పడితే చాలు ఆ వీధి ప్రజలు బయటకు రావడానికి ఇబ్బంది పడే వారు. అంతా మాట,కాగితం వరకే .పట్టించుకున్న ప్రభుత్వం లేదు , పట్టించుకున్న ప్రజాప్రతినిధి లేదు అని ఆవేదన వ్యక్తం చేసిన గ్రామస్తులు . కానీ ఇదంతా నిన్నటి వరకు ,నేడు భాద పడిన ఆ ప్రజలే సంతోష పడే వేళ ,ప్రభుత్వాలకు మొరపెట్టుకున్న ఆ చేతులే , చప్పట్లు కొట్టిన వేళ ఆసన్నమైంది.వివరాలలోకి వెళితే తోలాపి గ్రామం లో చిన్న వీధి లో చాలా ఏండ్లుగా నిర్మాణానికి నోచుకోని సీసీ రోడ్డు ను కూటమి ప్రభుత్వ అదేశంతో ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ సారథ్యంలో మహర్దశ పట్టింది. ఈ మేరకు పి. ఏ .సి.ఎస్ మాజీ అద్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ సోమవారం నాడు శంకుస్థాపన చేసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. దీంతో తమ చిరకాల వాంఛ నెరవేరడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కూన రవికుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రైతన్నలకు యూరియా కష్టాలు తీరేది ఎన్నడో.




**బ్రహ్మంగారిమఠం - ప్రజా జ్యోతి ఫిబ్రవరి 2 :** బ్రహ్మంగారిమఠం మండలంలోని రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సచివాలయాలకు వచ్చినటువంటి అరకొర యూరియా ఐదు ఎకరాలు ఉన్న రైతు కు కూడా ఒక బస్తా తో సరిపెడుతున్నారు.ప్రైవేటు షాపు లలో ఒక యూరియా బస్తా 400 నుండి 500 రూపాయలు అమ్మకాలు చేస్తున్న అధికార యంత్రాంగం మాత్రం నిద్రమత్తులో ఉంది..వ్యవసాయ అధికారులు అంచనా ప్రకారం డీడీలు తీయకపోవడంతోనే యూరియా కొరత వస్తుందా? రైతులకు సరిపడా యూరియా అందుబాటులోకి అధికారులు తీసుకురాక పోవడానికి గల కారణాలు ఏమిటో అంతుచిక్కడం లేదు. అధికారులు ప్రైవేట్ షాపులను బ్రతికించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారా అంటూ అధికారుల తీరుపై రైతన్నలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి మండలంలో యూరియా కొరత లేకుండా చూడాలని రైతన్నలు కోరుకుంటున్నారు

## లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే అఖిలప్రియ కుటుంబ సభ్యులు



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి న్యూస్ :** అహోబిలంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి పారవేట మహోత్సవ సందర్భంగా 33 గ్రామాలు 32 రోజులపాటు తన పెళ్లికి రావాలంటూ పిలిచే కార్యక్రమంలో భాగంగా, ఆళ్లగడ్డ పట్టణంలోని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నివాసం వద్దకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి పల్లకి చేరడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులు, టిడిపి యువ నాయకుడు భూమ జగత్ విఖ్యాత్ రెడ్డి గ లక్ష్మీ నరసింహస్వామి కీ ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన తెలుగుదేశం చింతూరు మండల అధ్యక్షులు జెకెసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్.



**చింతూరు.ఫిబ్రవరి. 2ప్రజాజ్యోతి:** మండలంలోని కారం గూడెం గ్రామంలో సోమవారం కారం గూడెం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను చింతూరు తెలుగు దేశం మండల టీడీపీ అధ్యక్షులు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభించినారు. ముందుగా క్రికెట్ గ్రౌండ్ లో రిబ్బన్ కట్ చేసి జమాల్ ఖాన్ ప్రారంభించినారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ ఆదివాసీ యువకులు అన్నిరంగాల్లో నేడు ప్రతిభ కనబరుస్తున్నారని ముఖ్యశీగా మన్యం లొ యువత క్రీడలపై మంచి ఆసక్తి కనబరుస్తున్నారని క్రీడలు ఆరోగ్యానికి ఎంతో దోహద పడుతాయని నేడు అనారోగ్యం తొ ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారని ఆరోగ్యానికి మించిన ఐశ్వర్యం ప్రపంచం లో మరొకటి లేదని ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మనందరి కర్తవ్యమని ఈ సందర్భంగా అన్నారు. ఈ క్రీడలకు జమాల్ ఖాన్ తన ట్రస్టు ద్వారా 50 వేల రూపాయల మొదటి బహుమతిని ప్రకటించడం జరిగింది. ఇదే క్రమంలో అల్లిగూడెం గ్రామం లో బొరుగుంపు లొ ఒక వాలీబాల్ కిట్, పేగ గ్రామం లో ఒక క్రికెట్ కిట్, నర్సింగపేట లో వాలీబాల్ కిట్ లను క్రీడా కారులకు అందజేశారు. కార్యక్రమంలో దాసరి చిట్టిబాబు గ్రామ పెద్దలు కారం రత్తయ్య, కారం శంకరమ్మ, కారం దేసయ్య, కారం సుబ్బారావు, మడకం దేసయ్య, మార్కెట్ కమిటీ సభ్యుడు పసుపులేటి సాల్మన్ రాజు,సోడే శ్రీను,సొసైటీ అధ్యక్షుడు సరియాం చిట్టిబాబు,తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన అఖండ నామ సంకీర్తన కార్యక్రమం

- మెటెక్కివలస లో ఘనంగా తిరువీధి మహోత్సవం
- అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు
- హరే రామ హరే కృష్ణ అంటూ మారుమ్రోగిన పురవీధులు



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** ఆమదాలవలస మున్సిపాలిటీ మెటెక్కివలస మండల వీధిలో నిర్వహించిన అఖండ నామ సంకీర్తన కార్యక్రమం సోమవారంతో ముగిసింది. ఈ మేరకు సోమవారం నాడు శ్రీకృష్ణుని తిరువీధి మహోత్సవం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిఒచారు. 40 ఏళ్ల తర్వాత పురుషోత్తం ( రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్) దంపతులు నెల రోజుల పాటు నామ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ , అఖండ నామ సంకీర్తన కార్యక్రమాన్ని మూడు రోజుల పాటు వైభవంగా జరిపారు. చివరి రోజు కావడంతో తిరువీధి లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. హరే రామ హరే కృష్ణ అంటూ భగవంతుని నామస్మరణ తో పురవీధులన్నీ ఆధ్యాత్మికతతో వెల్లివిరిసాయి.

## ముడమాల రెవెన్యూ గ్రామాల రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ




**బ్రహ్మంగారి మఠం- ప్రజా జ్యోతి ఫిబ్రవరి 2 :** బ్రహ్మంగారి మఠం మండలం ముడుమాల గ్రామాల రైతులకు మంగళవారం నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని తాహసిల్దారు కార్తీక్ తెలియజేశారు ముడమాల గ్రామం లోనే పంపిణిచేయడంజరుగుతుంది అని ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలి అని తెలిపారు. రైతులు తమ పాత పట్టదారు పాస్ పుస్తకం అందజేసి నూతన పట్టాదారు పాస్ పుస్తకం తీసుకువెళ్లాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ముడమాల రెవెన్యూ గ్రామాల పరిధిలోని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ,కల్లేరు జంక్షన్ లో దొరికిన శిశువు తల్లి కి కౌన్సిలింగ్ చేసిన చింతూరు ఎస్సై రమేష్.



**చింతూరు ఫిబ్రవరి. 2.ప్రజాజ్యోతి :** ఇటీవల చింతూరు మండలంలోని కల్లేరు జంక్షన్ వద్ద డాబా వెనుక పొదల్లో దొరికిన నవజాత శిశువు (మగ బిడ్డ) తల్లి ఆచూకీ తెలుసుకున్న చింతూరు ఎస్సై రమేష్ తమ సిబ్బందితో వ్యయ ప్రయాసలు చేసి ఎట్టకేలకు ఒరిస్సా రాష్ట్రము మల్కానగిరి జిల్లా లోని (పర్వత శ్రేణి) కొండలలో వున్న దయాల్ టంగ్ అనే గ్రామం లో గల తల్లిని,వారి బంధువులను గుర్తించారు. అనంతరం వారిని చింతూరు తీసుకువచ్చి శిశువుతోపాటు సిడిపిఓ, అంగన్వాడి వర్కర్స్,డాక్టర్స్ సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి,శిశువు ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిన తర్వాత సిడబ్ల్యుసి (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ. (విశాఖపట్నం )ద్వారా శిశు గృహము నకు తరలించే విధంగాను నిర్ణయించారు. శిశువు మరికొంత కాలం చింతూరు ప్రభుత్వ హాస్పిటల్ లోనే చికిత్స అందించడం జరుగుతుందని చింతూరు యస్ ఐ రమేష్ తెలిపారు..

## చెన్నై వెళ్తున్న యువతులకు జాగ్రత్తలు సూచిస్తున్న ఎమ్మెల్యే అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి న్యూస్ :** మొదటిసారి ఉద్యోగానికి పోయేటప్పుడు తల్లిదండ్రులు జాగ్రత్తలు చెప్పినట్లు ఎమ్మెల్యే అఖిలప్రియ యువతులకు జాగ్రత్తలు చెప్పినట్లు తెలిపారు.ఇటీవల ఆళ్లగడ్డలో మంత్రి నారా లోకేష్ అన్న సహకారంతో కేవలం ఆడబిడ్డల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన యువతుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం చెన్నై వెళ్లాల్సి ఉండగా వారి భద్రత కోసం ప్రత్యేకంగా బస్సును ఏర్పాటు చేసి వారితో ఒక కానిస్టేబుల్ పంపించి వారు బయలుదేరి వెళ్ళేటప్పుడు జాగ్రత్తలు చెప్పి ఎప్పుడైనా ఏ అవసరం వచ్చినా నా వ్యక్తిగత నెంబర్ కి కాల్ చేయండి అని ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ యువతులకు తెలియజేయడం జరిగింది.

# రాష్ట్రంలో మహిళలపై హత్యాచారలను అరికట్టండి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్

**గుంతకల్లు ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):** పట్టణంలో ని స్థానిక శ్రీ సాయి డిగ్రీ బాలికల కళాశాల నందు కామ్రేడ్ శ్రీనివాస్ చౌదరి 41 వర్ధంతిని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ మాట్లాడుతూ కామ్రేడ్ శ్రీనివాస్ చౌదరి అనంతపురం జిల్లా కళ్యాణదుర్గశీ పట్టణంలో 1965లో జన్మించారు.చిన్న వయసులోనే విద్యార్థి ఉద్యమ లో ధైర్యంగా పాల్గొనేవారు. ఇంటర్ పూర్తి చేసుకొని డిగ్రీ అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో బి ఎస్ సి గ్రూప్ లో సీట్ సంపాదించి విద్యార్థి ఉద్యమాలుకు ఆకర్షితుడై ఏఐఎస్ఎఫ్ సంఘం జెండా భుజాన వేసుకొని పోరాటం చేసాడు అన్నారు. ఆయన ఆర్ట్స్ కళాశాలలో చదువుతు న్న సమయంలో అమ్మాయిల పై ర్యాగింగ్ కు పాల్పడిన వారి పై కళాశాలలో పెద్ద ఎత్తున పోరాటం చేసారున్నారు.1985-86 మధ్య కాలంలో అమ్మాయిలు కళాశాలకు రావాలంటే భయపడుతూ కళాశాలకు వచ్చేవారు, అలాంటి సందర్భంలో ఆర్ట్స్ కళాశాలలో కళాశాలకు వస్తు న్న అమ్మాయిలను ప్రధాన గేటు ముందు ప్రతిరోజు కొంత మంది అల్లరి వెధవలు ర్యాగిం గ్ చేస్తూ విద్యార్థులను ఏడిపించేవారు. దాన్ని గమనించిన కామ్రేడ్ శ్రీనివాస్ చౌదరి ఆ అల్లరి వెధవలు ప్రధాన గేటు ముందుకు పిలిపించి అక్కడున్న అమ్మా యిల చేత అందరి ముందు చెప్పుతో కొట్టించడం జరిగింద న్నారు.అల్లరి వెధవలు అవ మానాన్ని భరించలేక కామ్రేడ్ శ్రీనివాస్ చౌదరి ఉన్నంతవరకు ఆర్ట్స్ కళాశాలలో మన ఆటలు సాగవని కామ్రేడ్ శ్రీనివాస్ ని ఎలా అయినా చంపాలని కక్ష కట్టారు. కళాశాల హాస్టల్ ఆవరణలో ఉదయం కామ్రేడ్ శ్రీనివాస్ చౌదరి ముఖం కడు కుంటూ ఉంటే అల్లరి వెధవలు శ్రీనివాస్ చౌదరిని కత్తితో పొడిచి చంపడం జరిగిందిన న్నారు. ఈ జిల్లాలో,రాష్ట్రంలో యుటీచింగ్ ర్యాగింగ్ కు వ్యతిరేకంగా పోరాడి ప్రాణత్యాగం చేసిన ఘనత కేవలం అఖిల భారత విద్యార్థి సమాఖ్య కె దక్కిందన్నారు..రాష్ట్రంలో దిశ చట్టం ఏర్పాటు చేసిన కూడా రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు ఆగడంలేద న్నారు, మహిళలపై అత్యా చారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వనికి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని దిశ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రానున్న రోజుల కామ్రేడ్ శ్రీనివాస్ చౌదరి ఆశయాలను కొనసాగిస్తూ ఉద్యమాలు చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు శ్యాంసుందర్ ప్రవీణ్ లోకేష్ కళాశాల విద్యార్థి నియులు రేష్మ వనిత వాణిశ్రీ నందిని వాని రెహీన పాల్గొన్నా రు.



# ఉద్యోగుల సమస్యలు పట్టని పాలకులు

### - శాసనమండలిలో ప్రస్తావించాలని ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డికి యుటిఎఫ్ వినతి.

**బద్వేల్ ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి న్యూస్) :** ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పాలకులు పట్టించుకోవడంలేదని, ఈ నెల 11వ తేదీ నుండి జరగనున్న శీతాకాల బడ్జెట్ సమావేశాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రారెడ్డికి యుటిఎఫ్ జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను శాసనసభలో ప్రస్తావించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వినతి పత్రాలు సమర్పించే యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ కార్యాచరణలో భాగంగా సోమవారం సాయంత్రం కడపలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రా రెడ్డిని కలిసి యుటిఎఫ్ నాయకులు పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల అండదండలతో అధికారం చేపడుతున్న పాలకవర్గాలు, తీరా గద్దెనెక్కాక ఉద్యోగులను విస్మరిస్తున్నారన్నారు. 12వ పిఆర్సీ గడువు ముగిసి రెండున్నరేళ్లు అవుతున్నా పిఆర్సీని అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నియమించిన 12వ పిఆర్సీ చైర్మన్ డాక్టర్.మన్మోహన్ సింగ్ కమిషన్ బాధ్యతలకు రాజీనామా చేసి ఏడాదిన్నర కాలం పూర్తయినా నూతన కమిషన్ ను నియమించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. గత 11వ పిఆర్సీని



సైతం అప్పటి వైసిపి ప్రభుత్వం మూడున్నర ఏళ్లు ఆలస్యంగా అమలు చేయడంతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఉద్యోగులకు జరుగుతున్న నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం తక్షణం 12వ పిఆర్సీని ఏర్పాటు చేసి, పిఆర్సీ అమలయ్యే వరకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 29 శాతం మధ్యంతర భృతి చెల్లించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను కూటమి ప్రభుత్వం కొంతమేరకు చెల్లించినప్పటికీ, ఇంకా 30 వేల కోట్ల రూపాయల పైబడి బకాయిలు పేరుకపోయాయన్నారు. వీటి చెల్లింపులలో నిర్దిష్టమైన కాల వ్యవధి లేకపోవడం వల్ల పూర్తిస్థాయిలో బకాయిల చెల్లింపులు జరగడం లేదన్నారు. నాలుగు డిఏలు పెండింగ్లో ఉండగా, దీపావళి కానుకగా ఒక్క డీఏను మాత్రమే చెల్లించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. మూడు సంవత్సరాలుగా సరెండర్ లీవ్ చెల్లింపులు లేవని, 2024 జూన్ తర్వాత పదవీ విరమణ పొందిన వారికి గ్రాట్యూటీ, లీవ్ ఎన్ క్యాష్మెంట్ల చెల్లింపులు సైతం లేవన్నారు. ఉద్యోగులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు, పాత పెన్షన్ అమలు లాంటి విధానాలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. 2004 కు ముందు నియామక ప్రక్రియ పూర్తయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపచేయాలనే కేంద్ర ప్రభుత్వ మెమో 57 సైతం అమలుకు నోచుకోక, సంవత్సరాల తరబడి వివరాల సమాచార సేకరణలోనే కొనసాగుతున్నదని ఆరోపించారు. ప్యాకేజీ రేట్లు పెంచని కారణంగా ఉద్యోగులకు ఇచ్చిన హెల్త్ కార్డులపై వైద్యం అందించడానికి నెట్వర్క్ ఆసుపత్రులు నిరాకరిస్తున్నాయని, నగదు చెల్లించి వైద్యం పొందిన మెడికల్ బిల్లులు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆమోదం పొందినప్పటికీ వాటి చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతున్నదని విమర్శించారు. దీనిపై కమిటీ నియమించినా ఎలాంటి పురోగతి లేదని పేర్కొన్నారు. ఈ సమస్యలన్నింటినీ శాసనమండలిలో ప్రస్తావించి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడం ద్వారా తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించని పక్షంలో ఫిబ్రవరి 17వ తేదీ వేలాది మంది ఉద్యోగ, ఉపాధ్యాయులతో "ఛలో విజయవాడ" కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని, వాటిని తక్షణమే పరిష్కరించాలని కోరారు. శాసనమండలిలో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను గట్టిగా ప్రశ్నించి, పరిష్కారానికి తమ వంతు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహ్మద్, జి.గోపినాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.మహబూబ్ బాషా, ఎస్.శివ శంకర్, ఎం.బాబు, జి.సమీర్ భాష, బి.ప్రకాశ్ బాబు, వై.శ్రీహరి రావు, ముజఫర్ రెహ్మాన్, కె.గురు మోహన్, ఎస్.శివ శంకర్ రెడ్డి, డి.కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## అంబటి...ప్రజాస్వామ్య విలువలు తెలుసుకో.



### మండల టిడిపి అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్.

**ముత్తుకూరు, ఫిబ్రవరి 2( ప్రజా జ్యోతి)** రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి అంబటి రాంబాబును ఉద్దేశించి మండల టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జున్ యాదవ్ రాజకీయపరమైన విమర్శలు చేశారు. రాజకీయాల్లో ప్రజాస్వామ్య విలువలు తెలుసుకోవాలి అంటూ సూచించారు. సోమవారం ముత్తుకూరు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీమంత్రి అంబటి రాంబాబు శవ యాత్రను తెలుగు తమ్ముళ్లు నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఇష్టానుసారంగా అసభ్యకరంగా మాట్లాడిన నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలను ఖండిస్తూ ఈ కార్యక్రమాన్ని చేశారు. అంబటి జోహార్ అంటూ నినాదాలు చేశారు. పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పైన విమర్శలు తీవ్రస్థాయిలో చేశారు. పార్టీ కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, వివిధ గ్రామాల నాయకులు విచ్చేసి అంబటి పైన అసహనాన్ని వ్యక్తం చేశారు. షాదీ మందిర్ వద్ద నుండి బస్టాండ్ సెంటర్ వరకుశవయాత్ర కొనసాగించి బస్టాండ్ నడిబొడ్డున దహన సంస్కారాలు చేశారు. ఈ కార్యక్రమం గురించి మండల పార్టీ అధ్యక్షుడు నీలం మాట్లాడారు . సభ్య సమాజంలో ప్రజాస్వామ్య విలువలు తెలియని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీమంత్రి అంబటి రాంబాబుకు ప్రజా నాయకుడిగా ఉండే అర్హత ఏమాత్రం లేదని వెంటనే ఆయన రాజకీయాలనుండి తప్పుకోవాలని నీలం డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వైకాపా నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలని లేకుంటే చట్టం రుచి చూపిస్తుందని పార్టీ అధ్యక్షుడు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి. జనరల్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, మండల తెలుగు యువత కమిటీ అధ్యక్షుడు రాగాల శివకృష్ణ , మండల మైనార్టీ అధ్యక్షుడు షేక్ కరీముల్లా, నియోజవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ అలిముత్తు , తెలుగు యువత కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి దండు శ్రీనివాసులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## కర్రిగూడ గ్రామానికి రహదారి నిర్మాణం చేపట్టి పూర్తిచేయాలని గిరిజనులు అనంతగిరి మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆందోళన.

### ట్రైబల్ వెల్ఫేర్ జే.ఈ వైఖరి పై నిరసన. అనంతగిరి మండలం.




**ఫిబ్రవరి 2. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.**
అల్లూరి సీతారామరాజు జిల్లా. అంతగిరి మండలం. గుమ్మ గ్రామ పంచాయతీ పరిధి కర్రిగూడ గ్రామానికికర్రిగూడ గ్రామం నుండి గుమ్మ గ్రామం వరకు పక్కా రహదారి నిర్మాణం చేపట్టేందుకుగానురాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు నిధులు సంవత్సరం క్రితం మంజూరు చేయగా పనుల బాధ్యత కాంట్రాక్టుఅప్పగించింది. బాధ్యతతీసుకున్న కాంట్రాక్ట్ సంవత్సర క్రితం పనులు ప్రారంభించి అప్పటినుండి ఇప్పటివరకు అరకొర పనులు చేపట్టి పనులు నిలిపివేసి ఉన్నారని ఇంతవరకు రహదారి పూర్తి చేయలేదని రహదారి సౌకర్యం లేక కర్రి గూడగ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన చెంది సోమవారం నాడు మండల కేంద్రమైన అనంతగిరి మండల పరిషత్ కార్యాలయం వద్ద కర్రిగుడ గ్రామ ప్రజలు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. మా గ్రామానికి రహదారి నిర్మాణం చేపట్టాలని.పూర్తిచేయాలని నినాదాలు చేశారు. రహదారి నిర్మాణం పూర్తి కాకపోవడం ముఖ్యంగా అనంతగిరి మండల ట్రైబల్ వెల్ఫేర్ జే.ఈ నిర్లక్ష్య వైఖరి వల్లే రహదారి నిర్మాణం పూర్తి కావడం లేదని గ్రామస్తులు తీవ్రంగా ఆరోపించారు జే.ఈ నిర్లక్ష్య వైఖరికి నిరసనతెలిపారు. అంతేకాకుండా ప్రజా ప్రతినిధుల సమావేశం జరుగుతున్న సమయంలో గ్రామస్తులు ఛాంబర్ లోకి దూసుకువెళ్లి మా గ్రామ రహదారిసంగతికిసమాధానం చెప్పండిఅని అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో కర్రిగూడ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండేళ్లుగా అంధకారంలో గిరిజన పల్లె

**వేలేరుపాడు :02 ఫిబ్రవరి వేలేరుపాడు :ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్) :** కమ్మరిగూడెం గ్రామంలో సుమారు రెండేళ్లుగా విధ్యుత్ సమస్యతో గిరిజన గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు, వివరాల్లోకి వెళ్తే వేలేరుపాడు మండలం మేడేపల్లి గ్రామ పంచాయతీ కమ్మరిగూడెం గ్రామం పెదవాగు ప్రాజెక్ట్ వలన వర్షాకాల సమయంలో ముంపునకు గురయ్యి ఆ గ్రామ ప్రజలకు చెందిన సుమారు పన్నెండు ఇళ్ళు ఆ వరద ప్రవాహం లో కొట్టుకుని పోయాయి, అప్పటి నుండి వారు ఊరికి దూరంగా నూటా యాభై మీటర్ల దూరంగా ఇళ్లను నిర్మించుకుని జీవిస్తున్నారు, అప్పటి నుండి వారి ఇళ్లకు దగ్గరగా విధ్యుత్ స్తంభాలు లేకపోవడం వలన వారికి ఈ సమస్య వచ్చి పడింది, అప్పటి నుండి వారు చిమ్మ చీకట్లలోనే కాలం వెళ్ళదీస్తున్నాం అని వాపోతున్నారు, చీకటి పడితే విధ్యుత్ లేక పోవడం వలన విష సర్పాల బెడద ఎక్కువగా ఉంటుందని, ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నాం అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆ గిరిజన ప్రజలు, సంబంధిత అధికారులు త్వరిత గతిన స్పందించి సమస్యను తీర్చాలని ఈ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు, ఈ సమస్య పై విద్యుత్ శాఖ ఏ ఈ శ్రీనివాస వర్మని వివరణ కోరగా : పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# శ్రీ వీరభద్ర స్వామి ఆలయ ఎక్స్ ఆఫీసియో మెంబెర్ గా శ్రీ. ప్రసాద్ శర్మ



**శిరివెళ్ళ ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి న్యూస్ :** సిరివెళ్లమండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల శ్రీ వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్ ధర్మకర్తల నియామక ప్రక్రియ పూర్తి అయిన విషయం విధితమే అనంతరం ఆలయ ఎక్స్ అఫీషియో మెంబర్ గా ప్రధాన అర్చకులు శ్రీ ప్రసాద్ శర్మ ను గ్రామ ప్రముఖులు పెద్దలు ప్రజలు ఆలయ అధికారుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆలయ చైర్మన్ వారికి ధర్మకర్తలకు దిశ నిర్దేశం చూపుతూ ఆలయ ఉత్సవాలు విశేష ప్రతిష్ఠ పూజ కార్యక్రమాలు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు ప్రసాద్ శర్మ వారు ఎంతగానో దోహదం చేస్తారని ఈ సందర్భంగా గ్రామస్తులు కొనియాడారు. ఎక్స్ అఫీషియో మెంబర్ గా నియామక పత్రం అందుకున్న ప్రసాద్ శర్మ వారిని ఆంధ్రప్రదేశ్ స్టేట్ డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి లక్ష్మీ వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్ మారి నాయుడు మరియు గ్రామ ప్రముఖులు ప్రజలు పట్టు శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు.

# " చెట్టుకు ఢీకొన్న వాహనం -- ఇద్దరిని రక్షించిన అగ్నిమాపకులు



**మడకశిర , (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 2: మడకశిర ఇన్చార్జ్:** మడకశిర మండల పరిధిలోని యు. రంగాపురం సమీపంలో టాటా ఏసీ వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో వాహనంలో ఇరుక్కుపోయిన ఇద్దరు వ్యక్తులను అగ్నిమాపక సిబ్బంది చాకచక్యంగా బయటికి లాగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న అగ్నిమాపక అధికారి విజయ్‌కుమార్ సిబ్బందితో కలిసి తక్షణమే ఘటనాస్థలానికి చేరుకున్నారు. చెట్టుకు ఢీకొని గజిబిజిగా మారిన వాహనంలో ఇరుక్కుపోయిన వారిని సురక్షితంగా బయటకు తీసి వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకున్నారు. అదృష్టవశాత్తూ ఎవరికి ఎటువంటి ప్రాణాపాయం జరగలేదు. ఈ ఘటనలో అగ్నిమాపక సిబ్బంది చూపిన తక్షణ స్పందన, సేవా భావం పట్ల స్థానిక ప్రజలు ప్రశంసలు కురిపించారు. "ప్రజల ప్రాణరక్షణలో అగ్నిమాపకుల పాత్ర అమూల్యం" అని మడకశిర ప్రతినిధులు పేర్కొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ జయప్రదం చేయండి



విగ్రహావిష్కరణ కమిటీ పిలుపు

**రాయచోటి 2 ఫిబ్రవరి ప్రజా జ్యోతి :** రాయచోటి తాసిల్దార్ ఆఫీస్ ఆవరణంలో మంగళవారం ఉదయం 10 గంటలకు జరగనున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయాలని విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్షులు టి ఈశ్వర్ ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు ప్రజలకు పిలుపునిచ్చారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మాత్యులు మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా జరగనున్నట్లు వారు తెలియజేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఇచ్చిన హామీ మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరుగుతోందని తన హామీలను నెరవేర్చినందుకు మంత్రిగారికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఉదయం 10 గంటలకు కచ్చితంగా రావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు శ్రీనివాసులు రమేష్ వడ్డెర విద్యావంతుల వేదిక నాయకులు భారతి అంబేద్కర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాతయ్య తదితరులు పాల్గొన్నారు

# తొండపాడు బొలికొండ రంగనాథుడికి విశేష పూజలు



**గుత్తి ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి న్యూస్ :** గుత్తి మండలం బొల్లికొండ రంగనాథ స్వామి బ్రహోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామి మూలమూర్తికి పవిత్ర గంగాజలంతో అభిషేకాలు చేశారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ రంగనాథుడిని పారువేట అశ్వ వాహనంపై ఊరేగించనున్నట్లు ఈవో శోభ తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణమంతా భక్తి కోలాహలంతో నిండిపోయింది.

# ప్రతి పేద ఇంటిలో 'ఉజ్వల' కాంతులు నింపడమే లక్ష్యం

ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొరగం వెంకటలక్ష్మిలి

బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు.

తాటియాకులగూడెం వనమ రాంబాబు సర్పంచ్

అంకంపాలెం ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసరావు యాదవ్





**ఫిబ్రవరి 2 ( ప్రజాజ్యోతి /జీలుగుమిల్లి ):** జీలుగుమిల్లి మండలంలోని తాటియాకులగూడెం గ్రామంలో నిరుపేద కుటుంబాలకు పొగ రహిత జీవనాన్ని అందించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కృషి చేస్తున్నాయని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అన్నారు. సోమవారం సాయంత్రం జీలుగుమిల్లిలోని హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద 124 మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఏజెన్సీ డీలర్ పైదా దుర్గ జగదీష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ.?"ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సామాన్యుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాయి. కట్టెల పొయ్యి వల్ల మహిళలు పడే ఇబ్బందులను తొలగించేందుకు ఉజ్వల పథకం ఒక వరం లాంటిది. మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మన ప్రాంత ప్రజల సౌకర్యార్థం సేవలు అందిస్తున్న 'మన మండలం - మన హెచ్.పీ గ్యాస్' సంస్థకు ఎమ్మెల్యేగా నా పూర్తి సహకారం ఉంటుంది."?విస్తృతంగా సేవలందిస్తున్న హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ?గ్యాస్ డీలర్ పైదా దుర్గ, పార్ట్నర్స్ నేలటూరి మోహన్, బట్టు సుభాకర్ మాట్లాడుతూ, గతంలో ఈ పథకం కింద 100కు పైగా కనెక్షన్లు ఇచ్చామని, నేడు మరో 124 మందికి అందజేశామని తెలిపారు. మండలంలోని ప్రతి పేదవాడికి గ్యాస్ సౌకర్యం కల్పించే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.

? ఘన సన్మానం - నాయకుల కార్యక్రమం అనంతరం కూటవి నాయకత్వాన్ని మరియు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ను హెచ్.పీ గ్యాస్ యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ? రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొరగం వెంకటలక్ష్మి, బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు.? బిజెపి మండల వైస్ ప్రెసిడెంట్ భీమిరెడ్డి సత్యవర ప్రసాద్ రెడ్డి, సెక్రటరీ వీరంకి బాలు, ఉకా సూర్యచంద్రం, సెక్రటరీ శిల్ప రెడ్డి సుబ్బారెడ్డి.?తాటాకులగూడెం సర్పంచ్ వనమ రాంబాబు, అంకంపాలెం ఎంపీటీసీ సభ్యులు నాలి శ్రీనివాసరావు,సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ వెంకటరమణ, హెచ్.పీ గ్యాస్ పార్ట్నర్ నేలటూరి అప్పారావు, రాయి సుబ్బారావు.

# దివ్యాంగులకు పరికరాలు వెంటనే పంపిణీ చేయాలి...

ఎమ్మెల్యే ఉగ్ర కు వినతి పత్రం అందజేసిన వికలాంగుల హక్కుల వేదిక




**కనిగిరి ఫిబ్రవరి 2 ప్రజాజ్యోతి:** శిబిరంలో గుర్తించిన దివ్యాంగులకు పరికరాలను వెంటనే పంపిణీ చేయాలి.... ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కి వినతి పత్రం వికలాంగుల హక్కుల వేదిక కనిగిరి నియోజకవర్గ కార్యదర్శి వేముల మైనర్ బాబు వినతి పత్రం అందజేశారు,శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కనిగిరి నియోజకవర్గంలో వికలాంగుల కోసం అలింకో సమస్త ద్వారా ఏర్పాటుచేసిన గుర్తింపు శిబిరం డిసెంబర్ 30-1-2025 కు కనిగిరి నియోజకవర్గం వికలాంగులు హాజరయ్యారు, వీరి కి అవసరమైన పరికరాలను అలింకో సంస్థ వారు గుర్తించడం జరిగింది, మూడు చక్రాల సైకిళ్లు, కృత్రిమ అవయవాలు, చెవిటి మిషన్లు, చంక కర్రలు, బ్యాటరీ సైకిల్, వంటి వాటిని గుర్తించడం జరిగింది, అలింకో సమస్త వారు గుర్తించి సంవత్సరం దాటిన ఇప్పటివరకు వికలాంగులకు పరికరాలు పంపిణీ చేయలేదు అని ఆయన ఎమ్మెల్యే ఉగ్ర దృష్టికి తీసుకుని వెళ్లారు, కనిగిరి నియోజకవర్గ వికలాంగుల కు గుర్తించిన పరికరాలను వెంటనే పంపిణీ చేయాలని ఆయన కోరారు, దివ్యాంగుల పరికరాలు పంపిణీ కార్యక్రమం అధికారులతో మాట్లాడి త్వరలో చేపడతామని ఎమ్మెల్యే ఉగ్ర తెలిపినట్లు వికలాంగుల హక్కుల వేదిక కనిగిరి నియోజకవర్గ కార్యదర్శి వేముల మైనర్ బాబు తెలిపా

# తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన - ఏపీ సీడ్స్ రాష్ట్ర డైరెక్టర్ ఏపీ స్టేట్ పెమ్మనబోయన వెంకటసుబ్బయ్య



**రాజంపేట ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి :** రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఇటీవల ఆంధ్రప్రదేశ్ సీడ్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా నియమితులైన రాజంపేట మండలం,మదన గోపాలపురం ప్రాంతానికి చెందిన పెమ్మనబోయిన వెంకటసుబ్బయ్య యాదవ్ గారు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు గారిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ పార్టీకి కష్టపడిన ప్రతి ఒక్కరిని గుర్తిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండూరు శరత్ కుమార్ రాజు,మార్కెట్ చైర్మన్ గన్నేసుబ్బ నరసయ్య నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ నాయుడు,సీనియర్ నాయకులు అమ్మినేని వెంకటయ్య నాయుడు, శంకర్రాజు,కే.మని,మల్లికార్జున,సుబ్బరామరాజు, విశ్వనాథరాజు,మల్లికార్జున,రుద్ర నారాయణ రాజు,శివకుమార్,అరుణ్ కుమాంపాల్గొన్నారు.

# యు.టి.ఎఫ్. కుటుంబ సంక్షేమ సంఘం చెక్కు పంపిణీ



**కూనవరం, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యు.టి.ఎఫ్) కూనవరం మండల కమిటీ ఆధ్వర్యంలో యు.టి.ఎఫ్. కుటుంబ సంక్షేమ సంఘం చెక్కు పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన సంతాప సభ కూనవరం మండలంలోని పెదార్కూరు గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తూర్పు--పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ గోపిమూర్తి చేతుల మీదుగా మృత ఉపాధ్యాయుని కుటుంబ సభ్యులకు రూ.3 లక్షల విలువైన చెక్కును యు.టి.ఎఫ్. కూనవరం మండల శాఖ తరపున, పోలవరం జిల్లా మరియు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల సహకారంతో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గోపిమూర్తి మాట్లాడుతూ,"భౌతికంగా మన మధ్య లేని వారిని తిరిగి తీసుకురాలేకపోయినా, వారి కుటుంబాలకు సామాజికంగా, ఆర్థికంగా భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో యు.టి.ఎఫ్. కుటుంబ సంక్షేమ సంఘం పథకం ద్వారా ఈ నిధుల చెక్కులను అందజేస్తున్నాం" అని అన్నారు.ఉపాధ్యాయ కుటుంబాలకు యు.టి.ఎఫ్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పోలవరం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విశ్వరాజ్, కె. కృష్ణ, గౌరవ అధ్యక్షులు పండా కిష్టయ్య, జిల్లా సహాధ్యక్షులు ఎస్. నాగేశ్వరావు, నాలుగు మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పి. కన్నారావు, ఎ. నాగేశ్వరావు, జగదీష్, వెంకటచారి, శ్రీను, ముత్తయ్య, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# మల్లవరం,ఇంతలూరు వాగు గ్రామాల్లో తీరిన మంచినీటి కష్టాలు


యుద్ధప్రతిపాదికన బోర్లు, మోటార్లకు

మరమ్మతులు చేయించిన సర్పంచ్ ఆకేటి సీత



**మోతుగూడెం, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి):** మోతుగూడెం పంచాయతీ పరిధిలోని మల్లవరం, ఇంతలూరు వాగు ఎం.సి.డి క్యాంప్ ప్రాంతాల్లో నెలకొన్న మంచినీటి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది.గత కొన్ని రోజులుగా సోలార్ సిస్టమ్ లో సాంకేతిక లోపాలు, మోటార్లు పనిచేయకపోవడంతో గ్రామస్తులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయాన్ని గుర్తించిన మోతుగూడెం సర్పంచ్ శ్రీమతి ఆకేటి సీత సోమవారం క్షేత్రస్థాయిలో పర్యటించి,స్వయంగా దగ్గరుండి మరమ్మతు పనులను పూర్తి చేయించారు.బోరు బావికి ఏర్పడిన సాంకేతిక సమస్యను గుర్తించి, యుద్ధప్రతిపాదికన రిపేర్ చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు.పనిచేయని మోటార్లను తొలగించి, కొత్త విడిభాగాలతో మరమ్మతులు చేయించి తిరిగి వినియోగంలోకి తెచ్చారు.నీటి పంపిణీకి ఆటంకంగా మారిన సోలార్ ప్యానెల్ ఇబ్బందులను కూడా నిపుణులతో తనిఖీ చేయించి సరిచేశారు.గ్రామాల్లో మంచినీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమే కాకుండా, సమస్య తెలిసిన వెంటనే స్పందించి పరిష్కరించడం పట్ల స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# కడప నగరపాలక సంస్థలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**కడప ప్రజాజ్యోతి ఫిబ్రవరి 2 :** కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి 02-02-2026 (సోమవారం) నాడు నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నగర ప్రజల నుంచి అందిన వివిధ ఫిర్యాదులను కమిషనర్ ప్రత్యక్షంగా స్వీకరించారు. అనంతరం సంబంధిత శాఖాధికారులతో సమీక్ష నిర్వహించి, ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యలు ఆలస్యం కాకుండా వేగవంతంగా పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఏ శాఖకు సంబంధించిన సమస్య అయినా సరే, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా తక్షణ చర్యలు చేపట్టాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా డ్రైనేజీ మరియు రోడ్లకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయని, వీలైనంత త్వరగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాకేష్ ఎస్ఈ చెన్నకేశవ రెడ్డి గారు, డెప్యూటీ కమిషనర్ రాంబాబు , సిటీ ప్లానర్ శైలజ , హెల్త్ ఆఫీసర్ రమేష్ మరియు అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కడప నగరపాలక సంస్థ కమిషనర్ పర్యటన



**కడప ప్రజాజ్యోతి ఫిబ్రవరి 2 :** కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి నార్త్ జోన్‌లో పర్యటించారు.ఈ సందర్భంగా నార్త్ జోన్11 పరిధిలోని 38వ డివిజన్‌కు సంబంధించిన రోడ్లు, డ్రైనేజీ పనుల ఎస్టిమేషన్లను కమిషనర్ గారు స్వయంగా పరిశీలించారు. అలాగే వార్డులో కొనసాగుతున్న శానిటేషన్ పనులపై స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రతి ఇంటి నుంచి ప్రతిరోజూ చెత్త సేకరణ చేపట్టాలని, డ్రైన్లను నిరంతరం శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ పర్యటనలో సిబ్బంది, నార్త్ జోన్ డీవైఈఈ కృష్ణకుమార్, ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయణ, ఇన్‌చార్జ్ ఎస్ఐ పూజిత్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,